సంపుటి:19 సంచిక: 11
రంగారెడ్డి
జులై 2021

MAHILA SADHIKARATHA

mas

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

పేజీలు : 92
వెల : రూ. 10/-

## ఏపిమాస్ ద్విదశాబ్ది విశిష్ట సంచిక

### పదుగురికి ఫలాలను అందిస్తూ ... ముమ్మందుకు ఏపిమాస్ !





(విశేషాలు లోపలి పేజీల్లో )

ఏపిమాస్ 20వ వార్షికోత్సవ శుభాకాంక్షలు !




శిక్షణ తోడుగా ....



చేసిన ఉపకారానికి బాలల జేజేలు !

నాబార్డ్ సౌజన్యంతో


नाबार्ड
అభివృద్ధి
కోసం
పారిశుధ్యం
నాబార్డు సౌజన్యంతో
చిరు ప్రయత్నం, గొప్ప ప్రగతి
స్వచ్ఛత ఉద్యమం
మరుగుదొడ్డి ఉపయోగించడం వల్ల మీకు కలిగే ప్రయోజనాలు:
• మీ ఇంటిలో పరిశుభ్రత ఉంటుంది • వివిధ జబ్బులకు దూరంగా ఉంటారు
• ఆరోగ్యకరమైన మరియు పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుంది
• పరిశుభ్రంగా ఉంటారు మరియు కరోనాను దూరంగా పారదోలతారు
गाँव बढ़े >> तो देश बढ़े
www.nabard.org
YouTube /nabardonline
Taking Rural India >>Forward

# ఏపిమాస్ పాలకవర్గం



తొలి చైర్మన్
డాక్టర్ పి కోటయ్య



శ్రీ చిరంజీవి చౌదరి



శ్రీ జయేష్ రంజన్



శ్రీ మోహనయ్య



ప్రస్తుత చైర్మన్
శ్రీ కె మాధవరావు



మహోపర అలి



సవిత మహాజన్




ముక్తి బాస్కో



సుధా రాణి



కళామణి



శంభు ప్రసాద్



ఎన్ వి రమణ



డబ్ల్యు ఆర్ రెడ్డి



సి ఎస్ రెడ్డి



మధుమూర్తి

## నిధులు సమకూర్చే దాతృత్వ సంస్థలు

german cooperation
DEUTSCHE ZUSAMMENARBEIT
Implemented by giz

UNDP

AUROBINDO
Committed to healthier life!

DGRV

Brot für die Welt

EY Foundation

PRAVESHA
Packaging... Life Like

Aide à l'Enfance de l'Inde et du Népal

# ఏపిమాస్ రిజిస్ట్రేషన్ సంతకందారులు

| | | | | | |
|---|---|---|---|---|---|
|  |  |  |  |  |  |
| డాక్టర్ పి కోటయ్య | శ్రీ సి ఎస్ రెడ్డి | శ్రీ విజయ్ మహాజన్ | శ్రీ ఎస్ పి టకర్ | శ్రీ కె రాజు | శ్రీమతి నందితా రే |

## భాగస్వామ్య సంస్థలు

Government of Telangana
SERP
IRMA — Institute of Rural Management Anand
NABARD
eFresh — Empowering Agriculture, Food Processing and Food Safety
MANAGE
Enable — Vibrant SHG Movement in India
JEEViKA
AAJEEVIKA
ecology centre — Accion Fraterna
NIRDPR
NAFPO

## సహకరించే సంస్థలు

A.P. MARKFED
T.S. MARKFED
NAFED — 60 Years in Service
Samunnati — Invested in your Growth
MyGromor
bigbasket
METRO
more MEGASTORE

# మహిళా సాధికారత

సంపుటి 19 సంచిక 10




సంపాదకీయం

## మున్ముందుకు !

**జాతీయస్థాయి** రిసోర్స్ సంస్థ అయిన ఏపిమాస్ గత 20 ఏళ్ళుగా మహిళా స్వయం సహాయ సంఘాలకు (ఎస్ హెచ్ జి లకు), వాటి సమాఖ్యలకు సుస్థిరాభివృద్ధికరంగా మద్దతు యిస్తూ వస్తున్నది. గత పదేళ్ళుగా మేము రైతు సంస్థలకు కూడా సామర్థ్యం పెంపుదల కార్యక్రమాలను నిర్వహిస్తూ, అవసరమైన తోడ్పా టు అందిస్తున్నాము. ఎస్ హెచ్ జిలు, రైతులు, భూమిలేనివారితో, వారి సంస్థలతో కలిసి పనిచేయడం ద్వారా మేము గణనీయమైన అవగాహనను, అనుభవాన్ని, పాఠాలను నేర్చుకున్నాము. కాలక్రమేణా మేము వివిధ సామాజిక వర్గాలకు ఎదురయ్యే అవరోధాలను ఎలా ఎదుర్కోవచ్చుననే దానిపై మా ఆలోచనలకు , వ్యూహాలకు పదును పెట్టగలిగాము. నిర్వహణకు సంబంధించిన రంగాలపరంగా, భౌగోళికంగా కూడా మేము విస్తరించాము.

గడచిన సంవత్సరాలు ఎంతో ప్రయోజనాత్మకంగా, ప్రభావోత్పాదకంగా సాగాయి. జాతీయ స్థాయిలో ఎన్ ఆర్ ఎల్ ఎం, ఎస్ ఎఫ్ ఏ సి సంస్థలతో కలిసి పనిచేయడంద్వారా విధానపరమైన సలహా సంప్రతింపుల విషయంలో మా కృషి 2020వ సంవత్సరంలో గణనీయంగా అభివృద్ధిచెందింది. ఎఫ్ పి ఓ లకు సంబంధించిన విధానాలపైన, ఎస్ హెచ్ జి సంస్థలు, ఎఫ్ పి ఓలలో స్వయంనియంత్రణ విధానాలకు ప్రాధాన్యం కల్పించడంపైన మేము ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేశాము. ఎస్ హెచ్ జి సంస్థలు, ఎఫ్ పి ఓలకు సంబంధించిన విషయాలకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం లభించేలా చూడడంకోసం ' ఎనేబుల్ ' నెట్‌వర్క్ ను పునరుద్ధరించడం ఈ ఏడాది ముఖ్యసంఘటనలలో ఒకటి.

కరోనా వైరస్ విజృంభణ, తదనంతరం లాక్‌డౌన్ విధింపు మాకు ఎదురైన సవాళ్ళలో అతి పెద్ద సవాలు. అయితే, కోవిద్-19 ఉపద్రవంలో కూడా మేము మరో కొత్త రంగాన్ని చేపట్టి ,ఫలప్రదంగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహింగలిగాము. తద్వారా మా కార్యరంగాలను మరింత క్షుణ్ణంగా, మరింత విస్తృతంగా మలచుకోగలిగాము. ఏపిమాస్ తక్షణం స్పందించి కరోనా విసిరిన సవాలును సమర్ధంగా ఎదుర్కొని మా ఎఫ్ పి ఓలు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే విధంగా, మా కార్యక్రమాలకు అనగుణమైన మార్పుచేర్పులు చేశాము.

రకరకాలుగా మారుతున్న ఆ పరిస్థితిలో ఎప్పటికప్పుడు తదనుగుణంగా వ్యవహరించడానికి మా పాలకవర్గం అనుమతించడం, అద్భుతమైన మార్గదర్శనం కలిగించడం మా కృషికి ఎంతో బలంచేకూర్చింది. మా దాతృత్వ సంస్థలనుంచి, భాగస్వాములనుంచి, సమాజంనుంచి, ముఖ్య సహచరులనుంచి అందిన మద్దతుకు, సహకారానికి మా కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు ! మా భాగస్వాములనుంచి, సహకరించేవారినుంచి కొనసాగే తోడ్పాటుతో ఈ కొత్త సంవత్సరంలో తృతీయరంగంగా వ్యూహాత్మకమైన పాత్ర నిర్వహించి, మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నాము.

గత రెండు దశాబ్దాల ఏపిమాస్ ప్రస్థానంలోని ప్రధాన ఘట్టాలను ఈ సంచికలో ' ఏపిమాస్ ప్రగతి సోపానాలు, గా ప్రచురించాము. ఏపిమాస్ నిర్దేశించుకున్న ఆశయానికి (విజన్‌కు), ఆశయ సాధన మార్గానికి (మిషన్‌కు) అనుగుణంగా మా భవిష్యత్ ప్రస్థానం మరింత అర్ధవంతంగా, ప్రభావోత్పాదకంగా సాగాలని మా భాగస్వాములనుంచి, సహచరులనుంచి ఆశీస్సులను, విలువైన మార్గదర్శనాన్ని, మద్దతును కోరుకుంటున్నాము.


Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt.Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:T.Chandra Sekhar Reddy**


నీవు చేయవలసింది నీ సవాళ్ళను పరిమితం చేసుకోవడం కాదు , నీ పరిమితులను సవాలు చేయడం

# మహిళా సాధికారత

ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి** అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. క్రిష్ణమూర్తి**

ఎడిటోరియల్ కమిటి : ఏ. కళామణి, ఎస్. రామలక్ష్మి, ఎన్.వినాయకరెడ్డి, బి.వెంకటేశ్వర్లు

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి కన్సల్టెంట్ : కె.రఘురామరాజు

## లోపలి పేజీలలో ....


- ముచ్చటైన ప్రగతితో మూడవ దశాబ్దిలోకి ఏపిమాస్ ...07
- వ్యవస్థలకు ప్రాణప్రతిష్ఠచేసే మహాశిల్పి సి ఎస్ ..10
- సి ఎస్ గురించి ఉద్యోగుల మాటా మంతీ ..14
- ప్రగతిపథంలో ఏపిమాస్ ఎఫ్ పి ఓలు ...16
- కళకళలాడుతున్న పీలేరు ప్రభుత్వ పాఠశాలలు ...18
- సత్ఫలితాలనిస్తున్న జి4 ప్రాజెక్టు ...19
- అవును, మాపెయ్యలపాలెంమారిపోయింది. ...20
- ఏపిమాస్ ప్రతిష్ఠాత్మక పరిశోధనలు ...22
- నీటి నాణ్యతా పర్యవేక్షణతో ఆరోగ్య సంరక్షణ ...26
- సుధాకర్ పాలిటి వరం వాటర్‌షెడ్. ...28
- ఏపిమాస్ ప్రగతి సోపానాలు 30 నుంచి 83 వ పేజీ వరకు
- ఏపిమాస్ ఉద్యోగులు (నాటినుంచి నేటి వరకు ...84


**గమనిక :** 'మహిళా సాధికారత' అనంతమైన భిన్నత్వం నుంచి ఆవహమైన ఏకత్వానికి వేదిక. ఈ పత్రికలో ప్రచురించే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు పత్రికా నిర్వాహకుల అభిప్రాయాలు కాకపోవచ్చు.

### 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశంలోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.


| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్ళకు | : | రూ. 200 |
| మూడేళ్ళకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | | |
|---|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : | రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : | రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : | రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**


మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్,
డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118
Web: www.apmas.org, E Mail: info@apmas.org

**కోరుకున్నట్టు జీవితం నడవకపోవచ్చు , కాని జీవించే అనుక్షణం ఉదాత్తంగా నడవగలిగితే చాలు**

# ముచ్చటైన ప్రగతితో మూడవ దశాబ్దిలోకి ఏపిమాస్ !

ఏపిమాస్ ... యిప్పుడిది కేవలం ఒక సంస్థ కాదు, ఒక వ్యవస్థ ! అభివృద్ధి రంగంలో రాష్ట్రాల హద్దులు ఎప్పుడో దాటి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, ఏపిమాస్ ఒక 'బ్రాండ్ నేమ్' (విశ్వసనీయమైన , సుపరిచితమైన పేరు) గా మారింది. ఇది ఉట్టుడియంగా ఊడిపడిన ఖ్యాతి కాదు. వాస్తవిక దృక్పథంతో కూడిన దార్శనికత, ఆశయానికనుగుణమైన కార్యాచరణ, సవాళ్ళకు వెరవని సంకల్పబలం, ఎంచుకున్న రాజీలేని సూత్రాలపట్ల చిత్తశుద్ధి, అంకితభావం, పునాదులను మరువని, నవ్య పురోభివృద్ధికి వెనుకాడని అవగాహన పటిమ ... ఇలా అనేకానేక సల్లక్షణాలు సమకూర్చిన బలం ఈ ఆదర్శ ప్రగతికి మూలం!

ఇది ఇరవై ఏళ్ళ పయనం. రెండు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానం ! సాధించిన ఫలితాలు అందించిన ఆత్మబలంతో, ఒకింత సగర్వంగా తలెత్తుకుని, ఎప్పటికప్పుడు పెంచుకుంటూ వస్తున్న లక్ష్యాల సాధన పట్ల మరింత వినమ్రంగా తల పంకించి, మరెందరెందరికో తోడ్పాటు అందించడానికి కాలం కలసివస్తున్నదన్న ఆనందంతో ఏపిమాస్ ఉత్సాహంగా, ఉద్వేగంగా మూడవ దశాబ్దిలోకి ప్రవేశిస్తున్నది.

**20 ఏళ్ళ కృషి ...**

అభివృద్ధి మంత్రాన్ని పఠిస్తూ, సంఘటిత స్వయం శక్తి , పరస్పర సహాయం ప్రాతిపదికగా మహిళలకు, పేదలకు, రైతులకు, గ్రామీణులకు, పట్టణ పేదలవాడల వారికి తమ సంస్థల గురించి, తమ జీవనోపాధులను మెరుగుపరచుకునే మార్గాల గురించి,అనువైన అదనపు బ్రతుకుదెరువులను ఏర్పాటు చేసుకునే అవకాశాల గురించి, తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణకు అనుసరించవలసిన పద్ధతుల గురించి, తమ ఉనికికి, అభ్యున్నతికి మూలమైన తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకునే విధానాల గురించి సరైన అవగాహన కలిగిస్తూ, వారిలోని నైపుణ్యాలను వెలికితీసి, వాటికి మెరుగులు దిద్దుతూ, నిర్దిష్టమైన గమ్యంతో, విస్పష్టమైన గమనంతో స్వచ్ఛంద సేవారంగంలో 20 సంవత్సరాల ప్రస్థానాన్ని ఫలప్రదంగా పూర్తిచేసుకుని, తాను చేపడుతున్న అన్ని రంగాలలో మరింత ప్రభావోత్పాదకంగా కృషిచేయాలన్న ప్రగాఢ సంకల్పంతో 30 వ వసంతంలోకి అడుగుపెట్టింది ఏపిమాస్ అనే చిరునామంతో పిలువబడే 'మహిళా అభివృద్ధి సొసైటీ , ఆంధ్రప్రదేశ్ '.

**విజన్ (ఆశయం):** పేదరికాన్ని, అసమానతలను తగ్గించడానికి దోహదపడే స్వయంఆధార ప్రజా సంస్థలు
**మిషన్ (ఆశయ సాధన మార్గం):** మహిళలు, రైతులు, ఇతర సామాజిక బలహీన వర్గాల సంస్థలను ప్రోత్సహించడం, బలోపేతంచేయడం ద్వారా ఆ వర్గాలవారు సుస్థిరాభివృద్ధిని, సమ్మిళిత ప్రగతిని సాధించడానికి తమ పరిపూర్ణ శక్తి సామర్థ్యాలను గుర్తించగలిగే విధంగా చేయడం

స్వయంసహాయ బలాన్ని చాటిచెప్పి,పేదలను ముఖ్యంగా మహిళలను పేదరికంనుంచి బయటకు తేవాలన్న తపన, ఆ ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి ఎంచుకున్న మార్గం పట్ల అఖండ విశ్వాసం... బహుశ ఈ ప్రధాన చోదకశక్తులే 'మహిళా అభివృద్ధి సొసైటీ'ని 20 ఏళ్ళ క్రితం 2001 జులై ఒకటవ తేదీన మొదటి ముందడుగు వేయించాయి. మరిన్ని అడుగులకు దన్నుగా నిలిచాయి. మహిళాభివృద్ధి తో మొదలైన ఏపిమాస్ ప్రస్థానం క్రమేణా పర్యావరణాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి,విద్యాభివృద్ధి, ఆరోగ్యాభివృద్ధి, గ్రామాభివృద్ధి , పట్టణాభివృద్ధి , సామాజికాభివృద్ధి ... యిలా




'మహిళాభివృద్ధి సొసైటీ' గమనం అంతులేని అభివృద్ధి దిశగా సాగుతున్నది. ఆశయానికి తోడు అనుభవం నేర్పిన పాఠాలు, ప్రతి సమస్యకు సానుకూల పరిష్కారాన్ని అన్వేషించి, అనుసరించే నేర్పు ఈ సంస్థకు మరింత వాస్తవిక దృక్పథాన్ని, క్షేత్రస్థాయిలో మరింత ప్రభావోత్పాదకంగా కార్యక్రమాలను నిర్వహించగలిగిన ఓర్పును, నైపుణ్యాన్ని అందించాయి. అందుకే ఈ సంస్థ గమనంలో అంతటి విజయం,సేవలకు అంతటి ఆదరణ! అంతటి నమ్మకం!

**దేశాన్ని చుట్టి, విదేశాలకు విస్తరించి ...**

తొలుతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సేవలను ప్రారంభించి సెర్ప్, మెప్మా, నాబార్డ్ తదితర సంస్థల తోడ్పాటుతో, డి ఎఫ్ ఐ డి, జి ఐ జడ్, డి జి ఆర్ వి, ఫోర్డ్‌ఫౌండేషన్ వంటి సంస్థల ప్రోత్సాహంతో, కొన్ని ఇతర భాగస్వామ్య సంస్థల సహకారంతో మనదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలకు ఏదో ఒక రూపంలో తన సేవలను అందించిన ఖ్యాతి 'మహిళా అభివృద్ధి సొసైటీ'ది ఇంతేకాదు బంగ్లాదేశ్, కెనడా, ఇథియోపియా, జర్మనీ, కెన్యా, మైనమార్, థాయ్‌లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్, వియత్నాం వంటి విదేశాలు కూడా ఏపిమాస్ సేవలను పొందినవే! గ్రామీణ స్వయంసహాయ సంఘాలకు శిక్షణ ఇచ్చి వాటి నిర్వహణ తీరును మెరుగుపరచడం, వాటి పనితనాన్ని, సామర్థ్యాన్ని బేరీజువేసి నిగ్గుతేల్చి ఏ స్వయంసహాయ సంఘం లేదా సమాఖ్య స్థాయి ఏమిటో నిర్ణయించడంతో మొదలైన ఏపిమాస్ సేవారంగం ఆ తర్వాత పట్టణాలకు విస్తరించింది. వాటర్‌షెడ్‌లు, సహజ వ్యవసాయం, హరిత నవీకరణ కేంద్రాల (జి ఇ ఎస్) ఏర్పాటు, రైతు ఉత్పత్తి సంస్థల (ఎఫ్ పి ఓ) ఏర్పాటు, శుద్ధ జల కేంద్రాల ఏర్పాటు, నీటి నాణ్యత పరిశీలన, మాతాశిశువులు, కౌమార బాలికల ఆరోగ్య సంరక్షణ చర్యలు, ఆదర్శ గ్రామాల నిర్మాణం ...ఇలా వివిధ సంబంధిత రంగాలకు విస్తరించి మరెందరికో చేయూతనిచ్చే స్థాయికి ఎదిగింది. అంటే సంస్థల మెరుగుదలతో ప్రారంభమైన ఏపిమాస్ ప్రస్థానం మొత్తం సామాజిక వ్యవస్థ అభ్యున్నతిలో భాగస్వామిగా సమగ్రతను సంతరించుకున్నది.

**వర్తమాన చిత్రం**

అటు భౌగోళికంగా కాని, ఇటు ప్రాజెక్టుల పరంగా కాని కేవలం విస్తరణకే ప్రాధాన్యం ఇవ్వడం ఏపిమాస్ సిద్ధాంతంకాదు. చేపట్టిన ఏ కార్యక్రమాన్నయినా పూర్తిగా దృష్టి కేంద్రీకరించి (ఫోకస్) సమర్థంగా నాణ్యంగా నిర్వహించాలన్నదే ఏపిమాస్ ఆకాంక్ష . అందుకు అనుగుణంగానే ఎప్పటికప్పుడు అవసరాలను, అవకాశాలను, తన శక్తిసామర్థ్యాలను, అనుభవాలను అంచనా వేసుకుంటూ

**దారి లేదని నిరాశ చెందకు, మూసుకుపోయినట్టు కనిపించేదారి ఒక మేలు మలుపు కావచ్చు**

## ఏపిమాస్ కు ప్రశంసలు, పురస్కారాలు !

- ఏపిమాస్ ప్రచురణలకు అమెరికా పార్లమెంట్ (కాంగ్రెస్) గ్రంథాలయంలో స్థానం
- స్వయంసహాయ ఉద్యమాన్ని తీర్చిదిద్దడంలో మహిళాభివృద్ధి సొసైటీ విశిష్ట కృషికి భారత ప్రభుత్వ గుర్తింపు
- ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఇంటర్వ్యూ వరల్డ్ బ్యాంక్ వెబ్‌సైట్‌లో ప్రచురణ
- ఏపిమాస్ సి ఇ ఓ కు 2012 లో 12 వ ప్రణాళికా సంఘం సామర్థ్యసంఘం సభ్యత్వం
- 2012 లో ఏపిమాస్ సి ఇ ఓ కు ఎన్ ఆర్ ఎల్ ఎం పై ప్రణాళికా ఉపసంఘం ఛైర్మన్ పదవి
- స్వయంసహాయ సంఘాలపై విశిష్ట సేవలకు 2016 లో ఏపిమాస్ సి ఇ ఓ కు వఖార్డ్ అవార్డు
- 2007 లో ఏ పి ప్రభుత్వం ఏర్పాటుచేసిన జి ఓ, ఎన్ జి ఓ ల సమన్వయ కమిటీలో ఏపిమాస్ కు సభ్యత్వం
- ఏపిమాస్ కు జాతీయ స్థాయి సామర్థ్య నిర్మాణ సంస్థగా ఎన్ ఆర్ ఎల్ ఎం, ఎన్ ఏ ఎల్ ఎం గుర్తింపు
- రాష్ట్ర స్థాయిలో , అనంతపురం జిల్లా స్థాయిలో రెండు పర్యాయాలు వాటర్‌షెడ్ ఉత్తమ నిర్వహణ అవార్డు
- టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైంటిఫిక్ స్టడీస్ నిర్వహణలోని బి ఆర్ ఎల్ ఎం భాగస్వామిగా ఏపిమాస్ కు స్థానం
- బీహార్ ఇస్మాయిల్‌పూర్ ఏపిమాస్ మార్గదర్శకత్వంలోని స్వయం సహాయతా సమూహ్ (ఎస్‌ఎస్‌ఎస్)కు అవార్డు
- ఎస్ హెచ్ జి లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్రస్థాయి యాజమాన్య సంఘంలో ఏపిమాస్ సి ఇ ఓ కు సభ్యత్వం
- ఏపిమాస్ మార్గదర్శకత్వంలోని హిందూపురం టి ఎల్ ఎఫ్ కు జిల్లాస్థాయి ఉత్తమ టి ఎల్ ఎఫ్ అవార్డు
- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో ఉత్తమ ఎన్ జి ఓ గా ఏపిమాస్‌కు పురస్కారం ■

ముందుకు సాగుతుంటుంది. ఆ ప్రాతిపదికగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్ రాష్ట్రాలలో నేరుగా, మరికొన్ని రాష్ట్రాలలో భాగస్వామ్య సంస్థల తోడ్పాటుతో ఏపిమాస్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. గ్రామీణ–పట్టణ స్వయంసహాయ వ్యవస్థ, కర్షకాభివృద్ధి, ఆదర్శ గ్రామాలు అని ముప్పేటగా సాగే మాస్ సేవలలో ఎఫ్ పి ఓ ల నిర్వహణ, స్వయం నియంత్రణ ఉద్యమం ; పోషకాహారం ; జి ఐ సి, జి4, ఆజీవిక ప్రాజెక్టులు ; ఇంక్యుబేషన్ సెంటర్, ఆదర్శ గ్రామాలు అనే కార్యక్రమాలు ముఖ్యమైనవి. బోరపట్ల (తెలంగాణా) , పెయ్యలపాలెం, శ్రీరామాపురం (ఆంధ్రప్రదేశ్) గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్న ఏపిమాస్, దాతృత్వ సంస్థలు, భాగస్వామ్య సంస్థల సహకారంతో చిత్తూరు జిల్లా పీలేరు ప్రాంతంలో, హైదరాబాదు నగరంలో కొన్ని చోట్ల పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నది. ఉరవకొండ నియోజకవర్గం, గోరంట్లపల్లి మరికొన్ని గ్రామాల పైన కూడా దృష్టిపెట్టి వాటి సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తున్నది.

జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు, నాబార్డ్, అరబిందో ఫార్మా, ప్రవేశ్ ఇండస్ట్రీ, మరికొన్ని సంస్థ లు ; అంతర్జాతీయ స్థాయిలో జర్మనీకి చెందిన జి ఐ జడ్, డి జి ఆర్ వి, బ్రెడ్ ఫర్ ది వరల్డ్, హెూర్మాన్ కె జి, వెల్ట్ హంగర్ హైఫ్ సంస్థలు, అమెరికాకు చెందిన బి ఎం జి ఎఫ్, కెనడాకు చెందిన కోడి ఇంటర్నేషనల్, లక్సెంబర్గ్ కు చెందిన ఏ ఇ ఐ ఎన్ సంస్థలు మహిళాభివృద్ధి సొసైటీకి సహకారం అందిస్తున్నాయి.

తన సేవా ప్రస్థానంలో ఈ మూడవ దశబ్దిలోను, మరెంతో కాలం మరిన్ని ఘన విజయాలు సాధిస్తూ, మరెందరి అభ్యున్నతికో ఏపిమాస్ ఆధారంగా నిలవగలదని ఆశించవచ్చు. ఈ నవ వసంతోత్సవాన , నూత్న దశాబ్ది ప్రవేశోత్సవాన ఏపిమాస్ కు మన:పూర్వక అభినందనలు !

■

# వ్యవస్థలకు ప్రాణ ప్రతిష్ఠచేసే మహాశిల్పి సి ఎస్ రెడ్డి !


–ఎన్. ప్రహల్లాద, జె వి క్రిష్ణమూర్తి

*ఆలోచన, ప్రణాళిక, ఆచరణ, అంకితభావం, తపన, మానవీయ దృక్పథం, వివేచన, ఆత్మీయత, అణకువ, చొరవ, నిర్భీతి, సవాళ్ళను అవకాశాలుగా మలచుకునే నేర్పు, ఓర్పు, పాలనాపరంగా అవసరమైన లౌక్యం, నొప్పించకుండా ఫలితం రాబట్టుకునే నైపుణ్యం ... ఈ లక్షణాలన్నీ కలగలసి ఒక రూపుదాలిస్తే అది కార్యదక్షుడు సి ఎస్ రెడ్డి గా మన కట్టెదుట నిలుస్తుంది. అభివృద్ధి రంగంలో, లెక్కకు మిక్కిలి ప్రభుత్వ , ప్రభుత్వేతర సంస్థలలో ఉన్నత స్థాయిలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే కాదు, అనేక ఇతర రాష్ట్రాలతో పాటు, ఇతర దేశాలలో సైతం ' సి ఎస్ ' అని ఆత్మీయంగా, గౌరవంగా సంభావించే వారెందరో వున్నారంటే , ఆయనతో ఆలోచనలను పంచుకోవడానికి, కలసి పనిచేయడానికి ఆసక్తితో ఎదురుచూస్తారంటే ఎంతటి విశిష్ట వ్యక్తిత్వం! పెద్దలలో పెద్దగా, పిన్నలలో పిన్నగా, కలసిమెలసి మెలిగే స్వభావ మధురిమ ఆయన వ్యక్తిత్వానికి మరింత వన్నె తెస్తుంది. అది స్వయం సహాయ రంగమైనా, ఆదర్శ గ్రామ నిర్మాణమైనా, పేదరిక నిర్మూలన పథమైనా, ఆరోగ్య సంరక్షణ సంవిధానమైనా, పట్టణాభివృద్ధి కార్యక్రమమైనా, విద్యాభివృద్ధి పథకమైనా, వ్యవసాయ సంస్కరణమైనా... వ్యవస్థ ఏదైనా, చేపట్టిన ప్రతి పనిని అంతే దీక్షతో, దక్షతతో, దార్శనికతతో, లోపాలను సరిదిద్ది, ఆనుపానులను ఆకళింపుచేసుకుని, నూతన జవసత్వాలు సంతరించి ప్రాణ ప్రతిష్ఠచేసే సామర్థ్యం ఆయన సొంతం. కేర్ ఇండియాలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి, ఏపిమాస్ ఆవిర్భావానికి, ప్రగతి గమనానికి వెన్నుదన్నుగా నిలచి, ఇరవై ఏళ్ళుగా ఆ సంస్థ తోడిదే లోకంగా జీవిస్తున్న శ్రీ సి ఎస్ రెడ్డి నిత్య చైతన్య శీలి, అలుపెరుగని శ్రామికుడు, సంస్థలకు, వ్యవస్థలకు వన్నె తెచ్చే నాయకుడు, ప్రత్యక్షంగా, పరోక్షంగా దేశ, విదేశాలలో వేలాది మందికి ఉత్తమ శిక్షణలు యిచ్చి శిక్షకుల పరంపరతో సామాజిక పెన్నిధిని పెంపొందించిన మహాశిల్పి ! ఆ శిల్పి చెక్కిన శిల్పాలు యిప్పుడు ఎన్నో సంస్థలను తమ ప్రతిభా పాటవాలతో సుసంపన్నం చేస్తున్నారు. ఆ వ్యక్తిత్వ విశేషాలను సంగ్రహంగా తెలుసుకుందాం .*

---

**ఆం**ధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా కలికిరిలో సాధారణ రైతు కుటుంబంలో శ్రీ తూపల్లి చిన్నపరెడ్డి, శ్రీమతి చిన్న రెడ్డెమ్మ దంపతులకు జన్మించిన శ్రీ తూపల్లి చంద్రశేఖర్ రెడ్డి ప్రాధమిక విధ్యను స్థానికంగానే అభ్యసించి 1985 వ సంవత్సరంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్టాటిస్టిక్స్‌లో మాస్టర్ డిగ్రీ సాధించి, 1988 వ సంవత్సరంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయంలో స్టాటిస్టిక్స్ , ఆపరేషన్ రీసెర్చ్‌లో (పరిశోధన డిగ్రీ) ఎం.ఫిల్. చేశారు.








**ఉద్యోగ ప్రస్థానం**

1989లో పేదరిక నిర్మూలన, మానవతా దృక్పథం ప్రధాన ఆశయాలుగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో పనిచేసే ' కేర్ ' సంస్థ భారతదేశ విభాగం 'కేర్ ఇండియా'లో ఎవాల్యువేషన్ అధికారిగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీ సి ఎస్ రెడ్డి అనతికాలంలోనే (1993లో) ఆ సంస్థ రీజియనల్ మేనేజర్‌గా , అనంతరం 1995లో అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. సంస్థ చేపట్టిన ముఖ్య కార్యక్రమం "ఆరోగ్యం, పౌష్టికాహారం" పై సంస్థ సిబ్బందికి, ప్రభుత్వ వైద్యాధికారులకు, ఇతర కీలక సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు వివిధ రకాల శిక్షణ సామగ్రిని అభివృద్ధిపరిచి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

ప్రొఫెషనల్స్‌కు సంస్థ కార్యక్రమాలపై తర్ఫీదు ఇవ్వడంతో పాటు యూరోపియన్ యూనియన్ నుండి షెడ్యూల్డ్ జాతుల అభివృద్ధే ధ్యేయంగా 13.5 మిలియన్ డాలర్ల విలువ గల "స్టెప్" పథకాన్ని మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించి తుఫాన్ కారణంగా నిరాశ్రయులైన 65 వేల కుటుంబాలను ఆదుకోవడంలోను, ఇంటిని కోల్పోయిన 1010 మత్స్యకార కుటుంబాలకు శాశ్వత గృహాలను నిర్మించి ఇవ్వడంలోను కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రభుత్వ అధికారుల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.




## ఏపిమాస్ సంస్థ ఏర్పాటు

అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సహాయ సంఘాల బలోపేతం ద్వారా గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించాలన్న సంకల్పంతో ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'సెర్ప్' అనే సంస్థను స్థాపించి తద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలను ఏర్పాటు చేసింది. స్వచ్ఛంద సంస్థల ద్వారా మహిళా సంఘాలను, వాటి సమాఖ్యలను బలోపేతం చేయవచ్చన్న సదుద్దేశంతో, కొంతవరకు ప్రభుత్వ ప్రోద్బలంతో శ్రీ సిఎస్ రెడ్డి తో సహా ప్రభుత్వ , ప్రభుత్వేతర రంగాలకు చెందిన ఏడుగురు ప్రముఖులు సంఘటితంగా 2001 సంవత్సరంలో "భారతదేశంలో సుస్థిర స్వయం సహాయ ఉద్యమ" నిర్మాణం ప్రధాన ఆశయంగా, నేడు ఏపిమాస్ పేరుతో సుప్రసిద్ధమైన 'మహిళా అభివృద్ధి సొసైటి, ఆంధ్రప్రదేశ్ ' అనే లాభాపేక్షలేని స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటుచేశారు. ఏపిమాస్ జాతీయస్థాయి రిసోర్స్ సంస్థగా ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలో, బీహార్ లో కార్యక్రమాలను అమలు చేస్తున్నది. జాతీయ స్థాయిలో ఏడు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో "ఎనేబుల్" పేరుతో ఒక సహకార వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలోని దాదాపు అన్ని ఇతర రాష్ట్రాలకు సేవలను విస్తరించిన చరిత్ర ఏపిమాస్ కు వుంది.

దేశంలోని వివిధ రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత మందికి అందించడం కోసం ఏపిమాస్‌కు తోడ్పాటుగా 2012 సంవత్సరంలో "సాధికారత ఫౌండేషన్" పేరుతో సెక్షన్ 25 కంపెనీని ఏర్పాటు చేశారు.

## బహుముఖీన వ్యక్తిత్వం

శ్రీ సిఎస్ రెడ్డి లో చురుకుదనం పాలెక్కువ. ఏ విషయాన్నయినా చాలా సులువుగా అవగాహనచేసుకుని, ఎదుటివారికి అంతే సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించగలుగుతారు. అందువల్ల ఆయన దేశ విదేశాలలో పేరెన్నికగన్న గొప్ప శిక్షకుడు కాగలిగారు. ఎప్పటికప్పుడు తన అవగాహనను మరింత పెంపొందించుకోవడానికి అధ్యయనాలుచేస్తూ, జర్మనీ, ఆమెరికా, ఇంగ్లండ్, ఇథియోపియా, మయన్మార్, వియత్నాం, థాయ్‌లాండ్, దక్షిణాఫ్రికా ... యిలా ప్రపంచంలోని అనేక దేశాలలో పర్యటిస్తూ, దేశ విదేశాలలో ప్రతిష్ఠాత్మక సంస్థలు నిర్వహించే సదస్సులు, సమ్మేళనాలు, కార్యశాలలలో పాల్గొంటూ, సంబంధిత విషయాలను కూలంకషంగా తెలుసుకునే నిత్య జిజ్ఞాసువు. ఆ విధంగా తాను అవగాహనచేసుకున్న విషయాలను స్థానిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మలచుకుంటూ, పలువురికి అవగాహన కలిగిస్తూ, ఎప్పటికప్పుడు వినూత్నత్వాన్ని ఆవిష్కరించే నవనవోన్మేషి.

ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు వివిధ అంశాలపై వందల సంఖ్యలో శిక్షకులకు శిక్షణలు, సాధారణ శిక్షణలు, పునశ్చరణ శిక్షణలు ఇచ్చి వేలాదిమందికి మార్గదర్శి అయ్యారు. శ్రీ సిఎస్ రెడ్డి




ఏపిమాస్‌లోనే కాకుండా దేశ విదేశాలలో కూడా వివిధ అంశాలపై శిక్షణలిస్తుంటారు. కెనడాలోని కోడి సంస్థలో ఆయన ప్రతి ఏడాదీ శిక్షణలిస్తుంటారు.

**నాణ్యత, పారదర్శకత**

శ్రీ రెడ్డి తాము చేపట్టే ప్రతి కార్యక్రమం ఎంతో నాణ్యంగా, పారదర్శకంగా, సుస్థిరాభివృద్ధిదాయకంగా, ఉపయుక్తంగా, అనుసరణీయంగా వుండాలని చెప్పుకోదగిన శ్రద్ధ వహిస్తారు. అందుకే ఏపిమాస్ ప్రాజెక్టులను వెదుకులాడుకుంటూ వెళ్ళడం కాక, ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు, దాతృత్వ సంస్థలెన్నో ఏపిమాస్‌ను వెదుక్కుంటూ వస్తాయి.
సంఘటిత కృషి ఎంతగా కష్ట సాధ్యాన్ని సుసాధ్యం చేస్తుందో శ్రీ సి ఎస్ రెడ్డికి బాగా తెలుసు. ఆయనది అందరినీ కలుపుకునిపోయే మనస్తత్వం. సమస్యలను కాకుండా పరిష్కారాలను, సంక్షోభాలను కాకుండా అవకాశాలను చూడగలిగే దార్శనికత్వం ఆయన వ్యక్తిత్వానికి, నాయకత్వానికి వన్నె తెచ్చే సుగుణం. వ్యక్తిగానే కాకుండా సంస్థగా కూడా ఆయన తోటి స్వచ్ఛంద సంస్థలను కూడగట్టి కార్యక్రమాల నిర్వహణను మరింత బలోపేతం, ఫలవంతం చేస్తారు. శ్రీ సిఎస్ రెడ్డి దేశంలోని వివిధ ప్రముఖ సంస్థలలో పాలకవర్గ సభ్యులుగా వున్నారు. సాధన్. మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ అసోసియేషన్. రాష్ట్ర స్థాయి స్వచ్ఛంద సంస్థల సమన్వయ కమిటి, ప్రణాళిక సంఘం లోని ఎన్ఆర్ఎల్ఎం వర్కింగ్ గ్రూప్. అధ్యక్షత మొదలైనవి ఈ కోవలోకి వస్తాయి.

**జి ఓ .. ఎన్ జి ఓ సమన్వయం**

ఏపిమాస్ సారథిగా శ్రీ రెడ్డి తొలినుంచి తోటి ప్రభుత్వేతర సంస్థలతో సఖ్యం, సహకారం నెరపుతూ వచ్చారు. ఒక్కొక్క ప్రాంతంలో, ఒక్కొక్క అంశంలో ఒక్కొక్క సంస్థకు సానుకూలత, సమర్థత వుంటాయి. ఏ ఒక్కటీ అన్నిటా,అన్నిచోట్లా నెగ్గుకురాలేదు. అందువల్ల ఈ సంస్థలు వీలున్నంతవరకు కలసికట్టుగా, పరస్పర సహకారంతో పనిచేయాలనేది ఆయన భావన. ముందు యివి ఒక వేదిక మీదకు రాగలిగితే, ఆ సంఘటిత బలంతో ప్రభుత్వాలను ప్రభావితంచేసి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల మధ్య సమన్వయాన్ని సాధించి, తద్వారా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి, మరింతమందికి ఉపకరించవచ్చునేది ఆయన భావన. అందుకే సానుకూల ప్రతికూలతలతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ, ప్రభుత్వేతర సమన్వయానికి ఆయన కృషికొనసాగిస్తూనే వున్నారు. ఎంతో కొంత మేరకు ఫలితాలను సాధిస్తూనే వున్నారు.

**స్వయం నియంత్రణకు ఆయనే నాంది**

స్వయంసహాయ సంస్థలు, ఎఫ్ పి ఓలు, వాటి సమాఖ్యలు సభ్యుల యాజమాన్యంలో, సభ్యుల నిర్వహణలో, సభ్యుల అదుపులో పనిచేయాలన్నది శ్రీ సి ఎస్ రెడ్డి దృఢ ఆకాంక్ష. మనదేశంలో స్వయంసహాయ సంఘాలు, సమాఖ్యలకోసం స్వయంనియంత్రణ విధానాన్ని పాటింపజేయడంలో ఆయన పాత్ర కీలకం. మనదేశంలో, ఇతర దేశాలలో సహకార రంగ అనుభవాలను దృష్టిలో వుంచుకుని సహకార సంస్థలు స్వయం ఆధార సంస్థలుగా ఎదగడానికి అవసరమైన ఉత్తమ విధానాలను ఆయన పదేపదే చెబుతుంటారు.

**పురస్కారాలు, ప్రశంసలు, గౌరవ పదవులు**

శ్రీ రెడ్డి వ్యక్తిత్వం, సామర్థ్యం, నాయకత్వం ఆయన చేపట్టిన కార్యక్రమాలలో విజయాలను మాత్రమే కాకుండా, ఆయనకు, సంస్థకు ఎన్నో ప్రశంసలను, పురస్కారాలను తెచ్చిపెడుతున్నాయి. గౌరవ పదవులను అందిస్తున్నాయి. వఖార్ద్ పురస్కారం, ఢిల్లీలో జరిగిన 'లైవ్లీహుడ్స్ ఇండియా' సమ్మేళనంలో సన్మానం, జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (ఎన్ ఆర్ ఎల్ ఎం) వర్కింగ్ గ్రూప్ అధ్యక్ష స్థానం,



నిర్వాహక సంఘంలో సభ్యత్వం, జి ఓ ...ఎన్ జి ఓ రాష్ట్ర స్థాయి కమిటీలో ఏపిమాస్ కు సభ్యత్వం మొదలైనవి ఇందుకు ఉదాహరణ. ఏపిమాస్ నిర్వహించిన స్వయంసహాయ సమాఖ్యలు,వాటర్‌షెడ్‌లు మొదలైనవి పలువురి ప్రశంసలను చూరగొనడమే కాకుండా ప్రభుత్వాల పురస్కారాలను కూడా పొందాయి.

**అనేక అభివృద్ధి కార్యక్రమాలు**

ప్రస్తుతం శ్రీ సిఎస్ రెడ్డి నాయకత్వంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో పేదలకు, రైతులకు మెరుగైన జీవనానికి దోహదంచేసే అనేక అభివృద్ధికి కార్యక్రమాలను ఏపిమాస్ అమలుచేస్తున్నది. వాటిలో గ్రామీణ రైతుల అభివృద్ధి కోసం హరిత నవీకరణ కేంద్రాల ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యానశాఖ తోడ్పాటుతో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్ పి ఓ లు / ఎఫ్ పి సి ల ఏర్పాటు, పేద రైతులకు పశు గ్రాసం సమస్య తీర్చడంకోస ం 'పాడి పంటలు' కార్యక్రమాలు, వాతావరణానికి అనువైన రీతిలో పంటలు పండించే విధంగా రైతులను చైతన్యపరచడానికి ఉద్దేశించిన ' క్లైమేట్ స్మార్ట్ విలేజ్' కార్యక్రమాలు, భూగర్భ జలాలను సంరక్షించే 'వాటర్‌షెడ్' అభివృద్ధి కార్యక్రమాలు, పట్టణాలలో నీరు, పారిశుద్ధ్య సక్రమ నిర్వహణకు దోహదంచేసే "వాష్" కార్యక్రమాలు, పట్టణ ప్రాంత పేదలకు ఆరోగ్య కార్యక్రమాలు మొదలైనవి వున్నాయి. బీహార్‌లో పట్టణ, గ్రామీణ పేదల అభివృద్ధికి వివిధ సంక్షేమ కార్యక్రమాలను కూడా ఏపిమాస్ నిర్వహిస్తున్నది.

**పరిశోధన వ్యాసాలు**

శ్రీ సిఎస్ రెడ్డి 'స్వయం సహాయ సంఘాలు, సూక్ష్మరుణాలు, ఋణగ్రస్థత' మొదలైన వివిధ అంశాలపై రూపొందించిన 20కి పైగా పరిశోధనా పత్రాలు కొన్ని పుస్తకరూపంలో ముద్రితం కాగా, మరికొన్ని ప్రముఖ జాతీయ మాస పత్రికలలో ప్రచురిత మయ్యాయి. ఈ వ్యాసాలు అభివృద్ధి రంగ నిపుణులకు ఎంతో ఉపయుక్తంగా వున్నాయన్న ప్రశంస లభించింది.

**కరోనా కల్లోలంలో బాధితులకు అండగా ....**

2020, 2021 సంవత్సరాలలో ప్రపంచ వ్యాప్తంగా కరోనా (కోవిడ్ 19) కల్లోలం చెలరేగి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలోని ఏపిమాస్ కార్యక్షేత్రాలలో పూటగడవని పేదలు, వలస కార్మికులు రైతులు ఎంతో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్న సమయంలో తన నాయకత్వ ప్రతిభతో, సేవాతత్పరతతో వారిని ఆదుకోవడానికి శ్రీ సి ఎస్ రెడ్డి సాగించిన కృషి అమోఘం ! రైతులు పండించిన కూరగాయలను కొంత మేరకైనా కొనుగోలు చేయించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్న సదుద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపట్టి వారికి పెద్దదిక్కుగా నిలిచారు.

కోవిడ్ వల్ల ధరలు పూర్తిగా పడిపోయి క్లిష్ట పరిస్థితిలో వున్న రైతులను ఆదుకోవడానికి పరిసర ప్రాంతాలలోని వివిధ ప్రాసెసింగ్ పరిశ్రమలు, భారీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సంప్రతించి, ఆ సమయంలో స్థానిక మార్కెట్లలో లభించే ధరకంటే కొంత ఎక్కువగానే చెల్లించేలా వారిని ఒప్పించి, ఎఫ్ పి ఓలను సమాయత్తపరచి, రవాణా ఖర్చులు భరించే విధంగా దాతృత్వ సంస్థలను ప్రేరేపించి, రైతుల పొలాలవద్దనే కొనుగోలుచేసి, అక్కడినుంచే ఎఫ్ పి ఓ ల వాహనాలలో వ్యవసాయ ఉత్పత్తులను తరలించే ఏర్పాటుచేసి, గణనీయంగా 2000 టన్నులకుపైగా టమాటలను కొనుగోలు చేసి వివిధ ప్రాసెసింగ్ కంపెనీలకు విక్రయింపజేసి శ్రీ సి ఎస్ రెడ్డి దాదాపు 500 రైతు కుటుంబాలను ఆదుకున్నారు.

(మిగతా 17 వ పేజీలో )

# శ్రీ సి.ఎస్.రెడ్డి గురించి ఉద్యోగుల మాటా మంతీ .... !










కళామణి రాజారెడ్డి వినాయకరెడ్డి కుమారస్వామి రాజన్ రామలక్ష్మి క్రిష్ణమూర్తి మధుమూర్తి

▶ **శ్రీ** సిఎస్ రెడ్డి కనబరచే ఉత్సాహం,శక్తి అద్భుతమనిపిస్తాయి.ఏనాడూ అవి తగ్గడం గమనించలేదు. ఏవైనా సవాళ్ళు ఎదురైనప్పుడు ఆత్మవిశ్వాసంతో వాటిని ఎదుర్కోవడమే తప్ప వెనుకాడడమనేదే ఆయనకు తెలియదు. శ్రీ సి ఎస్ మంచి అవగాహనవున్న వ్యక్తి. అంతే కాకుండా ఆయన సంభాషణా చాతుర్యం అమోఘం ! దాతలనైనా, అధికారులనైనా, భాగస్వాములనైనా, సిబ్బందినైనా ఎవరినైనా తన మాటల నేర్పరితనంతో ఒప్పించగలగడం ఆయన ప్రత్యేకత. ఆయనతో కలసిపనిచేసేవారైనా, పరిచయమైనవారైనా సరే వారితో ఏదో ముక్తసరిగా మాట్లాడడం కాకుండా ఆత్మీయంగా కుటుంబ వ్యక్తిలాగా అనుబంధంతో మెలగడం ఆయనలోని మరో సుగుణం. ఆయనతో పనిచేసే వారు ముఖ్యంగా కొత్త వారికి ఆయన నుంచి నేర్చుకోవడానికి ఆకాశమే హద్దు. అభివృద్ధి రంగాన్ని మరింత వ్యూహాత్మకంగా మెరుగుపరచడంలో ఆయన కృషి మరెంతగానో అవసరం. ఆయనకు నా శుభాకాంక్షలు. **– ఏ. కళామణి, కన్సల్టెంట్**

▶ **ఏ**పిమాస్‌ను జాతీయస్థాయి సంస్థగా అభివృద్ధి చేయడంలో సి. ఎస్. రెడ్డి చేసిన కృషి, భారతదేశంలో అనేక సంస్థలను, వ్యక్తులను బలోపేతం చేయడానికి మార్గాన్ని సుగమం చేసింది. ఇది ఆయన శక్తి యుక్తులకు, నిబద్ధతకు నిదర్శనం.

**– ఎస్. రామలక్ష్మి, కన్సల్టెంట్,**

▶ **క**న్న కలలను సాకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమించే ఆశావాది, శ్రీ సిఎస్ రెడ్డి గారు


**– డాక్టర్ కె. రాజా రెడ్డి, రీసెర్చ్ కన్సల్టెంట్**

▶ **ప్ర**జా సంస్థల బలోపేతం ద్వారా పేద ప్రజల, రైతుల అభివృద్ధికి నిర్విరామంగా శ్రమిస్తున్న కృషీవలుడు. కోవిడ్ మహమ్మారి వలన నష్టపోతున్న రైతులకు వివిధ మార్కెటింగ్ కార్యక్రమాల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందిస్తూ కుటుంబ పెద్ద పాత్ర పోషిస్తున్న గొప్ప నాయకుడు. **– ఎన్.వినాయక రెడ్డి, కన్సల్టెంట్**

▶ **స్వ**యం సహాయ సంఘాలు , రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా మహిళల, రైతుల సాధికారతకు శ్రీ సిఎస్ రెడ్డి సేవలు అసమానమైనవి. సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల గురించి మాట్లాడితే తన పేరే ముందు వరుసలో వుంటుంది. **– ఏ.వి. రాజన్, డైరెక్టర్ ఫైనాన్స్ (విశ్రాంత)**











శ్రీనివాస్ నవీన్ ప్రహ్లాద్ గుణశేఖర్ గోపాలరాజు భాస్కర్ బ్రహ్మాచారి ఓంకార్ సరోజ

అపార్థాలను సకాలంలో చక్కదిద్దుకోకపోతే అవి అనర్థాలకు దారితీస్తాయి

▶ *శ్రీ సి ఎస్ రెడ్డి గారిది ఆకట్టుకునే స్వభావం. ఆదేశంలో కూడా ఆత్మీయత ఆయన ప్రత్యేకత. వివేకం, విజ్ఞానం, వాస్తవిక దృక్పథంతో కూడిన ఆత్మవిశ్వాసం ఆయన బలమైన ఆయుధం. ఆయన మాటను కాదనలేనంతగా ఎవరినైనా ఒప్పించే మాటకారితనం ఆయన సొంతం. సవాళ్ళకు సవాలు విసిరే సాహసి. ఏమీ లేకుండానే ఎగిరెగిరిపడే అహంకారపూరిత వ్యక్తులతో కూడిన నేటి సమాజంలో అన్నీ వుండీ అణకువగా మెలిగే హృదయ సంస్కారం ఆయనకు ఎనలేని ఆభరణం. పరుల పోషణతో మొదలైన సంస్థ ఆ పోషణ నిలిచిపోవడంతో నీరసించడం మాట అటుంచి, పదింతలు స్వయంసమృద్ధితో ఇంత పటిష్ఠంగా, ఇంత ఎత్తుకు ఎదిగిందంటే మిగతా సానుకూలతలు ఎన్ని వున్నప్పటికి నిస్సందేహంగా, నిర్ద్వంద్వంగా అది సి ఎస్ రెడ్డి అంతులేని అంకితభావం, దీక్ష , దక్షత, నిర్వహణ సామర్థ్యాల ఫలితమే. సంస్థనే కాదు, తన కుటుంబ* సభ్యులను కూడా ఉన్నత విద్యావంతులుగా, లలితకళా ప్రియులుగా, సంస్కారవంతులుగా తీర్చిదిద్ది యింటా బయటా గెలుపునందుకుంటున్న ఉభయ విజేత శ్రీ సి ఎస్. సర్వం శుభమస్తు ! **– జె వి క్రిష్ణమూర్తి, కన్సల్టెంట్**

▶ *శ్రీ సి ఎస్ రెడ్డి గొప్ప అనుసంధానకర్త , సహకారి.* **– మధుమూర్తి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్**

▶ *వేద సమాజానికి , రైతులకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా వుండే దయాశీలి, మహోన్నత వ్యక్తి శ్రీ సి.ఎస్ రెడ్డి* **– ఏ. కుమార స్వామి, జాయింట్ డైరెక్టర్,**

▶ *కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో, విదేశీ సంస్థలతో పరస్పర సహాయ సత్సంబంధాలు సాగిస్తూ ,వివిధ రాష్ట్రాలలోని పేదల, రైతుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్న మహోన్నత వ్యక్తి.* **– డా.ఎస్. ప్రహల్లాద, ప్రాజెక్టు మేనేజర్**

▶ *విభిన్న కార్యక్రమాలతో నిర్దిష్ట ప్రణాళికలతో తెలుగు రాష్ట్రాలలోనే కాక, దేశ, విదేశాలలో కూడా ఏపిమాస్ సేవలను విస్తరిస్తూ, సంస్థకు విశిష్ట గౌరవ ప్రతిష్ఠలను తెచ్చిన మనము మెచ్చిన రథసారథి, సమర్థవంతమైన నాయకుడు శ్రీ సి ఎస్ రెడ్డి* **– జి. శ్రీనివాస్, ప్రోగ్రాం కోఆర్డినేటర్**

▶ *'నేర్చుకునే తత్వం ఉంటే ప్రతి రోజూ శుభదినం , కష్టపడే స్వభావం ఉంటే ఏ పనైనా సులభతరం ' అని చెబుతూ ఎదుటివారిలో నిత్య చైతన్యం నింపే స్ఫూర్తిదాయక నాయకుడు మన ప్రియమైన రెడ్డి గారు. ప్లాన్ 'ఏ' విఫలమైతే ప్లాన్ 'జడ్' వరకు తయారు చేసుకొని ఉండాలి అని ప్రోత్సహిస్తారు.* **– ఎన్ నవీన్ కుమార్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్**

▶ *పేదల అభ్యున్నతికోసం సంస్థను నడుపుతున్న మహా నాయకుడు* **– కె. సరోజ , హెచ్ ఆర్ ఆఫీసర్**

▶ *సిబ్బంది వ్యూహాత్మక దృష్టితో కూడిన కార్యాచరణ సాగించే విధంగా శ్రీ సి ఎస్ రెడ్డి కలిగించిన అవగాహన, ఆయన నాయకత్వ నైపుణ్యాలు మాకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మార్గ నిర్దేశకుడిగా, మంచి నాయకుడిగా సిబ్బందికందరికి విలువనిచ్చే మహోన్నత వ్యక్తిత్వం ఆయనది.* **– ఓంకార్ ప్రసాద్ సింగ్ , సి బి ఎం, బీహార్**

▶ *ఏపిమాస్* ఏర్పాటు చేసిన ప్రజా సంస్థల ద్వారా గ్రామీణాభివృద్ధికి, మహిళా సాధికారతకు దిశా నిర్దేశం చేస్తూ, రైతుల ఆదాయాన్ని యిబ్బడి ముబ్బడిగా పెంచడానికి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్న కార్యశీలి శ్రీ సి ఎస్ రెడ

**– సి.గోపాల రాజు, ప్రాజెక్టు మేనేజర్**

▶ *గ్రామీణ ప్రాంతాల మహిళలు, రైతులను సంఘటిత పరుస్తూ వారు ఏర్పాటు చేసుకొన్న సంస్థలను బలోపేతం చేస్తూ, ఎదుటి వారికి ఉన్నత విలువలతో కూడిన మార్గదర్శకాలు ఇస్తూ సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న సంఘ సేవకులు శ్రీ సి ఎస్ రెడ్డి .* **– ఆర్ వై వి ఎస్ వి భాస్కరరావు. క్షేత్ర సమన్వయ అధికారి**

▶ *స్వయం సహాయ సంఘాలు, వాటి సమాఖ్యలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి సాగిస్తున్న మహనీయ వ్యక్తి శ్రీ సి ఎస్ రెడ్డి.* **– రాజోజుల. బ్రహ్మాచారి, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్**

▶ *భారత దేశంలోనే గాక ప్రపంచ దేశాలలో పేదల అభ్యున్నతికి, ప్రజా సంస్థల సుస్థిరాభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్న అపర భగీరథుడు, నిరాడంబరుడు, రాయలసీమ ముద్దు బిడ్డ శ్రీ సిఎస్ రెడ్డి* **– ఏ. గుణశేఖర్, ఎఫ్‌పిఓ కో–ఆర్డినేటర్**

సంకల్ప శక్తి బలం అమోఘం ; నిర్మలమైన, అచంచలమైన సంకల్పం ముందు ఇతర శక్తులన్నీ వీగిపోవలసిందే !

# ప్రగతి పథంలో ఏపిమాస్ ఎఫ్ పి ఓలు !

– ఎన్ వినాయక్ రెడ్డి, బి.వెంకటేశులు

రైతులు పండించే పంటలకు అయ్యే ఖర్చు తగ్గించి, ఉత్పత్తి పెంచి రైతుల వార్షిక ఆదాయాన్ని పెంచాలనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వ పథకాల ఉద్యాన పంటల మిషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యానశాఖ వారి సహకారంతో ఏపీమాస్ ప్రోత్సాహక సంస్థగా మొదటి విడతగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు, అనంతపురం మరియు కర్నూలు జిల్లాల్లో 12 మండలాల్లో నవంబర్ 2018 నుండి, 10 మండలములలో నవంబర్ 2020 నుండి పంట ఉత్పత్తులు మార్కెటింగ్ సౌలభ్యం ఉన్న గ్రామాలను గుర్తించి ఆయా మండలాల్లోని గ్రామాల నుండి ఉద్యానపంటల శాఖ ఆంధ్రప్రదేశ్ వారి సౌజన్యంతో ఏపిమాస్ సిబ్బంది రైతులను సమీకరించి రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటుచేసి ఈ యొక్క రైతు సంస్థలను వ్యాపార సంస్థగా తీర్చిదిద్ది, స్వయం సహాయం, పరస్పర సహాయం ఆలంబనగా రైతుల ఆదాయాన్ని పెంచాలని సంకల్పించడం జరిగింది. ప్రస్తుతము 22 మండలాలలోని 22 ఎఫ్.పి.ఓ. లలో 6,166 మంది వాటాదారులు ఉన్నారు. వారి వాటాధనము 84.75 లక్షలు ఉన్నది.

**ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తి దారుల సంస్థల వివరాలు**

| వ. సంఖ్య | జిల్లా పేరు | మండలాలు/ ఎఫ్‌పిఓల సంఖ్య | మొత్తము వాటాదారుల సంఖ్య | వాటాధనము (రూ.లలో) . |
|---|---|---|---|---|
| 1 | చిత్తూరు | 9 | 2619 | 3928500 |
| 2 | అనంతపురము | 7 | 1549 | 1549000 |
| 3 | కర్నూలు | 6 | 1998 | 2997000 |
| | మొత్తము | 22 | 6166 | 84,74,500 |

**శిక్షణలు, క్షేత్ర సందర్శనలు**

ప్రతి మండలములోను గుర్తించిన 20 నుండి 30 మంది వ్యవస్థాపక సభ్యులకు రైతులు సంఘటితం కావలసిన ఆవశ్యకత, రైతు సంస్థల ఏర్పాటు పై శిక్షణ లు ఏర్పాటు చేసి ఉద్యానపంటల శాఖ అధికారులతో కలసి అవగాహన కల్పించటం జరిగింది. అలాగే ముల్కనూరుకు క్షేత్ర సందర్శనలు తీసుకు వెళ్ళడం జరిగింది

**రైతు సంస్థల రిజిస్ట్రేషన్, లైసెన్సులు**

రైతు సంస్థలు వ్యాపార సంస్థలుగా తమకార్యకలాపాలు చట్టబద్ధంగా నిర్వహించుటకు వీలుగా 2013 కంపెనీ చట్టం మరియు సహకార చట్టం 1995 చట్టం క్రింద ఎఫ్.పి.ఓ. లను రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. రైతులు వ్యవసాయ ఉత్పాదకాలను సమిష్టిగా కొనుగోలు చేయుటకు, ఉత్పత్తులను సమిష్టిగా అమ్మడమునకు అవసరమైన లైసెన్సులను ఎఫ్.పి.ఓ.లు పొందడము జరిగినది. చేయుటకు సంకల్పించడం జరిగింది. ఇప్పటికి 18 ఎఫ్ పి ఓల రిజిస్ట్రేషన్ పూర్తి అయినది. కర్నూలులో 2 అనంతపురములో 2 ఎఫ్.పి.ఓ.లు రిజిస్ట్రేషన్ కావలసి ఉన్నది.

**సభ్య రైతులకు అందించిన వ్యాపార సేవలు**

వ్యవసాయ ఉత్పాదకాలను (స్ప్రేయర్లు, తార్పలిండ్లు, ఎరువులు సమిష్టిగా కొనుగోలు చేయుటపై, పశువుల దాణా అమ్మకము లాంటి వ్యాపార సేవల వలన 3 జిల్లాలలో కలిపి రూ. 180. లక్షల విలువ గల లావాదేవీలు జరిగినవి. మొత్తం 3735 మంది రైతులు లబ్ది పొందారు. సమిష్టి అమ్మకాల ద్వారా 144 లక్షల విలువ గల లావాదేవీలు జరిగాయి.


| జిల్లా | ఎఫ్ పి ఓలు | రైతుల సంఖ్య | కొనుగోళ్ళు రూ. లక్షలు | అమ్మకాలు |
|---|---|---|---|---|
| చిత్తూరు | 9 | 1400 | 130.15 | 84.7 |
| అనంతపురం | 7 | 790 | 8.90 | 59.8 |
| కర్నూలు | 6 | 1347 | 40.75 | 0 |
| మొత్తము | 22 | 3537 | 179.8 | 144.5 |

**అన్ని ప్రయత్నాలూ ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు, కాని ప్రయత్నమే లేనిది ఏ ఫలితమూ రాదు కదా!**

# వ్యవస్థలకు ప్రాణ ప్రతిష్ఠచేసే మహాశిల్పి సి ఎస్ రెడ్డి !

(13 వ పేజీ తరువాయి)

ఉభయ తెలుగు రాష్ట్రాలలో హైదరాబాదు, ఒంగోలు, తిరుపతి పట్టణాలతోపాటు ఏపిమాస్ కార్యనిర్వాహక పరిధిలోని ఇతర కొన్ని గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో మూడు దశలలో దాదాపు 13 వేల మంది పేదలకు, రైతు కుటుంబాలకు ఉచితంగా, 84 లక్షల రూపాయలకు పైగా విలువైన నిత్యావసరాల కిట్లు, వ్యక్తిగత శుభ్రత కిట్లను పంపిణీ చేయించారు. 2021లో కూడా అనేక మార్కెటింగ్ కార్యక్రమాలను చేపట్టి యిప్పటివరకు 2110 టన్నుల కూరగాయల కొనుగోలు, విక్రయాలు జరిపించారు. ఏపిమాస్ తనంతట తానుగా సహాయ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 13 జిల్లాలలోని దాదాపు 1000 స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసి కోవిడ్ ఉపశమన కార్యక్రమాలు చేదుతున్నారు. కోవిడ్ రెండవ దశలో కరోనా బారినపడిన సిబ్బందికి వారి హోదాతో నిమిత్తం లేకుండా వారు కోలుకునే వరకు ఫోన్ ద్వారా పరామర్శించి , మానసిక స్థైర్యం కలిగించి వారికి అన్నగా, అండగా నిలిచారు.



ఇటు వివిధ జాతీయ, అంతర్జాతీయ దాతృత్వ సంస్థలతోపాటు, సేవలు, ప్రయోజనాలు పొందే లబ్ధిదారుల నమ్మకాన్ని చూరగొని, పేదలు, రైతులు, మహిళల అభ్యున్నతికోసం అహరహం తపిస్తూ, అంకితభావంతో శ్రమిస్తూ, కార్యదక్షతతో ఎప్పటికప్పుడు మరింతగా ముందడుగులు వేస్తూ ఈ మహాశిల్పి ఎందరెందరికో స్పూర్తి దాయకంగా నిలుస్తున్నారు. ఆయన పంచుతున్న ఈ స్ఫూర్తి మరెందరికో మరెన్నో మహత్కార్యాల నిర్వహణకై ఉద్యమించడానికి ప్రేరణ కాగలదని ఆశిద్దాం. ■

---

ఇంతే కాకుండా కర్నూలులో ని 3 ఎఫ్.పి.ఓ.లు శ్రీ శ్రీ భ్రమరాంభిక మహిళా శక్తి రైతు సంస్థ, బొల్లవరం వారు రూ. 17113687లు విలువ కలిగిన 3510 క్వింటాళ్ల పప్పుశనగ, రూ. 8,52,85,000 లు విలువ కలిగిన 46100 క్వింటాళ్ల మొక్కజొన్న కనీస మద్దతు ధర కార్యక్రమం క్రింద మార్క్ ఫెడ్ వారి సహకారం తో సేకరణ చేయడం జరిగింది

**అద్దెకు వ్యవసాయ యంత్ర పరికరాల సరఫరా**

పీలేరు రైతు ఉత్పత్తిదారుల సంస్థ అద్దెకు వ్యవసాయ యంత్ర పరికరాల సరఫరా కార్యక్రమమును ఏర్పాటు చేసి, రైతులకు మార్కెట్టు రేటుకంటే తక్కువ ధరకే యంత్ర పరికరాల సరఫరా చేస్తున్నది. అనగా ట్రాక్టరు రొటేవేటారుతో ఒక గంట దున్నితే బయటవారు రూ'1000 తీసుకుంటారు. ఎఫ్.పి.ఓ తమ సభ్యులనుండి 750 రూపాయలు మాత్రమే తీసికుంటుంది. ఈ కార్యక్రమము వలన రైతులకు వ్యవసాయ యంత్రాలు అందుబాటులోకి రావడమే కాకుండా, అవి తక్కువ అద్దెకే లభిస్తుండడం విశేషం.

ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో ఉద్యాన పంటల కమీషనర్, ఎపిమాస్ సంస్థ తరపున ముఖ్య నిర్వహణాధికారి శ్రీ సి ఎస్ రెడ్డి, కార్యక్రమ సంచాలకులు శ్రీ మధుమూర్తి, కార్యక్రమ మార్కెటింగ్ సంచాలకులు శ్రీమతి మధుమంజరి గారు, శ్రీమతి నందిని, శ్రీ వినాయకరెడ్డి, శ్రీ వెంకటేష్, శ్రీ పెద్దిరాజు జిల్లా స్థాయిలో ఆయా జిల్లా అధికారులైన డి.డి. హెచ్, ఏడి హెచ్, హెచ్ ఓ లు, క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతు సంస్థల ముఖ్య నిర్వహణాధికారులు తదితరులు ముందుకు తీసుకెళ్ళటంలో భాగస్వాములవుతున్నారు. ■

# కళకళలాడుతున్న పీలేరు ప్రభుత్వ పాఠశాలలు

–కుమార స్వామి, వినాయక రెడ్డి

చిత్తూరు జిల్లా పీలేరు, కె వి పల్లె , కలికిరి మండలాలలో, ప్రభుత్వ పాఠశాలలు కూడా అన్ని మౌలిక సధుపాయాలతో, ఆదర్శ పాఠ శాలలుగా అభివృద్ధి చెంది, పిల్లలకు ఉత్తమ విద్యను అందించాలనే ఉద్దేశముతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆర్థిక సహాయముతో 2018 జూలై నుండి 'పీలేరు ప్రభుత్వ పాఠశాలల మౌలిక సధుపాయల అభివృద్ధి ప్రాజెక్టు' ను ఏపిమాస్ అమలు చేస్తున్నది. ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా 23 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ క్రింది అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

- 3193 మంది విద్యార్థులకు 18,000 నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ
- 15 ప్రభుత్వ పాఠశాలలు 2 ప్రభుత్వ కళాశాలలకు 670 బల్లల (డెస్క్ లు) అందజేత
- 27 ప్రభుత్వ పాఠశాలలకు, 2 ప్రభుత్వ కళాశాలలకు ఉచిత రక్షిత మంచినీటి సరఫరా
- ప్రభుత్వ పాఠశాలలోని గోడలకు రంగులు వేయించడం, నీతి వాక్యాలు రాయించడం , జాతీయనాయకుల బొమ్మలు వేయించడం

(మిగతా 21వ పేజీలో )

## ఆటస్థలం సమకూర్చారు ... ఆనందం పంచారు



నా పేరు జయమ్మ. పీలేరు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని. 1969 లో ఏర్పడిన మా పాఠశాలలో 300 మందికి పైగా విద్యార్థులు 20 మంది బోధనా సిబ్బంది ఉన్నారు. పిల్లల్లో సగం మంది వెనుకబడిన కూలాలకు చెంది, హాస్టల్ లో ఉంది చదువుకుంటున్నారు. ఇంతమంది బాలికలు చదువుకుంటున్న మా పాటశాలకు ఆటస్థలము లేదు. 1972 నుండి ప్రభుత్వానికి, స్థానిక నాయకులకు మా సమస్యను తెలియచేసినా ఫలితం కలగలేదు. 2019లో ఏపిమాస్, అరబిందో ఫార్మా వారికి మా సమస్యను తెలియజేశాము. వారు మా పాఠశాలలో ఉన్న గుట్టను



చదునుచేసి మంచి ఆటస్థలముగా ఏర్పాటుచేశారు. ప్రస్తుతం పిల్లలు ఆడుకోవడమేకాదు, చుట్టుప్రక్కలవారు ఉదయము వ్యాయామములు, వాకింగ్ చేసుకుంటున్నారు. ఇంతే కాకుండా మా పాఠశాలకు మరమ్మతులు చేసి, ప్రతిరోజూ మాకు 7 క్యానుల ఉచిత రక్షిత మంచినీటిని అందిస్తున్నారు. మా పాఠశాలకు గత 50 సంవత్సరాలుగా వున్న ఆటస్థల సమస్య తీర్చి, మా పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన , అరబిందో ఫార్మా అధినేత శ్రీ. నిత్యానంద రెడ్డి గారికి, ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి గారికి, శ్రీ. వినాయక రెడ్డి గారికి, శ్రీ. కుమార స్వామి గారికి మా ధన్యవాదాలు. ■

అసలైన పరిష్కారం పైపై పొరలను తడిమితే రాదు ; మూలాన్ని ముట్టగలగాలి

# సత్ఫలితాలనిస్తున్న జి4 ప్రాజెక్టు

– అమరేంద్ర, చిత్తూరు

మహిళా అభివృద్ధి సొసైటి (ఏపిమాస్) సంస్థ బ్రెడ్ పర్ ది వరల్డ్, జెర్మనీ దేశం (BFTW) ఆర్థిక సహకారంతో అనంతపురంజిల్లాలో నల్లమాడ మండలం, చిత్తూరు జిల్లాలో రామసముద్రం, వి.కోట మండలాలో చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధి పెంపుదల కోసం కార్యక్రమాలు ఏప్రిల్ 2014న ప్రారంభించడం జరిగింది.

సంస్థలు ఏర్పాటు : ప్రాజెక్టు కార్యక్రమాలు సత్ఫలితాలు రావడానికి మరియు ప్రాజెక్టు అనంతరం రైతుల కార్యక్రమాలు నిర్విఘ్నముగా జరగడానికి గ్రామ స్థాయిలో 10–15 రైతులతో 'రైతు సంఘాలు' పంచాయతీ స్థాయిలో 15–20 రైతు సంఘాలు కలసి 'గ్రామ రైతుసంఘాలు' ఇలాంటి గ్రామ రైతు సంఘాలు 8 నుండి 10 పంచాయతీలు కలసి "మండల రైతు సమాఖ్యలు" పైన పేర్కొన్న మూడు మండలాలలో ఏర్పాటు చేసి ప్రాజెక్టు కార్యక్రమాలు జూలై 2020వరకు చేయడం జరిగింది, ఇప్పటికీ నెలసరి సమావేశాలు వారంతట వారు ఏర్పాటు చేసికొంటూ రైతులకు కావలసిన "ఇన్‌పుట్" (ఎరువులు, విత్తనాలు, పశువుల దాణా, యాంత్రీకరణ ) "ఔట్‌పుట్" – వ్యవసాయ ఫలసాయ మార్కెటింగ్, ప్రభుత్వ సంస్థల అనుసంధానం కార్యక్రమాలు చేస్తూ సభ్యులకు సేవలు అందిస్తున్నాయి.

**మండల రైతు సమాఖ్య వారీగా సభ్యులు & టర్నోవర్ :**

| మండలం రైతు సమాఖ్య | ప్రస్తుత కార్యక్రమాలు | వ్యాపార టర్నోవర్(రూ.లు – లక్షలలో ) | | | |
|---|---|---|---|---|---|
| | | 2017–18 | 2018–19 | 2019–20 | 2020–21 |
| నల్లమాడ మండల సమాఖ్య | ఇన్‌పుట్ ప్రొక్యూర్మెంట్, వ్యవసాయ ఉత్పత్తులు వ్యాపారం కంది & వేరుశనగ సేకరణ | 191.00 | 14.33 | 60.94 | 69.52 |
| వి.కోట మండల సమాఖ్య | ఇన్‌పుట్ ప్రొక్యూర్మెంట్, వ్యవసాయ ఉత్పత్తులు వ్యాపారం, వ్యవసాయ సాంకేతిక సహకారం | 1.77 | 12.41 | 23.54 | 65.00 |

**జి 4 ప్రాజెక్టు ముఖ్య కార్యక్రమాలు :**

రైతు & రైతు కూలీల సంస్థల ఏర్పాటు ,బలోపేతం:

- 2478 రైతులతో 208 గ్రామస్థాయి రైతు సంఘాలు ఏర్పాటుచేసి ప్రతి నెల సమావేశాలు & పుస్తక నిర్వహణ.
- 38 రైతు కూలి, శక్తి సంఘాల ఏర్పాటు సమావేశాలు & పుస్తక నిర్వహణ మరియు జి4 ప్రాజెక్టు & ఇతర ప్రభుత్వ సంస్థలతో జీవనోపాధుల అనుసంధానం.
- పంచాయతీ పరిధిలోని రైతు సంఘాలతో 15 గ్రామ రైతు సంఘాలు (జిఆర్ఎస్) సహకార చట్టం ప్రకారం ఏర్పాటు, ప్రతి నెల సమావేశాలు & పుస్తక నిర్వహణ.
- 15 గ్రామ రైతు సంఘాలలో 2040 కుటుంబాలు రూ.లు 1000 వంతున షేర్ల చెల్లింపు.
- 11 గ్రామ రైతు సంఘాలు (జిఆర్ఎస్) ఇంపుట్ వ్యాపారం ( పశువుల దాణా, సూక్ష్మ మూలకాలు & వేప చెక్క) వ్యాపార నిర్వహణ.
- నల్లమాడ & వి.కోట మండలాలో "మండల రైతు సమాఖ్య"లు ఏర్పాటు క్రమం తప్పని నెలసరి

**ఓటమి అనుకోకుండా తలెత్తే సమస్యల పర్యవసానం కాదు ; అరకొర పరిష్కారాల ఫలితం**

# 'అవును, మా పెయ్యలపాలెం మారిపోయింది!'

– కుమారస్వామి, ఆర్ వై వి ఎస్ వి భాస్కర్

పెయ్యలపాలెం నిజంగా మారిపోయింది, చాలా మెరుగుపడింది. పెయ్యలపాలెంను ఆదర్శ గ్రామంగా అభివృద్ధిచెడానికి ప్రారంభంలో మేము ఏపిమాస్ బృందం సహకారంతో చేసిన మొదటి పని గ్రామాలలో బెల్ట్ షాపులను







నిషేధించడం, బెల్ట్ షాపులు అనేక సామాజిక మరియు ఆర్థిక సమస్యలకు కారణమయ్యాయి. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల ప్రయత్నము మరియు అన్ని వయసుల ప్రజల మద్దతుతో, బెల్ట్ షాపులను మూసివేసి మండలంలోనే పెయ్యలపాలెం మొదటి గ్రామంగా మారింది.

మా గ్రామంలోని ప్రతి ఇంటిలోనూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడానికి అరబిందో ఏపిమాస్ ప్రాజెక్ట్ మరియు ఏపి ప్రభుత్వము మద్దతు లభించింది. ఇప్పుడు గ్రామంలోని ప్రతి ఇంటిలోనూ వ్యక్తిగత మరుగుదొడ్లు కలవు. వ్యక్తిగత మరుగుదొడ్లు వాడకం, పారిశుధ్యానికి సంబంధించిన సందేశాలతో వాల్ రైటింగ్‌లు వ్రాయించి ఆరోగ్యకరమైన జీవితం, గ్రామస్తులలో ప్రవర్తనా మార్పు కోసం ఉదయం మరియు సాయంత్రం మైక్ ప్రకటనలు చేయుట ద్వారా పెయ్యలపాలెం ఇప్పుడు ఓడిఎఫ్ గ్రామం.

మా గ్రామంలో ఒకే ఒక ప్రాథమిక పాఠశాల ఉంది, ఇది మండలంలోని పురాతన పాఠశాలలలో ఒకటి, కానీ మౌలిక సదుపాయాలు లేవు. ఏపిమాస్ మౌలిక సదుపాయాల

---

సమమావేశాలు, పుస్తక నిర్వహణ.

- 15 గ్రామ రైతు సంఘాలు & మండల రైతు సమాఖ్య విజన్ బిల్డింగ్ ప్రణాళిక తయారీ & అమలు.
- మండల రైతు సమాఖ్యల ద్వారా కార్యక్రమాలు

  – వి.కోట మండల సమాఖ్య ద్వారా 425 రైతుల నుండి కూరగాయలు, పండ్లు 59 విడతల వ్యాపారం చేసి రూ.లు 1678011 టర్నోవర్.

  – నల్లమాడ మండల సమాఖ్య ద్వారా మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా 3522 క్వింటాళ్ళ కందుల సేకరణ, అమ్మకం & రూ.లు 19113150 టర్నోవర్.

  – నల్లమాడ మండల సమాఖ్య ద్వారా సిఎంఎస్ఎస్ కార్యక్రమం వేరుశనగ 660 బ్యాగులు, నవధాన్య 353 కిట్స్ సేకరణ ,సరఫరా.

**సుస్థిర, సమీకృత వ్యవసాయ విధానాల ఆచరణ**

- సమీకృత వ్యవసాయ విధానాల (ఐఎఫ్ఎస్) ఆచరణ కోసం 15 ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటు & కొనసాగింపు.
- 1016 ఎకరాల విస్తీర్ణంలో సమీకృత వ్యవసాయ విధానాలు (ఐఎఫ్ఎస్) ఆచరణ .
- 56 రైతు క్షేత్ర పాఠశాలలు వేరుశనగ, కూరగాయల పంటలలో ప్రదర్శన క్షేత్రాలలో ఆచరణ.
- మండల సమాఖ్యల ద్వారా విత్తన బ్యాంకుల కొనసాగింపు.
- 60 శక్తి సంఘాల కుటుంబాలకు గొర్రెలు & గ్రామీణ వృత్తుల వారికి జీవనోపాధుల చేయూత.
- రైతు సేవా కేంద్రాల ద్వారా వ్యవసాయ పనిముట్లు & ఇంపుట్స్ తక్కువ అద్దెకు సరఫరా.
- 123 ఎకరాలలో చిరుధాన్యాల పంటలు పునరుజ్జీవం.
- శక్తి సంఘాల కుటుంబాలకు సుస్థిర తేనె సేకరణ, బుట్టల అల్లకము & టైలరింగ్ పై శిక్షణ, కార్యక్రమాల కొనసాగింపు ■

**కార్యాచరణ లేని ఆశయం పగటి కల ; ఆశయం లేని కార్యాచరణ పీడకల !**

మెరుగుదలపై పనిచేయడమే కాకుండా విద్య యొక్క నాణ్యతను మెరుగుపరచడానికి, పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో విద్యను నేర్పించుటకు ఒక విద్యా వాలంటీర్‌ను నియమించారు. ప్రతి బిడ్డకు హాయిగా కూర్చుని చదువుకునేలా పాఠశాలకు బెంచీలు ఇచ్చారు మరియు పాఠశాలలో పిల్లలకు సంచులు, నోట్ పుస్తకాలు కూడా ఇచ్చారు.

మా గ్రామంలో సురక్షితమైన తాగునీటి కొరకు, మేము సమీప గ్రామం నుండి నీటిని తీసుకోవలసి వచ్చేది. ఇప్పుడు గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి 20 లీటర్ల కేన్ 3 రూపాయల నామమాత్రపు ధరతో అందరికీ సురక్షితమైన తాగునీటిని అందిస్తూ చాలా సహాయంగా ఉంది మాకు.

ఏపిమాస్ వివిధ సందర్భాల్లో వివిధ క్రీడా కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తుంది. యువతకు వాలీబాల్ కిట్ మరియు క్రికెట్ కిట్‌లను బహుమతిగా ఇవ్వడం ద్వారా గ్రామ యువతను క్రీడల కోసం ప్రోత్సహించారు. యువకులు నెల్లూరు 10 కె రన్‌లో ప్రాజెక్ట్ సిబ్బంది సహకారంతో పాల్గొని క్రీడల స్ఫూర్తిని ఆస్వాదించింది.

మా గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించుటలో భాగంగా గ్రామం మొత్తం వీధి లైట్స్ సమకూర్చుట, సిమెంట్ రోడ్స్ ఏర్పాటు, సోలార్ లైట్స్ పెట్టించుట, పార్క్ నిర్మాణం చేపట్టిరి. మా గ్రామాన్ని రోల్ మోడల్‌గా అభివృద్ధి చేయాలనే ఆశలను ఇచ్చి పెయ్యలపాలెం నిజంగా మెరుగుపడుటకు మాకు సహకరించిన అరబిందో ఫార్మా లిమిటెడ్ మరియు ఏపిమాస్‌లకు నేను నిజంగా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను. **– పెనాక నాగ శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్, పెయ్యలపాలెం గ్రామం.**



**నా** పేరు పెయ్యల శ్రీలక్ష్మి, మాది పెయ్యలపాలెం గ్రామం, నేను పదవ తరగతి వరకు చదువుకొని వ్యవసాయ పనులు చేసుకొనేదానిని. మా గ్రామంలో ఏపిమాస్ – అరబిందో వారు అందించిన మూడు నెలలు శిక్షణలో కుట్టడం నేర్చుకున్నాను. బ్లౌజ్‌లు, ఫ్రాక్‌లు మొదలైన అనేక విభిన్నమైన వస్తువులను తయారు చేయడం నేర్పించారు, ఇప్పుడు నా స్వంత యంత్రం (స్టిచ్చింగ్ మెషీన్) ఉంది మరియు నేను కుట్టిన వస్తువుల నుండి నేను రూ. 1500/– టు 2000/– ఆదాయం సంపాదించ గలుగుతున్నాను.

(15 వ పేజీ తరువాయి)

- నాలుగు పాఠశాలల్లో బోర్లు వేయించడం, మరుగుదొడ్లు నిర్మించడం
- గూడరేవు పల్లె , గోరంట్ల పల్లెల్లో నూతన స్కూలు భవనాల నిర్మాణం
- ప్రభుత్వ కళాశాలల పిల్లలకు కంప్యూటర్లు, ఆటవస్తువుల పంపిణీ
- పీలేరు బాలికల ఉన్నత పాటశాలలో ఆటస్థలము లేక, పిల్లలు ఇబ్బంది పడుతున్నందున, ఒక చిన్న గుట్టను చదును చేసి వారికి అట స్థలం సమకూర్చడంతో ఆ పిల్లలు , ఉపాధ్యాయులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ■







మంచిగా వుండడం మంచిదే ; కాని, మంచి చేయడం అంతకంటె మంచిది

# ఏపిమాస్ ప్రతిష్ఠాత్మక పరిశోధనలు !

– కె. రాజారెడ్డి

'ఏపిమాస్ ' , దాని అనుబంధ సంస్థ ' సాధికారత ఫౌండేషన్ ' నిర్వహించే ముఖ్యకార్యక్రమాలలో పరిశోధన ఒకటి. ఏపిమాస్ తొలి కార్యక్రమమే పరిశోధనతో మొదలైంది. ఏపిమాస్ తన కార్యాచరణ వ్యవస్థలైన స్వయం సహాయ రంగం, ఆదర్శ గ్రామ నిర్మాణం, వాటర్‌షెడ్‌లు, వ్యవసాయ తదితర రంగాలలోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, గమనించి, కూలంకషంగా పరిశీలించి, ప్రక్రియలను సమీక్షించి, ఆ ప్రక్రియల అమలులో గమనించిన గుణదోషాలను తదనంతర అవగాహనకోసం అక్షరీకరించి పదిలపరచడం ; సంస్థను ఉన్నత వైజ్ఞానిక కేంద్రంగా అభివృద్ధి చేయడం ప్రధాన ఆశయాలుగా పూర్తిగా శాస్త్రీయ విధానంలో పరిశోధనలను నిర్వహిస్తున్నది. ఈ రకమైన పరిశోధనలు చేయడానికి మానవ వనరుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వివిధ పరిశోధనా సంస్థల భాగస్వామ్యంతో అధ్యయనాలు చేపట్టడం, పరిశోధనా ఫలితాలను విస్తృత ప్రయోజనార్థం పలు రూపాలలో, అనేక మాధ్యమాలద్వారా వ్యాప్తి చేయడంకూడా ఏపిమాస్ ఆశయాలలో భాగమే. ఈ ఆశయాలకు అనుగుణంగా నిర్దుష్టమైన శాస్త్రీయ విధానాలలో ఏపిమాస్ గణనీయంగా అధ్యయనాలను, పరిశోధనలను నిర్వహించింది. ఒక ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ ఈ స్థాయిలో పరిశోధనలను, అధ్యయనాలను నిర్వహించడం అరుదైన విషయం. ఆ పరిశోధనల వివరాలు క్లుప్తంగా ....

- నాటినుండి నేటివరకు నిర్వహించిన అధ్యయనాలు: 80
- ఆర్థిక సహాయం అందించిన సంస్థలు: 24

  ఏపిమాస్, నాబార్డు, ఆరబిందో ఫార్మా లిమిటెడ్, జిఐజడ్, స్త్రీనిధి, తెలంగాణా ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎనేబుల్, సేర్ప్, మెప్మా, బసిక్స్, ఆంధ్ర బ్యాంకు, కారిటాస్ ఇండియా, ఈడిఏ రూరల్ సిస్టం, ఉనిసెఫ్, మైరాడా, మైఖేల్ & సుసాన్ ఫౌండేషన్, హిందూస్తాన్ యునిలివేర్ లిమిటెడ్, డిఫిడ్, కమిట్మెంట్స్, సెంటర్ ఫర్ మైక్రోఫైనాన్స్, బి–స్టాట్, ఏఈఐయన్, బ్రెడ్ ఫర్ ది వరల్డ్.
- ప్రచురితమైన పరిశోధనల,అధ్యయనాల నివేదికలు: 12
- పరిశోధన పత్రాలు: 27
- విద్యార్థులకు మార్గదర్శకత్వం (పరిశోధనా విభాగంలో): 21

**పరిశోధనల, అధ్యయనాల జాబితా**

1. "ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక సంస్థలు నిర్వహించే నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతా కార్యక్రమంపై ప్రాథమిక అధ్యయనం" (కొనసాగుతున్నది)
2. "తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలిలోని గ్రామాల అవసరాల మదింపు"(2021)
3. " కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అరబిందో ఫార్మా ఫౌండేషన్ చేపట్టిన విద్యా ప్రాజెక్టుల ప్రభావం మదింపు" (2021)
4. "కోవిడ్–19 అనంతరం తెలంగాణా స్వయం సహాయక సంఘ మహిళల, రైతుల అవసరాలు" (2020)

మానవ చరిత్రను పరిశీలించు, ఘనకార్యాలు చేసిన స్త్రీ పురుషుల మూలశక్తి వారి ఆత్మ విశ్వాసమే అని తెలుస్తుంది

5. “తెలంగాణలో పాత స్వయం సహాయక సంఘాల సుస్థిరతపై అధ్యయనం” (2020)
6. “ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాకు చెందిన కురబలకోట, వాల్మీకిపురం మండలాలలో సుస్థిర వ్యవసాయ పద్దతుల ద్వారా ఆహార, పశుగ్రాస భద్రతా సాధనపై ప్రాథమిక అధ్యయనం” (2019)
7. ‘తెలంగాణా రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చెర్ల మండలంలోని పోలేపల్లి ప్రత్యేక ఆర్థికమండలి పొరుగు గ్రామాల అవసరాల మదింపు”(2019)
8. “తెలంగాణా రాష్ట్ర మెప్మా పరిధిలో సాధ్యమయ్యే మైక్రో ఎంటర్ ప్రైజెస్‌పై ఒక అధ్యయనం” (2017-18)
9. “భారతదేశంలో స్వయంసహాయక సంఘాల-బ్యాంకు అనుసంధాన కార్యక్రమం యొక్క ప్రభావం, సుస్థిరత”(2016)
10. “తెలంగాణా రాష్ట్రం మెదక్ జిల్లాలోని హత్నూర్ మండలంలోని బోరపట్ల గ్రామ అవసరాల మదింపు” (2016)
11. “ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లా కొడవలూర్ మండలంలోని పెయ్యలపాలెం గ్రామ అవసరాల మదింపు” (2016)
12. “తెలంగాణాలో సామాజిక భద్రతా కార్యక్రమాల ప్రభావం” (2015-16)
13. “ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల స్వయం సహాయక సంఘాల రుణ వినియోగం, మహిళా సాధికారత” (1516)
14. “తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ అధ్యయనం” (2015)
15. “స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) అమలు కోసర్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండటానికి ప్రభుత్వేతర సంస్థల ఆసక్తి వ్యక్తీకరణ మూల్యాంకనం” (2015)
16. “ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలపై అధ్యయనం” (2015)
17. “ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదల కొరకు ప్రోత్సహిస్తున్న సమీకృత వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత ఎంటర్ ప్రైజెస్ పై ప్రాథమిక అధ్యయనం” (2014-15)
18. “భారతదేశంలోను, తక్కువ ఆదాయ దేశాలలో మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు స్వయం సహాయ సంఘాలను ఒక సాధనంగా అవగతం చేసుకోవడం” (2014-15)
19. “బీహార్, ఒడిశా రాష్ట్రాలలో స్వయం సహాయక సంఘాల నాణ్యత, సుస్థిరత” (2013-14)
20. “ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాల నాణ్యత, సుస్థిరత”(2013-14)
21. “ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి) లోని నిజామాబాద్ జిల్లాకు చెందిన కామారెడ్డి క్లస్టర్‌లో అధిక రుణగ్రస్త కుటుంబాల నగదు ప్రవాహాలపై అధ్యయనం” (2013-14)
22. బీహార్ రాష్ట్రంలోని సమాజ ఆధారిత సంస్థల కోసం పొదుపు ఉత్పత్తుల రూపకల్పన - సంభావ్య పొదుపు ఉత్పత్తులను గుర్తించడానికి అధ్యయనం” (2013)
23. “ఆంధ్రప్రదేశ్ టిపిఎంయు ప్రాంతాలలో గిరిజన కుటుంబాల రుణ అవసరాలు, పంపిణీ యంత్రాగం”(2012)
24. “ఆంధ్రప్రదేశ్ అనంతపురం, కర్నూల్, నెల్లూరు జిల్లాలలో బిజినెస్ కరస్పాండెంట్ల ప్రభావం”(2012)
25. “ఆంధ్రప్రదేశ్ పట్టణాలలో పేదరిక నిర్మూలనకు విఇ లుగా మహిళల నిర్వహణలో దుకాణాల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనం” (2012)
26. “భారతదేశ స్వయం సహాయక సంఘాల నాణ్యత, సుస్థిరలతపై అధ్యయనం” (2012)
27. “ఆంధ్రప్రదేశ్ స్వయం సహాయక సంఘ సభ్యుల స్త్రీనిధి రుణాల వినియోగం పై అధ్యయనం”(2012)

28. "బీహార్ సారన్ జిల్లా స్వయం సహాయక సంఘాలు, జీవనోపాధుల చిత్రపటీకరణం"(2012)
29. "బీహారు రాష్ట్ర స్వయం సహాయక సంఘాల చిత్రపటీకరణం"(2011–12)
30. "బీహార్ ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యక్రమాల అమలుకు భాగస్వామ్య ఎంపికకు సాంకేతిక మద్దతుపై అధ్యయనం" (2011–12)
31. "స్వయంసహాయ సంఘ మహిళలకు ఆర్థికసేవల లభ్యతను మెరుగుపరచడం: సంస్థాగత, విధాన పరమైన ఎంపికలు"(2011)
32. "ఆంధ్రప్రదేశ్ స్వయం సహాయక సంఘాల నాణ్యత, సుస్థిరతలపై అధ్యయనం" (2011)
33. "బీహార్ స్వయం సహాయక సంఘాల నాణ్యత, సుస్థిరతలపై అధ్యయనం"(2011)
34. "ఆంధ్రప్రదేశ్‌లో విఫల స్వయం సహాయక సంఘ సమాఖ్యలపై అధ్యయనం"(2010–11)
35. "కమిట్మెంట్ సంస్థ ముల్యాంకన: భవిష్యత్ వ్యూహానికి మూల్యాంకనం" (2010–11)
36. "ఆంధ్రప్రదేశ్ స్వయం సహాయక సంఘాల ద్వారా హిందూస్థాన్ యునిలివర్ లిమిటెడ్ ఉత్పతుల విక్రయాలపై అధ్యయనం" (2010)
37. "అనిక్ ఫైనాన్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఉత్పత్తులు, సేవలపై వినియోగదారుల సంతృప్తి" (2010)
38. "నెల్లూరు జిల్లాలో స్వయంసహాయ సంఘాలకు బ్యాంకుల అనుసంధానం ద్వారా లభించిన రుణ వసూళ్ళపై అధ్యయనం"(2010)
39. "స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధాన కార్యక్రమం: సాధారణ ఎన్నికల సందర్భంగా అప్పులను తిరిగిచెల్లించడం, రుణతప్పిదాల నిర్వహణపై విచారణ"(2010)
40. "ఆంధ్రప్రదేశ్ లోని జీవనోపాధి వనరుల కేంద్రాల నాణ్యత, పనితీరుల మదింపు" (2010)
41. "ఏపిమాస్ మద్దతు యిస్తున్న ఇందిరా క్రాంతి పథకం క్లస్టర్ల సమీక్ష, మదింపు" (2010)
42. "గ్రామీణ ఈశాన్య భారతంలోని పౌర సామాజిక సంస్థల ద్వారా ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల మదింపు" (2010)
43. "భారతదేశ స్వయం సహాయ సమాఖ్యల నిర్మాణాల అధ్యయనం: సుస్థిర సాధనకు ప్రధానాంశాలు" (2009–10)
44. "ఆంధ్రప్రదేశ్ స్వయం సహాయక సంఘాల పొదుపుల స్థితిగతులపై అధ్యయనం" (2009–10)
45. "మైరాడా ప్రోత్సహించిన స్వయం సహాయక సంఘాల మూల్యాంకనం" (2009)
46. "పట్టణ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వితరణ చేస్తున్న పావలావడ్డీపై అధ్యయనం" (2009)
47. "స్వయం సహాయక సంఘాల పొదుపులు, వాటి వినియోగ సరళిపై పరిశోధన" (2009)
48. "అస్సాం స్వయం సహాయక సంఘాల నాణ్యత, సుస్థిరత" (2009)
49. "ఆంధ్రప్రదేశ్ లోని గుంతకల్, ఎల్బీనగర్, గుడివాడ మురికివాడలలో నీరు, పారిశుధ్యం, వ్యక్తిగత మరుగుదొడ్ల పై పరిశోధన" (2009)
50. "భారతదేశంలో సూక్ష్మ రుణసంస్థల ఆవిష్కరణ" (2008)
51. "బీహారు స్వయం సహాయక సంఘ ఉద్యమ పరిస్థితుల విశ్లేషణ" (2008)
52. "ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథక సందర్భోచితంగా వలసలపై అధ్యయనం" (2007–08)

53. "భారతదేశంలో స్వయం సహాయక సంఘ సమాఖ్యలు" (2007)
54. "ఆంధ్రప్రదేశ్ నిజామాబాద్ జిల్లా స్వయం సహాయక సంఘ మహిళల సాదికారత పై అధ్యయనం" (2007)
55. "ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సహాయక సంఘాలు – బ్యాంకుల అనుసంధాన కార్యక్రమంపై పునరావృత అధ్యయనం" (2007)
56. "స్వయం సహాయక సంఘాలు : బ్యాంకుల అనుసంధానం ద్వారా పొందిన రుణాల వినియోగంపై అధ్యయనం"(2007)
57. "అప్మాస్: స్వయం సహాయక బ్యాంకింగ్ రంగంలో నాణ్యతా నిర్ధారణ – ఒక మదింపు" (2007)
58. "రాజస్తాన్ రాష్ట్ర మైక్రోఫైనాన్స్ రంగంలో నాణ్యతాపరమైన సమస్యలు" (2006)
59. "ఆంధ్రప్రదేశ్ స్వయం సహాయక సంఘాలకు భారీ రుణాల ప్రభావం, పరిణామాలు" (2006)
60. "ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా మైక్రోఫైనాన్స్ సంస్థల రుణ పద్ధతులపై ప్రజాస్వరం" (2006)
61. "ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక పెట్టుబడి నిధిపై అధ్యయనం" (2005–06)
62. "ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా స్పందన మైక్రోఫైనాన్స్ సంస్థ కార్యకలాపాలపై అధ్యయనం" (2005)
63. "భారతదేశ స్వయం సహాయక సంఘాల ఆర్థిక విశ్లేషణ: నగదు విలువ" (2005)
64. "ఏపిమాస్ కార్యకలాపాలపై ప్రాథమిక అధ్యయనం" (2005)
65. "స్వయం సహాయక సంఘాలను పెంపొందించడం – చీకటి వెలుగులు" (2004–05)
66. "గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో జీవనోపాధులు" (2004–05)
67. "ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాలో ఆహారభద్రతా కార్యక్రమాలపై అధ్యయనం" (2004)
68. "ఆంధ్రప్రదేశ్ స్వయం సహాయక సంఘాలు – బ్యాంకుల అనుసంధానంపై అధ్యయనం" (2003)
69. "ఆదిలాబాద్, కడప, విశాఖపట్నం జిల్లాలలో స్వయంసహాయ సంఘ ఉద్యమంపై అధ్యయనం" (2001–02)
70. "ఆంధ్రప్రదేశ్ స్వయంసహాయ సంఘాలలో రుణాలు తిరిగి చెల్లించే రేటు, పొదుపులలో మార్పులు" (2013)
71. "స్వయం సహాయక సంఘాలలో, మైక్రోఫైనాన్స్ సంస్థలలో సభ్యత్వంగల కుటుంబాల రుణస్థితి: మైక్రోఫైనాన్స్ అనంతర సంక్షోభానికి సంబంధించి ఒక అధ్యయనం" (2012)
72. "పండ్లు, కూరగాయల జాతీయ స్థాయి విపణులకు అనుసంధానించడం"
73. "ఆంధ్రప్రదేశ్ నిజామాబాద్ జిల్లాలో సంపూర్ణ ఆర్థిక చేకూర్పుపై అధ్యయనం" (2008)
74. "ఆంధ్రప్రదేశ్ నిజామాబాద్ జిల్లాలో రుణగ్రస్థతపై అధ్యయనం" (2006)
75. "స్వయం సహాయక సంఘాల పొదుపులు వాటి వినియోగంపై శోధన" (2007–08)
76. "ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లాలో స్వయం సహాయక సంఘాలు – బ్యాంకుల అనుసంధాన కార్యక్రమంలో భాగంగా విద్యా రుణాల కేటాయింపు" (2006–07)
77. "స్వయం సహాయక సంఘ గ్రామ సమాఖ్యలకు టోకు రుణాలు ఇవ్వడంపై అధ్యయనం" (2007)
78. "ఆంధ్రప్రదేశ్‌లో మైక్రోఫైనాన్స్" (2006–07)
79. "ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాలో మైక్రోఫైనాన్స్ సంస్థల మధ్య పోటీ, దాని పరిణామాలు" (2004–05)
80. "ఆంధ్రప్రదేశ్‌లో యానిమేటర్ వ్యవస్థపై అధ్యయనం" (2003) ■

సిరి సంపదలు మంచితనాన్ని తీసుకురావు , మంచితనం మాత్రం ఆత్మీయతను, ఆశీర్వాదాలను తీసుకువస్తుంది

# నీటి నాణ్యతా పర్యవేక్షణతో ఆరోగ్య సంరక్షణ !

– బి.వెంకటేశులు

నీరు మనిషి జీవనానికి ఎంత ప్రాణప్రదమైందో మనందరికీ తెలిసిన విషయమే. నగరాలలో పేదలు నివసించే ప్రాంతాలలో మంచినీటి సరఫరాలో మురుగునీరు కలసి తెలియక ఆ నీటిని త్రాగి అనారోగ్యాలు పాలై బస్తీ ప్రజలు పలు ఇబ్బందులకు గురికావటం జరుగుచున్నది. ఈ సమస్యలను పరిష్కరించి పేదల బస్తీలకు సురక్షితమైన నీరందించు నిమిత్తం అప్పటి వాటర్ బోర్డు ఎండి శ్రీ జగదీష్ గారి వినూత్న ఆలోచనతో నల్లాలో వచ్చిన వెంటనే శుభ్రమైన నీరా కాదా అని పరీక్షించి బస్తీ ప్రజలకు తెలియ జేయడం, కలుషితమైతే వెంటనే చర్యలు తీసుకోవడం అనే ప్రక్రియతో దేశంలోనే మొట్ట మొదటిగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా మరియు మురుగునీటి బోర్డు (HMWS & SB) ఈ కార్యక్రమాన్ని 2011 మేలో ప్రారంభించింది. ఈ ప్రయోజనం కోసం, ఆయా బస్తీలలోని స్వయం సహాయక బృంద సభ్యుల స్వచ్ఛంద సేవకులను గుర్తించి క్లోరిన్ కలిపి నీటి స్వచ్ఛత పరీక్షా విధానంపై శిక్షణ ఇవ్వబడింది. మరియు నెలకు రూ.500 / – గౌరవంతో పాటు వారి ప్రాంతంలో పరీక్షించడానికి తగిన పరికరాలను (క్లోరోస్కోప్) అందించారు ప్రస్తుతం గౌరవ వేతనం నెలకు రూ 2000/– లుకు పెరిగింది).

ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించుటకు భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణలో స్వయం సహాయక సంఘాల ఉద్యమానికి సాంకేతిక సహకారాన్ని అందించే సంస్థ మహిళా అభివృద్ధి సొసైటీ (మాస్) సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లోని 120 మంది స్వయం సహాయక బృందం సభ్యులు నీటి నాణ్యతను పర్యవేక్షిస్తారు మరియు పరీక్ష పూర్తయిన వెంటనే ప్రతిరోజూ ఎంఎస్ఎస్ ద్వారా ఫలితాలను వాటర్ బోర్డుకు పంపుతారు.

ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి విజయవంతంగా నడుస్తోంది మరియు మురికివాడల్లోని సమాజాలు సంతోషంగా ఉన్నాయి. త్రాగునీటి యొక్క మెరుగైన నాణ్యతను గుర్తించాయి. మురికివాడల నివాసితులు ఈ చొరవ గురించి సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ పని చేయడంవల్ల వారు కూడా సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఇది వారికి సంఘం నుండి మంచి గుర్తింపును ఇస్తుంది. అలాగే క్రమం తప్పకుండా చెల్లించే గౌరవ వేతనం అందుతున్నది.

ప్రోగ్రామ్ యొక్క కొనసాగింపుకు మాస్ సంస్థ మద్దతునిస్తోంది మరియు క్రమంగా క్షేత్ర సందర్శనలను చేస్తుంది మరియు సంఘాలకు నిరంతర ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ప్రారంభంలో 400 మంది స్వయం సహాయక సంఘ సభ్యులు (HMWS & SB) మరియు MAS చేత శిక్షణ పొందారు. 2014–15లో తగినంత గౌరవం లేనందున సభ్యత్వం నెమ్మదిగా క్షీణించిందని ఇటీవల మేము గమనించాము. అయితే సంస్థ నుండి సవరించిన ప్రయత్నాలతో సభ్యులు తమ పనిని నిబద్ధతతో చేస్తున్నారు. ప్రస్తుతం సుమారు 120 మంది స్వయం సహాయక సంఘం సభ్యులు గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో (సుమారు 120 మురికివాడ ప్రాంతాలు) వివిధ డెలివరీ పాయింట్ల వద్ద నీటి నాణ్యతను పరీక్షిస్తున్నారు మరియు పరీక్ష పూర్తయిన వెంటనే ప్రతిరోజూ ఎస్ఎంఎస్ ద్వారా ఫలితాలను పంపుతారు. వాలంటీర్లు పంపిన ఎస్ఎంఎస్‌లు 2015–16 వరకు రోజుకు సగటున 250 మాత్రమే, ప్రస్తుతం పంపిన ఎస్ఎంఎస్‌ల సంఖ్య రోజుకు 500 వరకు పెరిగింది.

పర్యవేక్షకులు వాలంటీర్లకు నీటి నాణ్యత పరీక్షలో శిక్షణ

ఇస్తారు మరియు వారు సంతృప్తికరమైన పని చేస్తున్నారు. నీటి నాణ్యత సంతృప్తికరంగా లేనప్పుడు, అదే ఐటి విభాగానికి సమాచారం తెలియచేయబడుతుంది. వెంటనే హెచ్ఎమ్‌డబ్ల్యుఎస్ & ఎస్బి సిబ్బంది ఈ ప్రాంతాలను సందర్శించి సమస్యలను పరిష్కరిస్తారు. 2016–17లో మాత్రమే 28 ప్రధాన క్షేత్ర సమస్యలు మరియు 15 ప్రధాన క్షేత్ర సమస్యలు 2017–18లో పరిష్కరించబడ్డాయి. సమస్య తలెత్తితే స్వచ్ఛంద సేవకులు మురికివాడ ప్రాంతాల్లో క్లోరిన్ మాత్రలను సరఫరా చేస్తారు. ఈ యొక్క టాబ్లెట్ 20 లీటర్లకు ఒకటి నీటిలో కరిగిస్తే హానికారక సూక్ష్మ క్రిములు నశిస్తాయి.

సిడబ్ల్యుక్యూఎం వ్యవస్థ కారణంగా కమ్యూనిటీ సభ్యుల భాగస్వామ్యం కూడా పెరిగింది మరియు అందువల్ల నీటి సరఫరా మార్గాలపై వారి అవగాహన మరియు వివిధ దశలలో నీటి నాణ్యతను నిర్ధారించడానికి తీసుకున్న చర్యలు ఉన్నాయి. వారు అన్ని ప్రాంతాలకు సురక్షితమైన తాగునీటి సరఫరాను నిర్ధారించడానికి బోర్డు మరియు దాని పనితీరుపై ఒక నమ్మకాన్ని అభివృద్ధి చేశారు. CWQM కార్యక్రమం ఒక వినూత్న విధానం మరియు ఇది అందరిచేత ప్రశంసించబడుతున్నది. ఇప్పుడు వాలంటీర్లు వారి వేతనం రూ. 500 నుండి రూ. 750 కు, రూ. 750 నుండి రూ. 1500 కు 2017–18 సంవత్సరం నుండి రూ. 1750లు, 2020–21 నుండి ప్రస్తుతం రూ. 2000 లకు పెరిగిన తరువాత మరింత ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు,

**నీటి నాణ్యత పర్యవేక్షణతో పాటు, ఈ క్రింది సంఘటనలు కూడా జరిగాయి:**

కేటాయించిన 15 మురికివాడలలో మరియు సాధారణ 128 మురికివాడలలో, సురక్షితమైన తాగునీటి యొక్క న్యాయ వినియోగం, ఆదాయ రహిత నీటి వలన కలిగే నష్టాలు, జిహెచ్ఎంసి యొక్క మురికివాడలకు రోజువారీ నీటి సరఫరా రావడంపై వినియోగదారుల ఫిర్యాదు విధానం 2017 ఫిబ్రవరి 1 నుండి ఇంటెన్సివ్ నీటి అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం నుండి మురికివాడలో అవగాహన మరింత అవగాహన ఏర్పడింది.

ప్రపంచ నీటి దినోత్సవం 22 మార్చి 2017 నుండి వాలంటీర్లు పాల్గొని సంబంధిత తాగునీటి సమస్యలపై తమ అనుభవాలను పంచు కుంటున్నారు

అదే విధంగా 5 జూన్, 2017 నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పర్యావరణం మరియు పారిశుద్ధ్యానికి సంబంధించిన సమస్యలపై మురికివాడ ప్రజలలో అవగాహన కల్పించడానికి ర్యాలీలు నిర్వహిస్తున్నారు.

**అవరోధాలు:**

వాటర్ బోర్డ్ CWQM ప్రాజెక్టును ఒక సంవత్సరానికి మాత్రమే ఒప్పంద చేసుకొని ప్రతి సంవత్సరం పొడిగిస్తున్నారు. ఈ ప్రతిపాదనను వార్షిక ప్రాతిపదికన తయారు చేయాల్సిన అవసరం ఉంది మరియు ఆమోదం పొందడం ఒక సాంకేతిక (ఈ–టెండర్) ప్రక్రియ.

సాఫ్ట్‌వేర్ పరిమితుల కారణంగా మహిళా వాలంటీర్లు పంపిన ఎస్ఎంఎస్‌లు కొన్ని సమయాల్లో చేరవేయ బడటం లేదు.

వాటర్ బోర్డ్ అధికారులనుండి మంచి స్పందన లభిస్తుంది మరియు ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి వారు తమ స్థాయిని ఉత్తమంగా ప్రయత్నిస్తున్నారు.

ఈ యొక్క కార్యక్రమాన్ని మాస్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ సి ఎస్ రెడ్డి గారి సలహా సూచనలతో వాటర్ బోర్డు ఎం డి శ్రీ దానకిశోర్ గారి నిర్దేశకత్వంతో, శ్రీ సునీల్ GM –QAT గారి పర్యవేక్షణతో మాస్ కో– ఆర్డినేటర్ రాజోజుల బ్రహ్మచారి మరియు పర్యవేక్షకులు, 120 మంది వాలంటీర్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిబద్ధతతో నిర్వహిస్తున్నారు . ఈ కార్యక్రమం హైదరాబాద్ నగరంలోని మరిన్ని బస్తీలకు విస్తరించి సురక్షిత మంచి నీరు అందరికీ అందుబాటులో ఉండాలని ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగాలని ఆశిద్దాం. ■

పగ, ద్వేషం పతనం చేసే జాడ్యాలు, వాటిని వదిలించుకుంటే హృదయం ఎంతో నిర్మలం

# సుధాకర్ పాలిటి వరం వాటర్ షెడ్ !

– ఎన్. వినాయకరెడ్డి

**ఆం**ధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర వాటర్ షెడ్ అభివృద్ధి పథకం అమలులో భాగంగా చిత్తూరు జిల్లా, వి.కోట మండలంలోని ముదరందొడ్డి ప్రాజెక్టు అమలు బాధ్యతను 2011-12 సంవత్సరంలో మహిళా అభివృద్ధి సంస్థ



ఏపిమాస్‌కు కేటాయించడం జరిగింది. ఇందులో భాగంగా ముదరందొడ్డి మైక్రో వాటర్‌షెడ్ నెల్లితిప్ప గ్రామంలోని ఎన్.వి సుధాకర్ అను రైతు తన భూమియందు వాటర్ షెడ్ పథకము ద్వారా చాలా కార్యక్రమాలు చేపట్టి తానూ తన కుటుంబ సభ్యులు ఉపాధి పొందుచూ భూమిని అభివృద్ధి చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలిచినా విజయ గాధ ఆయన మాటల్లోనే విందాం.

నా పేరు ఎన్.వి. సుధాకర్ మాది నెల్లితిప్ప గ్రామం. నేను ముదరందొడ్డి మైక్రో వాటర్ షెడ్ పరిధిలోని నెల్లితిప్ప వినియోగదారుల సంఘంలో మరియు వాటర్ షెడ్ కమిటీలో సభ్యుడను. నాకు 6.00 ఎకరాల భూమి ఉన్నది. మా భూమి మా గ్రామంలోని మట్టిగుట్ట కొండ ప్రక్కన ఉన్నది. వాటర్ షెడ్ పథకం రాకమునుపు మా పొలంలో పడిన నీరు వృధాగా వెళ్ళిపోయేది. వర్షపు నీటికి భూమిలోని సారవంతమైన మట్టి కొట్టుకొని పోయి భూమి కోతకు గురి అయ్యేది. ఇలాంటి పరిస్థితుల్లో మా భూమిని వాటర్ షెడ్ పథకం ద్వారా అభివృద్ధి చేసుకోవాలని కమిటీ సమావేశంలో దరఖాస్తు ఇవ్వగా ఏపిమాస్ వాటర్ షెడ్ సిబ్బంది మా పొలాన్ని పరిశీలించి మా పొలంలో వాటర్షెడ్ పథకం ద్వారా ఎత్తు నుండి పల్లపు ప్రాంతం వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టుటకు ప్రణాళికలు రూపొందించి మంజూరైన పనులను ఒక పద్ధతి ప్రకారం చేపట్టారు. అందువల్ల నాడు నిరుపయోగంగా ఉన్న భూమి ద్వారా నేడు ఆదాయం పొందుచున్నాను

మా భూమికి ఎగువున్న మట్టిగుట్ట కొండ పైన సమతల కందకాలు త్రవ్వించి ఎక్కడ పడిన నీటిని అక్కడే భూమిలోకి ఇంకింప జేయడం వలన కొండపైన చెట్లు ఏపుగా పెరుగుతున్నాయి. కొండ దిగువ ప్రాంతంలో వ్యాట్ త్రవ్వించడం వలన కొండ పైన పడిన నీరు మా భూమి పైకి రాకుండా ప్రక్కకు మళ్ళించడం జరిగింది.

మా భూమియందు మట్టిని కొట్టుకొని పోకుండా విడిరాతి కట్టలు నిర్మించి మట్టిని కొట్టుకొని పోకుండా సారవంతమైన మట్టిని సంరక్షించుకోవడం జరిగినది. భూమికి దిగువన వంకలో నీటిని నిలుపుటకు భూమికోతను అరికట్టుటకు రాక్ ఫిల్ డ్యాం నిర్మించడం జరిగినది.

కొండపైన మరియు మా పొలంలో పడిన నీటిని మా పొలంలో పంట సంజీవిని పారం ఫాండ్స్ త్రవ్వకొని భూమిలోకి ఇంకింప జేసుకున్నాను. ఈ పారం ఫాండ్ చట్టు ఉన్న కట్ట పైన టేకు మొక్కలు నాటుకొని ఫారం ఫాండ్ నీటితో పెంచుకున్నాను. ఈ ఫారం ఫాండ్ నందు నిల్వ ఉన్న నీరు వేసవి కాలంలో పశువులకు త్రాగుటకు బాగా

ఆచరణను ఆకాంక్ష అధిగమిస్తే నిరాశ, నిస్పృహ ; ఆకాంక్షను ఆచరణ అధిగమిస్తే అదే విజయం!



ఉపయోగపడింది. ఫారం పాండ్స్ నిండి మిగిలిన నీటిని వృధా కాకుండా మా భూమికి ప్రక్కన గల వంకలో 2 చెక్ డ్యాంలు నిర్మించి అందులో కూడా నీటిని నింపడం జరిగింది.

ఈ పంట సంజీవిని నీటి ద్వారా మా పొలంలో ఉన్న మామిడి మొక్కలకు నీటిని పోసి 4 ఎకరాలలోని చెట్లను కాపాడుకున్నాను. ప్రస్తుతం వాటర్ షెడ్ ద్వారా పెంచుకున్న చెట్లు కాత కాస్తున్నవి. మామిడి చెట్ల వరుసకు మధ్యలు మట్టి కట్టలు వేసుకొని వాటిపై స్టైలోహమాటా విత్తనాలు చల్లుకొని పశువులకు మేతను పొందుచున్నాను. మా పొలం ప్రక్కన ఉన్న కొండ పైన పడిన నీరు మరియు భూమిలో పడిన నీటిని ఎక్కడికక్కడ ఇంకింపజేయడం వలన ఎండిపోయిన బోరు బావిలో ప్రస్తుతం పుష్కలంగా నీరు రావడం వలన వివిధ రకాల కూరగాయల పంటలు వేసుకుని ఆదాయం పొందుచున్నాను.



మా భూమిలో వాటర్ షెడ్ పథకం ద్వారా 0.50 ఎకరాలలో పశువులకు బహువార్షిక పశు గ్రాసము పెంచుకున్నాను. ఈ గడ్డి ద్వారా రెండు పాడిపశువులను పోషించుకొని జీవనోపాధి పొందుచున్నాను. పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మనకోడి పథకం ద్వారా పెరటి కోళ్ళు పెంచుకుంటున్నాను. అంతేకాకుండా వాటర్ షెడ్ పథకం ద్వారా నాడెప్ కంపోస్టు తొట్టి కట్టుకొని మా భూమిలో వ్యవసాయం ద్వారా వచ్చే వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారు చేసుకుంటున్నాను.

అంతేకాకుండా పిఎస్ఐ ఉత్పాదక పెంపుదల ద్వారా టార్పాలిన్ పట్టలు, పివిసి పైపులు, బ్యాటరీ స్ప్రేయరు మరియు గడ్డి కత్తిరించు యంత్రము కూడా ఐడబ్ల్యుఎంపి ప్రాజెక్టు సబ్సిడీతో ఏపిమాస్ సంస్థ వారు ఇవ్వడం జరిగింది. ఏపిమాస్ సంస్థ జి4 ప్రాజెక్టు ద్వారా సుస్థిర సేంద్రియ పద్ధతులు మరియు సమీకృత వ్యవసాయ విధానాలపై శిక్షణలు తీసుకొని మా పొలంలో వీటిని అమలుపరచి వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకొని దిగుబడి పెంచుకుని అధిక ఆదాయం పొందుచున్నాను. వాటర్ షెడ్ పథకం ద్వారా పలు రకాల కార్యక్రమాలు చేపట్టి మా యొక్క భూమి అభివృద్ధికి మా కటుంబ సుస్థిర ఆదాయ అభివృద్ధికి దారి చూపించిన ఏపిమాస్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

■

**తన తప్పు తెలుసుకొని, సరిదిద్దుకోడానికి త్రికరణశుద్ధిగా ప్రయత్నించేసేవాడే వివేకవంతుడు**

# ఆదిలాబాద్, కడప, ప్రకాశం జిల్లాలలో ప్రగతి

*ఏపిమాస్ తన ఇరవై ఏళ్ళ ప్రగతి గమనంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి శిక్షణలు యిచ్చి, వ్యక్తులను, సంస్థలను , వ్యవస్థలను బలోపేతం చేసింది. ఆ కార్యక్రమాల విశేషాలను 'మహిళా సాధికారత' ఎప్పటికప్పుడు పాఠకులకు అందిస్తూ వచ్చింది. అయితే, గత అనుభవాల సదవగాహన పునాదులపైన సాగించే నిర్మాణాలకు సుస్థిరాభివృద్ధితో కూడిన భవిష్యత్తు వుంటుంది. అందుకని, ఏపిమాస్ 20వ వార్షికోత్సవం సందర్భంగా మరోసారి ఈ 20 ఏళ్ళ ముఖ్య కార్యక్రమాల విశేషాలను పాఠకులకు అందించాలని మహిళా సాధికారత సంకల్పించింది. 'ఏపిమాస్ ప్రగతి సోపానాలు' అనే సంకేతంతో ఈ పేజీ నుంచి ఏపిమాస్ 20 ఏళ్ళ ముఖ్య ఘట్టాల విశేషాలను మీ ముందుంచుతున్నాము. ఏపిమాస్ 2001వ సంవత్సరంలో ఏర్పడినా, 'మహిళా సాధికారత' ప్రచురణ 2002లో మొదలైంది. అందువల్ల 2002 నుంచి ప్రస్తుత 2021వ సంవత్సరం వరకు ఆ సంవత్సరంలోని ముఖ్యమైన ప్రచురిత వార్తా విశేషాలను మీరు తిలకించవచ్చు.*

**ఆ**దిలాబాద్, కడప, ప్రకాశం, విశాఖపట్నం జిల్లాల్లో స్వయం సహాయక సంఘాలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ మూడు పైలట్ జిల్లాల్లో అధ్యయనం ఆధారంగా ఏపిమాస్ ఆదిలాబాద్, కడప, ప్రకాశం జిల్లాల్లో సామర్థ్య కార్యక్రమాలు, జిల్లాలలో మైక్రో ఫైనాన్స్ రంగాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలను ప్రారంభించింది.

**జిల్లా ఫోరమ్స్, సహభాగస్వాములు**

పైలెట్ జిల్లాల్లో స్వయం సహాయక సంఘాల సామర్థ్యం నిర్మాణ వ్యూహాన్ని తయారుచేసింది. అందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఫోరం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 15 మంది సభ్యులతో ఫోరం ఏర్పాటు చేయాలని, అందులో ఛైర్మన్‌గా జిల్లా కలెక్టర్, కన్వీనర్‌గా ప్రాజెక్టు డైరక్టర్ (జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ), సభ్యులుగా ప్రాజెక్టు డైరక్టరు (డి.పి.ఐ.పి), ప్రాజెక్టు ఆఫీసర్ (ఐ.టి.డి.ఏ), లీడ్ బ్యాంకు మేనేజర్, చీఫ్ మేనేజర్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్), సేవా సంస్థలు, సమాఖ్యలోని ఇద్దరు సభ్యులను ఇలా మైక్రోఫైనాన్స్ రంగంలో పని చేసే వారందరితో జిల్లా ఫోరమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**జులై 2002**

**ఏపిమాస్ కార్యక్రమాల అమలులో ప్రగతి**

ఈ అధ్యయనం తరువాత ఏపిమాస్ ఆదిలాబాద్, కడప మరియు ప్రకాశం జిల్లాల్లో స్వయం సహాయక సంఘాలలో మంచి అనుభవం ఉన్న అనుభవజ్ఞులను జిల్లాల ముఖ్య కేంద్రాలలో నియమించింది. జిల్లా మేనేజర్, జిల్లా డిప్యూటీ మేనేజర్, ట్రైనీ, ప్రోగ్రాం అసిస్టెంట్‌లను నియమించినది. ఈ సిబ్బంది జిల్లాలోని అందరితో కలసి పని చేస్తుంది. మూడు జిల్లాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సొసైటీ వారు ఏపిమాస్ కార్యాలయం కోసం తమ కార్యాలయంలోని కొన్ని గదులను కేటాయించారు.

ఏపిమాస్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా పేదరిక నిర్మూలనా పథకం – వెలుగుతో కలసి పని చేస్తుంది. స్వయం సహాయక సంఘాలకు సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ సంస్థలతో ఏపిమాస్‌కు అవగాహన కుదిరింది.

ప్రకాశం జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని అక్కడ ఉన్న మండల సమాఖ్యల సామర్థ్యాన్ని పెంచే గురుతర బాధ్యతను ఏపిమాస్ స్వీకరించింది.

300 మంది యానిమేటర్లను ఎంపిక చేసి వారికి శిక్షణ నివ్వడం జరిగింది. 60 మంది మండల కో–ఆర్డినేటర్లకు శిక్షణలు, అవగాహన యాత్రలు సమన్వయం చేయడం జరిగింది. అనుబంధీకరించబడిన యానిమేటర్లకు శిక్షణ నివ్వడం జరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు

సేవా సంస్థల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు, మండల అభివృద్ధి అధికారులకు అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం స్వయంసహాయక సంఘాల సభ్యులు శిక్షణ పొందుతున్నారు. జిల్లా టెక్నికల్ ట్రైనింగ్ డెవలప్‌మెంట్ సెంటర్లు నిర్వహించే శిక్షణల నాణ్యత పెంచడం జరిగింది.

**స్వయం సహాయ సంఘాల ప్రగతిపై అధ్యయనం**

స్త్రీ సాధికారత మరియు స్వయం ఉపాధి కల్పనా కమీషనరేట్ వారు, పేదరిక నిర్మూలన మిషన్ (వెలుగు) వారి సూచనల మేరకు కడప, ఆదిలాబాద్, విశాఖపట్నం జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ (ఏపిమాస్) అధ్యయనం చేయడం జరిగింది. ఈ జిల్లాలు కోస్తా, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల వారీగా ఎంపిక చేయడం జరిగింది.

ఆదిలాబాద్ భౌగోళికంగా కనీస అవసరాలు అందుబాటులో లేకపోవడం, ఆర్థిక మరియు సామాజిక పరంగా వెనుకబడి ఉండుటవల్ల ఈ జిల్లాలో అధ్యయనం చేయడం జరిగింది. కడప జిల్లాలో మొట్టమొదటగా డ్వాక్రా పథకాన్ని ప్రారంబించడం జరిగింది. అయితే ఈ జిల్లాలో మొదటలో మంచి ఫలితాలు కనిపించినప్పటికి రానూరానూ సంఘాల నాణ్యత తగ్గింది. స్వయం సహాయక సంఘాల ఉద్యమం ఎంత నాణ్యతగా ఉన్నదో తెలుసుకోవడానికి సామర్థ్యం పెంచే అవసరాలనూ ఫలితాలనూ, పనితీరునూ గుర్తించడానికి, ఎక్కడైనా గ్యాప్స్ ఉన్నట్లయితే వాటిని గుర్తించి అవి పునరావృతం కాకుండా చేయడానికి సంఘాలను, మైక్రోఫైనాన్స్ రంగాన్ని పటిష్టం చేయడానికి ఈ అధ్యయనం నిర్వహించడం జరిగింది.

| క్ర. సం. | వివరాలు | సక్రమ నిర్వహణ సంఖ్య | శాతం |
|---|---|---|---|
| 1. | సక్రమంగా సమావేశాల నిర్వహణ | 186 | 64 |
| 2. | సక్రమంగా పొదుపు చేస్తున్నవారు | 228 | 64 |
| 3. | సంఘంలో అవసరం కొద్ది ఋణాలు తీసుకొనుచున్న సంఘాలు | 82 | 28 |
| 4. | సమానంగా ఋణాలు పంచుకొంటున్న సంఘాలు | 175 | 60 |
| 5. | అప్పులు తీసుకోని సంఘాలు | 34 | 12 |
| 6. | పుస్తకాలు మంచిగా నిర్వహించుకొంటున్నవి | 32 | 11 |
| 7. | నాయకత్వం మార్పు చెందని సంఘాలు | 272 | 93 |
| 8. | బ్యాంకులతో అనుసంధానం కల్గిన సంఘాల | 131 | 45 |

**మేథడాలజీ**

ఏపిమాస్ శాస్త్రీయ పద్ధతులతో రాండమ్ సాంప్లింగ్ ద్వారా స్వయం సహాయక సంఘాలపై అధ్యయనం చేయడం జరిగింది. ప్రతి జిల్లాలో 6 మండలాలను ఎంపిక చేసుకొని, అదేవిధంగా ప్రతి మండలంలో 5 గ్రామాలను, ప్రతి గ్రామంలోనూ 4 స్వయం సహాయక సంఘాలను అంటే రాష్ట్రవ్యాప్తంగా 291 సంఘాలను, 10 మాక్స్‌లను ఎంపిక చేసి 76 ఫోకస్ గ్రూపు చర్చల ద్వారా అధ్యయనం జరిగింది.

**కులాలవారీగా స్వయం సహాయక సంఘాలు**

291 సంఘాలను అధ్యయనం చేయగా అందులో 19 శాతం షెడ్యూల్డు కులాలు, 9 శాతం షెడ్యూల్డు తెగలు, 44 శాతం వెనుకబడిన తరగతులు, 28 శాతం ఇతర కులాల వారు ఈ సంఘాలలో సభ్యులుగా ఉన్నారు.

**స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం**

రాష్ట్రంలో సగటున ఒక్కొక్క సంఘంలో 13 మంది సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రస్థాయిలో సంఘాలు ప్రారంభించి సగటున 3.1 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. సంఘాలలో చేరిన సభ్యులు తమ సభ్యత్వాన్ని వదులుకోవడం 4 శాతంగా ఉంది.

**సమావేశాల నిర్వహణ**

నెలసరి సమావేశాలు ప్రతి నెలా ఒకే తేదీన నిర్వహించుకోవడం లేదు. అదేవిధంగా వీరి సమావేశాలకు ఎజెండా ఉండదు. సంఘ నాయకులు అందుబాటులో లేకపోతే మిగిలిన సభ్యులు సమావేశాలు జరుపుకోవడం

(మిగతా 33 వ పేజీలో)

# స్వయం సహాయ సమాఖ్యల జాతీయ సదస్సు

– ఎన్. శ్రీనివాసరావు, ఏపిమాస్

స్వయం సహాయక సంఘ సమాఖ్యలపై జాతీయ సదస్సు హైదరాబాద్‌లో జూన్ 20 మరియు 21 తేదీలలో జరిగినది. ఆంధ్రాబ్యాంకు వారు కో–స్పాన్సర్స్‌గా వ్యవహరించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, పశ్చిమబెంగాల్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ మొదలగు రాష్ట్రాల నుండి సమాఖ్యల, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుండి 120మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ యస్.రే గారు, ఏపిమాస్ ఛైర్మన్ శ్రీ కోటయ్యగారు, ఆంధ్రాబ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ శ్రీ బాలకృష్ణన్, మహిళాసాధికారత మరియు ఉపాధికల్పన కమీషనర్ శ్రీమతి రామలక్ష్మీగారు, ఏపిమాస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సివిఎస్ రెడ్డిగారు, సెర్ప్ (వెలుగు) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ విజయ్ కుమార్‌గారు పాల్గొన్నారు.

జులై 2003

ప్రారంభోత్సవ సభలో వక్తలు మాట్లాడుతూ అందరితో కలసి ఉమ్మడిగా కార్యక్రమము నిర్వహించడాన్ని అందరూ మెచ్చుకున్నారు. శశి రాజగోపాలన్ గారు రాసిన చర్చా పత్రము, దానికి సంబంధించిన ఆమె చేసిన కృషిని ప్రశంసించారు.

ఈ సదస్సును సరియైన సమయంలో నిర్వహిస్తున్నారని, ఈ సదస్సులో వచ్చిన సలహాలు, సిఫార్సులు స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తున్న సంస్థలకు నిర్దేశకత ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సమాఖ్యలు ఏమిటి, ఎందుకు, ఎక్కడ, ఎప్పుడు, ఎలా అనే అంశాల పట్ల చాలా బహిర్గతంగా ఉందని అన్నారు. చర్చ జరిగే పత్రములో పేర్కొన్న ప్రశ్నలకు జవాబులు వెతకాలని కోరారు. సమాఖ్యలను ప్రోత్సహించడ మనేది ప్రక్రియలతో కూడుకొని ఉన్న విధానము. ప్రాథమిక సంఘాలకు పోటీగా లేకుండా, వాటికి ప్రతిగా తయారు చేయకుండా అవసరమనుకున్న దానికి ఆధారంగా అంచెలను ప్రోత్సహించాలని సూచించారు.

**జాతీయ సదస్సులో ప్రజెంటేషన్స్**

స్వయం సహాయక సంఘ సమాఖ్యల ఏర్పాటులో ఉన్న ప్రక్రియలు (సమాఖ్యలు ఎందుకు; ఏమిటి? ఎప్పుడు? ఎక్కడ, ప్రమోటర్స్ పాత్ర ఏమిటి?

ఈ సెషన్‌కి శ్రీమతి విజయలక్ష్మీదాస్ (ఫ్రెండ్స్ ఆఫ్ ఉమెన్ వరల్డ్ బ్యాంక్, అహ్మదాబాద్) మరియు శంకరదత్త (ఇండియన్ గ్రామీణ సర్వీసెస్, హైదరాబాద్) ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించగా ఈ క్రింది వారు తమ ప్రజెంటేషన్స్ చేశారు.

**వెలుగు (ఆంధ్రప్రదేశ్)**

మన రాష్ట్రంలో వెలుగు ప్రాజెక్టు ప్రోత్సహిస్తున్న స్వయం సహాయక సంఘాలు, వాటి సమాఖ్యలు గురించి శ్రీ వెంగళరెడ్డి (వెలుగు, రంగారెడ్డి) ప్రజంటేషన్ చేశారు. ఇందులో సంఘాలు, గ్రామ సమాఖ్యలు, మండల సమాఖ్యలు, వారు ప్రోత్సహిస్తున్న విధానం గురించి వివరించారు. సంఘాల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు, బ్యాంకు లింకేజి బాగా ప్రభావితంగా ఉందని ఆయన వివరించారు.

**చైతన్య – సేవా సంస్థ (మహారాష్ట్ర)**

మహారాష్ట్రలో పుణెలో చైతన్య అనే స్వచ్ఛంద సేవా సంస్థ తాము ప్రమోట్ చేసిన సమాఖ్యలపై శ్రీమతి సుధా కొఠారి ప్రజెంటేషన్ చేశారు.

వీరు మహిళా సాధికారత సాధించుటకు గ్రామీణ మహిళా స్వయం సిద్ధ సంఘమును ప్రోత్సహించారు. ఇందులో 3383 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. 203 స్వయం సహాయక సంఘాలు 18 క్లస్టర్‌లలో తఉన్నాయి. ఈ సభ్యుల మొత్తము ఒక కోటి ఒక లక్ష

రూపాయలు. మొదట్లో రెండు అంచెలలో ఉండే ఈ సంఘ స్వరూపము ప్రస్తుతము మూడు అంచెలలోకి మార్చారు. సభ్యులకు ఈ సంఘము ద్వారా పొదుపు, అప్పులు, సేవలు అందిస్తున్నారు. బహుళ పొదుపులను ప్రోత్సహిస్తున్నారు. బీమా కంపెనీలతో కలసి బీమా సేవలను సభ్యును అందిస్తున్నారు. ఆర్థికేతర సేవలయిన న్యాయ, చట్టపరమైన చైతన్యము, సేంద్రియ ఎరువుల ప్రోత్సాహముపై శిక్షణలు ఇస్తున్నారు. చైతన్య సంస్థ ఈ సంఘాన్ని ప్రోత్సహించుటలో సంఘానికి పద్ధతులను రూపకల్పన చేయడంలోను, బ్యాంకుల అనుసంధానములో తమ చేయూతనిచ్చారు.

**సర్వోదయ నానోఫైనాన్స్ లిమిటెడ్ (తమిళనాడు)**

చెన్నయ్‌లో ఉన్న సర్వోదయ నానో ఫైనాన్స్ లిమిటెడ్ వారు తాము అమలు చేస్తున్న మైక్రోఫైనాన్స్ సేవలను, వారు ప్రోత్సహిస్తున్న సంఘాలపై శ్రీ సౌమిత్రి ప్రజెంటేషన్ చేశారు. ఈ ఫైనాన్స్ లిమిటెడ్ వారు టాక్స్ చెల్లిస్తున్న నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ, గ్రామీణ పేదవారు, మహిళలు, గ్రామీణ చేతివృత్తులవారు ఆర్థిక సేవలను అందుకునేట్టుగా మ్యూచ్‌వల్ బెనిఫిట్ ట్రస్ట్‌ల ద్వారా ఆర్థిక సేవలను అందిస్తున్నారు. ఇది తమిళనాడులో పని చేస్తుంది. 2975 స్వయం సహాయక సంఘాలకు చెందిన 34285 మందికి 18 కోట్ల రూపాయల ఋణసేవలను వారికి అందించినది.

ఈ ప్రజెంటేషన్స్ అయిపోగానే సదస్సుకు హాజరైనవారిని ఐదు చిన్న గ్రూపులుగా విభజించారు. ఏ గ్రూపులవారు స్వయంసహాయ సంఘాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.

**ముగింపు కార్యక్రమం**

సదస్సు ముగింపు సభలో ఈ జాతీయ సదస్సు నిర్వాహక సంస్థ ఏపిమాస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.యస్.రెడ్డి రెండురోజుల పాటు జరిగిన చర్చలు, సలహాలు, పరిష్కారాలను సారాంశ రూపంలో ప్రజెంటేషన్ చేశారు. ఈ సమాఖ్యల అభివృద్ధికై ప్రారంభమైన ఈ సదస్సులు ఇంతటితో ఆగకుండా భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాంతీయస్థాయిలో సదస్సులు నిర్వహించడము, అందులో మహిళల అభిప్రాయాలను తెలుసుకోవడము, ఈ సమాఖ్యలపై మహిళలకు అవగాహన కల్పించడానికి వీడియో చిత్రాలను నిర్మించడము వంటి భవిష్యత్ ప్రణాళికలుగా ఆయన చెప్పారు. ఈ సదస్సు విజయవంతం కావటంలో సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన శ్రీ విజయకుమార్, సెర్ప్ (వెలుగు) మాట్లాడుతూ ఈ జాతీయ వర్క్‌షాపు సరియైన సమయంలో నిర్వహించడం జరిగిందని, ఆ వర్క్‌షాపు ద్వారా ఏదైతే ఫలితాలను, సూచికలను ఆశించామో అవే వచ్చాయని ఇవి సమాఖ్యలను ప్రోత్సహించడానికి, పటిష్టం చేయడానికి దోహదపడతాయని ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ■

## మూడు జిల్లాలలో ప్రగతి

**(30 వ పేజీ తరువాయి)**

లేదు. సంఘాలు సమావేశాలు జరుపుకోకపోయినా, వారి పొదుపు మాత్రం ప్రతి నెలా సక్రమంగా చేసుకుంటున్నారు. ఎవరైనా సభ్యులు సమావేశాలకు హాజరు కాకపోతే వారికి జరిమానా విధించే సంఘాలు 3.4 శాతం మాత్రమే ఉన్నాయి. సంఘ నాయకులు సభ్యుల ఇండ్లకు వెళ్ళి పొదుపు డబ్బు వసూలుచేయడం ఇంకా కొనసాగుతుండడం వల్ల సమావేశాలు సక్రమంగా జరగడం లేదు.

**ముఖ్యంగా గుర్తించిన అంశాలు**

- పుస్తకాల నిర్వహణ మెరుగుపరచాలి
- నాబార్డు మార్గదర్శక సూత్రాల ప్రకారం బ్యాంకుల అనుసంధాన కార్యక్రమాలు అమలు జరుగుట లేదు
- నిధులు సరిగ్గా నిర్వహించుకోవడం లేదు
- స్వయం సహాయక భావన లేదు
- ప్రజాస్వామ్య నిర్ణయాలు పాటించడం లేదు
- ఋణాలు సక్రమంగా తిరిగి చెల్లించడం లేదు
- పేదవారు తక్కువగా సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ■

# జి ఓ , ఎన్ జి ఓ ల సమన్వయంపై రాష్ట్రస్థాయి సదస్సు

– నూనె శ్రీనివాసరావు, పరిశోధనా – సంప్రదింపుల విభాగం, ఏపిమాస్

ప్రజలకు మెరుగైన సేవలు అందించుటలో ప్రభుత్వము, స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి పని చేయుటకు ప్రభుత్వంతో కలసి ఏపిమాస్ ఒక రాష్ట్రస్థాయి సదస్సును అక్టోబర్ 13వ తేదీన నిసియట్, యూసఫ్‌గూడలోనూ, అక్టోబరు 14వ తేదీన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లోనూ



నిర్వహించినది. ఇందులో సుమారుగా అన్ని జిల్లాల నుండి 200 సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు సదస్సు రెండవ రోజున 14 అక్టోబరు, 2004 ఉదయం 12 గంటలకు పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సులో సభకు ముఖ్యమంత్రిగారు ముఖ్య అతిథిగా పాల్గొనగా, శ్రీ యస్.రే., ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), డా॥ కోటయ్య (ఛైర్మన్ – ఏపిమాస్), సి.యస్.రెడ్డి (సిఇఓ – ఏపిమాస్) పాల్ దివాకర్ (దప్పు), శ్రీనివాస్ (డిసేబుల్డ్ నెట్‌వర్క్స్), డా॥ నాగేంద్రస్వామి (విఐపి) మొదలగువారు పాల్గొన్నారు.

అక్టోబర్ 2004

ముందుగా పాల్‌దివాకర్, శ్రీనివాస్, నాగేంద్రస్వామి గార్లు రెండురోజులు జరిగిన విషయాలను ముఖ్యమంత్రి గారికి వివరించారు. తరువాత సి.యస్.రెడ్డిగారు సదస్సు ముఖ్యాంశాలను సంక్షిప్తంగా వివరించారు. అంతేకాకుండా భాగస్వామ్యానికి ఉండవలసిన మార్గదర్శక సూత్రాలు , కొన్ని సిఫార్సులను ముఖ్యమంత్రిగారికి తెలియజేశారు.

**మంచికోసం మంచిగా పనిచేద్దాం: ముఖ్యమంత్రి**

ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ సేవా సంస్థలు మంచి కృషి చేస్తున్నాయని, కానీ గత కొన్ని సంవత్సరాలుగా సేవాసంస్థలు కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవడం చూశానని, అందువలన రాబోవు కొద్దినెలల్లో అనేక అంశాలలో ప్రభుత్వము సేవా సంస్థలతో కలసి పని చేయాలనే కృత నిశ్చయంతో ఉందని తెలియజేశారు. అన్నిచోట్ల మంచి, చెడు ఉన్నాయని, అదే విధంగా ప్రభుత్వంలోను, సేవాసంస్థలలోను మంచివారు, చెడ్డవారు ఉన్నారని చెప్పారు. భవిష్యత్‌లో అందరం మంచి కోసమే మంచిగా పని చేద్దామని చెప్పారు.

**ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యాలు**

ప్రభుత్వము, స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అందులో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అంశాలను పూర్తిగా అవ గాహన చేసుకోవడానికి, ప్రాధాన్యతా అంశాలపై ఉమ్మడి సమాచార వ్యూహాన్ని రూపొందించ డానికి, పేదలకు వివిధ కార్యక్రమాలు అందించడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు సమన్వయ భాగస్వామ్య యంత్రాంగం రూపకల్పన చేసుకోవడానికి ఈ సదస్సును నిర్వహించడం జరిగింది.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ డి.శ్రీనివాస్‌గారు



పాల్గొని, దీప ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.

శ్రీ సి.ఎస్.రెడ్డి గారు అందరికీ స్వాగతం పలుకుతూ, సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు. ఈ సభలో ప్రొఫెసర్ శాంతాసిన్హా (యం.వి.ఫౌండేషన్), డా॥విఠల్ రాజన్, శ్రీ కె.రాజు ఐ.ఏ.ఎస్., (కమీషన్, గ్రామీణాభివృద్ధి శాఖ), శ్రీ యస్.రే., శ్రీమతి సువర్ణ ఐ.యఫ్.యస్ మొదలగువారు పాల్గొని ప్రసంగించారు.

తరువాత సదస్సుకు వచ్చిన ఆహ్వానితులందరిని 8 గ్రూపులుగా విభజించారు. ఈ క్రింది పేర్కొన్న అంశాలపై చిన్న గ్రూపులో సుదీర్ఘ చర్చ చేశారు. అవి:

1. గ్రామీణ ప్రాంతాలలో అశాంతి
2. యువజన సాధికారత
3. దళితుల సాధికారత
4. మహిళా సాధికారత
5. సహజ వనరుల నిర్వహణ
6. గిరిజనుల సాధికారత
7. బాలల హక్కులు
8. వైకల్యం కల్గిన వ్యక్తుల సాధికారత

■

# 'సెర్ప్' సమాఖ్యలకు సామర్థ్యం పెంపు కార్యక్రమాలు

ఆగస్టు 2005

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) నిర్వహణ పరిధిలో 11 జిల్లాలలోని 104 మండలాలకు చెందిన 19 క్లస్టర్స్‌కు సంబంధించిన పేద ప్రజాసంస్థల (సి.బి.ఓ) ప్రతినిధులకు ఏపిమాస్ సామర్థ్యం పెంపు కార్యక్రమాలను చేపట్టనుంది. ఈమేరకు ఏపిమాస్‌తో సెర్ప్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం నాలుగేళ్ళపాటు అమలులో వుంటుంది.

సెర్ప్ మన రాష్ట్రంలో హైదరాబాదు జిల్లా మినహా, మిగతా 22 జిల్లాలలో 'ఇందిరా క్రాంతి పథం' ప్రాజెక్టును అమలు జరుపుతున్నది. పేదలు, నిరుపేదలతో ఏర్పాటయ్యే ప్రజా సంస్థలను ప్రోత్సహించడం, బలపరచడం ద్వారా పేదరికాన్ని తొలగించాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ నేపథ్యంలో చాలాకాలంగా తమ కార్యక్రమాలకు ఎంతో తోడ్పాటు అందిస్తున్న ఏపిమాస్ సేవలను సెర్ప్ పరిగణనలోకి తీసుకున్నది. సెర్ప్‌కు సంబంధించిన వివిధ ప్రాజెక్టుల సిబ్బంది, సి.సి.లు, ఏపిఎంల వంటి వారికి సామర్థ్యం పెంపుదల కార్యక్రమాల నిర్వహణలో ఏపిమాస్ సెర్ప్‌కు సహకరిస్తూ వస్తున్నది. ఇంతేకాక సిబిఓల నాణ్యత మదింపు కార్యక్రమాలను కూడా ఏపిమాస్ నిర్వహిస్తున్నది. ఎర్ప్ – ఏపిమాస్ భాగస్వామ్యం ఫలితంగా ఎస్.హెచ్.జి. సమాఖ్యలు, ఇతర ప్రజాసంఘాలు సభ్యుల యాజమాన్యంతో, సభ్యులే నిర్వహించుకునే సంస్థలుగా అభివృద్ధి చెంది, చిన్న తరహా ఆర్థిక సహాయం, జీవనోపాధుల పెంపుదల సేవలను అందించడానికి అనువైనవిగా రూపొందుతాయి. జిల్లా సమాఖ్యలు పేద ప్రజలకు సంబంధించిన పటిష్ట సంస్థలుగా రూపుదిద్దుకుంటాయి. జిల్లాలలో జీవనోపాధుల పెంపుదలకు తగిన సేవలు అందించే విధంగా టి.టి.డి.సి. / డి.ఎల్.ఆర్.సి.ల కార్యకలాపాలు అనుసంధానమవుతాయి. భాగస్వామ్యం గడువు ముగిసే నాటికి అందరు నిరుపేదలు, పేదలు ఎస్.హెచ్.జి.ల పరిధిలోకి వస్తారు. సమర్థంగా పని చేసే తమ ఎస్.హెచ్.జి.ల ద్వారా అవసరమైన సేవలను పొందగలుగుతారు. ■

నిన్ను పదేపదే వేధించే వారివల్ల నీ ఆత్మబలం పెరుగుతున్నట్టు , వారి బలం క్షీణిస్తున్నట్టు

# స్వయం సహాయ రంగం బలోపేతానికి జర్మనీ 'సహకారం'

## ఏపిమాస్ ఆధ్వర్యంలో విధాన ప్రతినిధి వర్గం అధ్యయనం

– జె.వి. క్రిష్ణమూర్తి

స్వయం సహాయ రంగం సర్వవిధాల పటిష్టం కావడానికి నిజమైన స్వయంశక్తితో, సుస్థిరంగా రూపొంద డానికి ఐదేళ్ళుగా తన వంతు సేవలందిస్తున్న ఏపిమాస్ ఈ లక్ష్యం సిద్ధించాలంటే బలోపేతమైన సమాఖ్యలు; స్వయం నియంత్రణ, స్వయం పర్యవేక్షణ విధానాలు అవసరమని



భావిస్తున్నది. ఈ వ్యవస్థ భాగస్వాములందరూ ఈ మౌలిక అంశాలను గుర్తించేలా కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా ప్రజలే ఏరికోరి ఎలాంటి ఒడిదుడుకులకు ఆస్కారం లేకుండా, ఎంతో పకడ్బందీగా నిర్వహించుకుంటున్న జర్మనీ దేశపు సహకార వ్యవస్థను అధ్యయనం చేసి, అక్కడి ఉత్తమ పద్ధతులను మన దేశంలో అమలులోకి తెచ్చే సాధ్యాసాధ్యాలపై పరిశీలన జరపాలని నిర్ణయించు కున్నది. సహకార, స్వయం సహాయ రంగ విధానాలను రూపొందించే ప్రభుత్వ ప్రతినిధులు, వాటి అమలుకు దోహదం చేసే నాబార్డ్, ఎస్ఎల్బిసి వంటి సంస్థల ప్రతినిధులకు కూడా ఈ 'విధాన ప్రతినిధి వర్గం' (పాలసీ డెలిగేషన్) లో చోటు కల్పించాలని ఏపిమాస్ భావించింది.

**డిసెంబర్ 2006**

ఇందుకు అనుగుణంగా ఆరుగురు సభ్యులతో కూడిన ప్రతినిధి వర్గం 2006 నవంబర్ 12–19 తేదీల మధ్య జర్మనీలో పర్యటించి, అక్కడి సహకార రంగ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.

ఏపిమాస్ ఛైర్మన్ డాక్టర్ కోటయ్య, ఏపిమాస్ డైరక్టర్ శ్రీ కె.మాధవరావు, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కె.రాజు, సంస్థాపరమైన ఆర్థిక సహాయశాఖ కార్యదర్శి శ్రీ ఎ. గిరిధర్ ఏపిమాస్ సిఇఓ శ్రీ సి.ఎస్.రెడ్డి, ఏపిమాస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ (కెపాసిటీ బిల్డింగ్) శ్రీ బి.ఆంజనేయులు ఈ ప్రతినిధి వర్గంలో వున్నారు. జర్మనీకి చెందిన అంతర్జాతీయ సామర్థ్య నిర్మాణ సంస్థ 'ఇన్వెంట్', ఏపిమాస్ సంయుక్తంగా ఈ విధాన ప్రతినిధి వర్గ పర్యటనను నిర్వహించాయి. ఆ పర్యటన వివరాలను శ్రీ సి.ఎస్.రెడ్డి తెలియచేశారు.

ఈ ప్రతినిధి వర్గం జర్మనీ సహకార వ్యవస్థ స్వరూపాన్ని, పనితీరును కూలంకషంగా అధ్యయనం చేసింది. జర్మనీలో 1864లోనే సహకార బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటై ఎంతో పకడ్బందీగా సాగుతున్నది. ఆ దేశ ప్రజలు తమకు తాము సహకరించుకోవాలన్న ఆకాంక్షతో తమంత తాముగా సహకార వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు.

బ్యాంకింగ్ కార్యకలాపాలతో పాటు స్వయం నిర్వహణ, స్వయం పర్యవేక్షణ, స్వయం శిక్షణ, సొంతంగా ఆడిటింగ్ మొదలైనవి జర్మనీ సహకార వ్యవస్థ ఇంత పటిష్టంగా వుండడానికి మూలం. దీనితోపాటు వ్యవస్థలో ఏ స్థాయిలోనైనా ఎదురయ్యే విపత్తులను అధిగ మించడానికి స్వయంగా 'సంరక్షణ' నిధిని నిర్వహిస్తుండడం

మరో ప్రత్యేకత. ప్రభుత్వ జోక్యం లేకుండా పూర్తి స్వతంత్రంగా పని చేస్తుండడం, అనేక అంచెలుగా వికేంద్రీ కరణ వుండడం, పూర్తిగా చట్టబద్ధత కలిగివుండడం కూడా జర్మనీ సహకార వ్యవస్థ పటిష్టతకు దోహదం చేసే మరికొన్ని అంశాలు.

ఏపిమాస్ ఆధ్వర్యంలో జర్మనీకి వెళ్ళిన 'విధాన ప్రతినిధి వర్గం' జర్మన్ కోపరేటివ్ అండ్ రైఫీసెన్ కన్ఫెడరేషన్ (డిజిఆర్‌వి)ను, అకాడమీ ఆఫ్ జర్మన్ కోపరేటివ్స్ (శిక్షణ కేంద్రం–ఎడిజి)ని, రోస్రత్‌లోని రీజియనల్ ట్రైనింగ్ అకాడమీని, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ కోపరేటివ్ బ్యాంక్స్ (బివిఆర్)ను, ఖలోన్‌లోని రీజియనల్ ఆడిటింగ్ ఫెడరేషన్ (ఆర్‌డబ్ల్యుజివి) ని, రైఫీసెన్ హన్స్‌రక్ (జిఎంబిహెచ్) ను, వోక్స్ బ్యాంక్ రీన్–ఆర్–ఈఫెల్ ఇజిని, జర్మనీ బ్యాంకింగ్ రెగ్యులేటరీ అథారిటీ (బఫెన్)ని, జర్మన్ బ్యాంక్ ఫర్ డెవలప్‌మెంట్ (కెఎఫ్‌డబ్ల్యు)ని, జర్మన్ టెక్నికల్ కోపరేషన్ (జిటిజడ్)ను, కెపాసిటీ బిల్డింగ్ ఇంటర్నేషనల్ (ఇన్వెంట్) ను సందర్శించి సహకార వ్యవస్థలో అక్కడ అనుసరిస్తున్న పద్ధతులను, అమలు జరుపుతున్న పథకాలను, అందిస్తున్న సేవలను గురించి వివరంగా తెలుసుకున్నది.

మన దేశంలోని స్వయం సహాయ వ్యవస్థలో స్వయం నియంత్రణను, స్వయం పర్యవేక్షణను ప్రవేశపెట్టడానికి అనువైన నమూనాను రూపొందించడం, ప్రయోగాత్మకంగా అమలు జరపడం, మరింత మెరుగుపరిచే విషయంలో సాంకేతిక సహకారాన్ని గురించి డిజిఆర్‌వి, ఇన్వెంట్ ప్రతినిధులతో ఏపిమాస్ ఆధ్వర్యంలోని విధాన ప్రతినిధి వర్గం విస్తృతంగా చర్చలు జరిపింది.

స్వయంసహాయ సంఘాల వ్యవస్థ మనం రూపొందించుకున్నదే అయినప్పటికీ జర్మనీలో 150 ఏళ్ళుగా విజయవంతంగా సాగుతున్న సహకార ఉద్యమ అనుభవాలు మన స్వయం సహాయ వ్యవస్థ బలోపేతం కావడానికి ఎంతైనా దోహదం చేస్తాయి. ముందుగా ఆంధ్రప్రదేశ్‌లో వీటి అమలు జరగాలన్నది ఏపిమాస్ అభిమతం.

ఈ చర్చలలో భాగంగా ఏపిమాస్ భవిష్యత్ వ్యూహాన్ని గురించి కూడా సమీక్షించినపుడు, ఏపిమాస్ స్వయంగా "ఎస్‌హెచ్‌జి సమాఖ్యల సంఘం" గా మారి స్వయం నియంత్రణ, స్వయం పర్యవేక్షణ వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించవచ్చు గదా అని ఒక సూచన వచ్చింది. శిక్షణ, ఆడిటింగ్, సంరక్షణ నిధి గురించి దృష్టి కేంద్రీకరించే ఎస్‌హెచ్‌జి సమాఖ్యల లేదా మ్యాక్స్‌ల సంఘానికి సాంకేతిక సహకారం అందించే సంస్థగా ఏపిమాస్ వ్యవహరించాలన్నది మరొక ప్రతిపాదన.

జర్మనీలోని సహకార వ్యవస్థను అధ్యయనం చేసి, స్వదేశానికి తిరిగివచ్చిన విధాన ప్రతినిధి వర్గం అక్కడి సహకార వ్యవస్థ తీరుతెన్నుల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎస్ఎల్‌బిసి కి, నాబార్డుకు వివరించి, జర్మనీ సహకార వ్యవస్థ పటిష్టతకు దోహదం చేస్తున్న సంరక్షణ నిధి, శిక్షణ అకాడమీలు, ఆడిటింగ్ ఫెడరేషన్లను ఇక్కడ కూడా ఏర్పాటు చేయడం అత్యావశ్యకమనే విషయాన్ని నొక్కి చెబుతుంది. సెర్ప్, నాబార్డ్, ఎస్ఎల్‌బిసి సహకారంతో ప్రయోగాత్మకంగా ఒక జిల్లాలో ఎస్‌హెచ్‌జిలు, ఎస్‌హెచ్‌జి సమాఖ్యలకు స్వయం పర్యవేక్షణ విధానాన్ని అమలు జరపడం కోసం సమగ్ర వ్యూహాన్ని, కార్యాచరణ ప్రణాళికను రూపొందించే కృషిని సమన్వయ పరుస్తుంది. ఈ వ్యూహాన్ని కార్యాచరణ ప్రణాళికను గురించి ప్రధాన భాగస్వాములందరితో పాటు ముఖ్యమంత్రిగారికి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారికి కూడా వివరించడం జరుగుతుంది.

మన దేశంలో ఎస్‌హెచ్‌జిలకు స్వయం నియంత్రణ విధానాన్ని అమలు జరపడానికి అవసరమైన సాంకేతిక సహకారం అందించడానికి డిజిఆర్‌వి, ఇన్వెంట్ సుముఖంగా వున్నాయి. ఈ స్వయం నియంత్రణ నమూనాను రూపొందించడం, ప్రయోగాత్మకంగా అమలు జరపడం, మరింత విస్తరించడంలో ఈ సంస్థల సహకారాన్ని తీసుకోవచ్చు. ఈ మొత్తం ప్రక్రియను, ఈ విధానం అమలులో నేర్చుకున్న పాఠాలను సువివరంగా పొందుపరచి విస్తృతస్థాయిలో సమాచార విశ్లేషణకు, మరింతగా విస్తరణకు ఉపయోగించడం జరుగుతుంది. మన రాష్ట్రంలోని, మన దేశంలోని వివిధ సహకార శిక్షణా సంస్థలు కూడా జర్మనీ సహకార అకాడమీల సహకారాన్ని పొందవచ్చు. ■

**వెలుగులో వెలిగేవారు చీకటిలో కనుమరుగవుతారు, వ్యక్తిత్వపు వెలుగు వుంటే చీకటి వెలవెలపోతుంది**

# గ్రామీణ పేదల ఆత్మబంధువు స్మరజిత్ రే

**- జె.వి.క్రిష్ణమూర్తి**

**డిసెంబర్ 2006**

1967 ఐ.పి.ఎస్. బ్యాచ్‌కి చెందిన శ్రీ స్మరజిత్‌రే జన్మత: బెంగాలీయుడు. అయినా ఆంధ్రప్రదేశ్‌ను ఆయన తన ప్రధాన కార్యక్షేత్రంగా చేసుకున్నారు. అధికార బాధ్యతల రీత్యా కొద్దికాలంపాటు ఢిల్లీలో పని చేసినా, ఆయన ఆంధ్ర ప్రదేశ్‌కు అంకితమైపోయారు. పేదరిక నిర్మూలన ఆయన ప్రధాన లక్ష్యం. అందుకే ఇతరులకు ఎంతో ఆకర్షణగా కనిపించే శాఖలన్నింటిని కాదని గ్రామీణాభివృద్ధి, గ్రామీణ పేదరిక నిర్మూలనకు సంబంధించిన శాఖలను ఆయన ఎంచుకునేవారు. శాఖ మార్చవలసి వచ్చినా పట్టుపట్టి గ్రామీణ రంగంతో సంబంధం వుండే శాఖలలోనే కొనసాగేవారు. అదీ గ్రామీణుల పట్ల ఆయన ఆత్మీయత, పేదల పట్ల ఆయన అంకితభావం! ఏరికోరి గ్రామీణులతో, పేదప్రజలతో మమేకమై, నిస్వార్థంగా నిర్విరామసేవలు అందించడం ఆయన ప్రత్యేకత. ఐపిఎస్ హోదాతో ఎన్నో ఉన్నత పదవులు నిర్వహించినా, ఆ అధికారదర్పం, అహంకారం, ఛీత్కార ఫూత్కారాలు మచ్చుకైనా లేని మధురమూర్తి.

ఈనాడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి, గ్రామ గ్రామాన్ని, వాడవాడను చైతన్యపూరితం చేస్తున్న స్వయం సహాయ మహిళా మహోద్యమ రూపశిల్పి ఆయన. పొదుపులతో, అప్పులతో, గ్రామీణ పేదరికాన్ని ఏకొద్దిమేరకైనా తొలగించాలని, సామాజిక చైతన్యంతో, సాధికారతతో మహిళ ముందడుగు వేయాలని ఆయన చిత్తశుద్ధితో సాగించిన కృషి ఫలితం ఈనాడు ఆంధ్రప్రదేశ్‌కే గర్వకారణంగా నిలుస్తున్నది. నేడు ప్రపంచమంతటా విస్తరిస్తున్న సూక్ష్మ రుణం, సూక్ష్మ ఆర్థికసహాయ ప్రక్రియను 20 ఏళ్ళ క్రితమే మన రాష్ట్రంలో ప్రారంభించిన దూరదృష్టి ఆయనది.

మధ్యలోనే బడి మానివేస్తున్న బాలల కోసం బ్రిడ్జి స్కూల్స్ (అనుసంధాన పాఠశాలలు), హాస్టళ్ళు నిర్వహించి గ్రామీణ అక్షరాస్యతను పెంపొందించడానికి ఆయన చేసిన కృషి మరువలేనిది. చదువుకోవలసిన వయసులో బాలకార్మికులుగా

# స్ఫూర్తి ప్రదాత స్మరజిత్ : రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఘన నివాళి

శ్రీ స్మరజిత్ రే వ్యక్తిత్వం నుంచి, వృత్తిరీత్యా ఆయన చేపట్టిన కార్యకలాపాల నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని రిజర్వ్ బ్యాంకి గవర్నర్ డా. వై.వి.రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శ్రీ స్మరజిత్ రేకి స్మృత్యంజలి సూచకంగా, 2006 డిసెంబర్ 16న హైదరాబాద్‌లోని ఏపిమాస్ నిర్వహణలో డా. వై.వి.రెడ్డి 'స్మరజిత్ రే ప్రథమ స్మారక ప్రసంగం' చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల తమ సన్నిహిత మైత్రిని ఆయన ఈసందర్భంగా గుర్తు చేసు కున్నారు. స్మరజిత్ రే ఎంతో అంకితభావంతో, నిస్వార్థంగా పేదలకు సేవ చేసిన వ్యక్తి అని డాక్టర్ రెడ్డి కొనియాడారు. స్మరజిత్ రే భార్య శ్రీమతి నందితారే కూడా తనకు తెలుసు నని,ఈ దంపతులు అణగారినవర్గాల అభ్యున్నతికి, ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి చేశారని ఆయన ప్రశంసించారు.

శ్రీ స్మరజిత్ రే సాధించిన విజయాలలో ముఖ్యమైన వాటిని గురించి ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మహిళా స్వయంసహాయ సంఘాల ఏర్పాటులో ఆయన చిరస్మరణీయ మైన కృషి చేశారని, ఆ కృషి ఫలితంగానే ఇక్కడ అది ఒక గొప్ప ప్రజా ఉద్యమంగా రూపుదాల్చిందని డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో దుర్భిక్ష ప్రాంతాల సహాయ కార్యక్రమాలకు ఆయన కొత్త రూపు కల్పించారని, గ్రామీణ ప్రాంతాలలో మధ్యలోనే బడి మానివేసే పిల్లలకోసం

(మిగతా వ పేజీలో)

**అవకాశాలు , అదృష్టమూ సూర్యోదయం లాంటివి ; సమయానికి మేలుకోకపోతే అందకుండా పోతాయి**

వెట్టిచాకిరీ చేస్తూ బడికి దూరమైన బాలలను, చదువు మధ్య లోనే మాని పనులకు పోతున్న బాలలను బడికి రప్పించ డానికి “మళ్ళీ బడి” పథకాన్ని ప్రారంభించి, ఈ కార్య క్రమంలో ప్రధాన భాగస్వామిగా నిలిచిన ‘ఎం.వి. ఫౌండేషన్’కు ప్రభుత్వ తోడ్పాటును అందించి 3,70,000 మంది బాలలను పని నుంచి విముక్తి చేసి, పాఠశాలల్లో చేర్పించడానికి ఆయనే మూలం.

నేలను, నీటిని; చెట్టూ చేమను; మొత్తం పర్యావరణాన్ని పరిరక్షిస్తూ; గ్రామ పునర్వికాసానికి, రైతు సంక్షేమానికి పాడిపశువుల ఆకలి, దప్పికలు తీర్చడానికి దోహదం చేసే బహుళ ప్రయోజన దాయక వాటర్‌షెడ్ పథకం రూపకల్పన ప్రధాన సూత్రధారి కూడా ఆయనే. సాగుకు యోగ్యం కాని నిరర్థక భూములను అతి స్వల్పమైన ఖర్చుతో అభివృద్ధి పరచడం, నీటి నిల్వ పెంచడం, భూమికోతను నివారించడం మొదలైన అనేక ప్రయోజనాలతో కూడినదే వాటర్‌షెడ్ పథకం. ఇప్పుడు ఈ పథకాన్ని పది, పన్నెండు దేశాలకు పైగా అనుసరిస్తున్నాయంటే ఆ పథకం విశిష్టత ఏమిటో స్మరజిత్‌రే ఆలోచనలోని పదునేమిటో అర్థమవుతుంది. మొత్తం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా మొట్టమొదటిగా మన రాష్ట్రంలో ‘పర్యావరణ పరిశోధన, శిక్షణా సంస్థ’ ఏర్పాటు కూడా ఆయన ప్రేరణ ఫలితమే. ఆర్థిక స్తోమతకు, సామాజిక సమానస్థాయికి నోచుకోని దళితుల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారు. స్వయం నియంత్రణలో పని చేసే దళిత సామాజిక సంస్థల అభివృద్ధికి ఆయన చేయూతనిచ్చేవారు.

ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామీణ వికాసానికి, పేదరిక నిర్మూలనకు ఆయన చేసిన సేవలు ఎన్నో వున్నాయి. ఇవన్నీ అటుంచి, గ్రామాలను అభివృద్ధి చేయాలంటే కేవలం ప్రభుత్వం వల్లనే సాధ్యమయ్యే పనికాదని, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అవసరమని ఆయన దృఢంగా విశ్వసించేవారు. అందుకే ఆయన తన సలహాలతో, సహకారంతో, అనుభవంతో కూడిన మార్గదర్శకత్వంతో ఎన్నెన్నో స్వచ్ఛంద సంస్థలకు తోడ్పాటు అందించారు. వెన్నుతట్టి ముందుకు నడిపించారు. అందుకే స్వచ్ఛంద సంస్థలకు ఆయన ఆత్మీయ మిత్రుడు. ఏపిమాస్ ఏర్పాటులో, ఆ సంస్థ ఐదేళ్ళ ప్రస్థానంలో స్మరజిత్ రే పాత్ర గణనీయంగా వుంది.

పదవిలో ఉన్నప్పుడు అధికార హోదాలోనూ, పదవీ విరమణ అనంతరం వ్యక్తిగతంగానూ మరణపర్యంతం ఆయన ఏపిమాస్ బోర్డు సభ్యుడుగా వుండేవారు. ఆయనే కాదు ఆయనతో పాటు సామాజిక సేవకు అంకితమైన ఆయన భార్య శ్రీమతి నందితారే కూడా ఏపిమాస్ బోర్డు సభ్యురాలు, ఇప్పుడు వైస్‌ఛైర్మన్ కూడా. నందితా రే కూడా ఉన్నత విద్యావంతురాలు. ఆమె ఛార్టర్డ్ ఎకౌంటెంట్. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. స్మరజిత్ రే కేంద్ర ప్రభుత్వంలోనూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోనూ అనేక ఉన్నత పదవులు నిర్వహించి, రాష్ట్ర పంచాయతీరాజ్ – గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పదవీ విరమణ చేశారు. శ్రీ రే 2005 అక్టోబర్ 31న కన్నుమూశారు. ఏపిమాస్ ఒక్కటే కాదు, అటు అధికార ప్రతినిధిగా కాని, ఇటు వ్యక్తిగతంగా కాని ఆయన సహకారాన్ని పొందిన స్వచ్ఛంద సంస్థలు మరెన్నో వున్నాయి. పదవీ విరమణ అనంతరం ‘వాసన్’ సంస్థ పాలకవర్గం సభ్యుడుగా, ఎం.వి.ఫౌండేషన్ కార్యక్రమ సలహా సంఘం సభ్యుడుగా ఆయన పని చేశారు.




“ స్మరజిత్ స్మరణ్ ” పుస్తకావిష్కరణ

పేదల సంక్షేమానికి కార్యక్రమాలను, పథకాలను రూపొందించడం, అలు జరపడమే కాదు వారి సమస్యలను స్వయంగా తెలుసుకోవడంలో ఆయన ఎంతో ఆసక్తి చూపేవారు. ఎలాంటి భేషజాలు లేకుండా వారిలో ఒకడుగా కలసిమెలసి వారి సమస్యలను శ్రద్ధగా వినేవారు. సలహాలు ఇచ్చేవారు. అసలు ఎవరు ఏది చెప్పినా ఓపిగ్గా, శ్రద్ధగా వినడమనేది ఆయన జీవలక్షణం. ఎవరితో కూడా ఆయన ఏనాడూ కటువుగా మాట్లాడిన సందర్భం తామెరుగమని

# స్ఫూర్తి ప్రదాత స్మరజిత్ : రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఘన నివాళి

( వ పేజీ తరువాయి)

రూపొందించిన 'మళ్ళీ బడికి' (బ్యాక్ టు స్కూల్) కార్య క్రమానికి ఆయన విశిష్ట సేవలు అందించారని, సమగ్ర సాగునీటి యాజమాన్యానికి సంబంధించి ఆయన ఎంతో ఉపయుక్తమైన పత్రాన్ని రూపొందించారని, ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులయ్యే వారి పునరావాసానికి కూడా ఆయన ఎంతో కృషి చేశారని, బహుశా రాష్ట్రాల స్థాయిలోనే మొట్ట మొదటిగా ఆంధ్రప్రదేశ్‌లో 'పర్యావరణ పరిశోధన, శిక్షణా సంస్థ' ఏర్పాటుకు ఆయన ఎంతో తోడ్పడ్డారని శ్రీ స్మరజిత్ రే విశిష్ట సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.

ఈవిధంగా విభిన్న రంగాలలో స్మరజిత్ రే చేస్తున్న సేవలను, విజయాలను తాను మనసులోనే అభినందిస్తుండే వాడినని, అయితే ఇటీవల (2005 మార్చిలో) ఒక కార్య క్రమంలో పాల్గొనడానికి స్మరజిత్ రే ముంబాయి రాగా, ఆయనతో రోజంతా గడిపే అవకాశం తనకు వచ్చిందని, ఆ సమయంలో మైక్రోఫైనాన్స్‌కు సంబంధించి, ఆయన ఎంతో అంకితభావంతో చేస్తున్న కృషిని గురించి తెలుసుకొని తాను ముగ్ధుడినయ్యానని రిజర్వ్ బ్యాంకి గవర్నర్ పేర్కొన్నారు. తాము ఈవిధంగా స్మరజిత్ రే ప్రథమ స్మారకోపన్యాసం చేయడం ఆయన నుంచి తాము పొందిన ప్రేరణకు కృతజ్ఞతలు తెలియజేసుకునే మార్గంగా తాను భావిస్తున్నానని డాక్టర్ రెడ్డి స్మరజిత్ రే కు స్మృత్యంజలి ఘటించారు.

ఏపిమాస్ ఛైర్మన్ డాక్టర్ పి.కోటయ్య, సి.ఇ.ఓ. శ్రీ సి.ఎస్.రెడ్డి, శ్రీమతి నందితారే, స్మరజిత్ రే ఉన్నత వ్యక్తిత్వాన్ని గురించి, ఆయన విశిష్ట సేవల గురించి, గ్రామీణ బ్యాంకింగ్ రంగ సమస్యల గురించి క్లుప్తంగా మాట్లాడారు.

ఈసందర్భంగా స్మరజిత్ రే తో కలసి పని చేసినవారు, ఆయన సన్నిహితులు, ప్రముఖులు వెలిబుచ్చిన జ్ఞాపకాలతో కూడిన 'స్మరజిత్ రే స్మరణ్' అనే పుస్తకాన్ని ఏపిమాస్ ప్రచురించింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ డాక్టర్ వై.వి. రెడ్డి ఇదే వేదికపై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ■

---

ఆయనతో కలసి పని చేసినవారు చెబుతారు. ఆచరణ యోగ్యమైనా కాకున్నా ఎదుటివారు చెప్పిది వినడం, తన అభిప్రాయాలను సౌమ్యంగా చెప్పడం ఆయన స్వభావం. సౌమ్యుడే అయినప్పటికి తాను నమ్మిన సిద్ధాంతాన్ని రాజీ లేకుండా పాటించే ధీరుడు ఆయన. తన దగ్గర పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో పని చేస్తున్న ఒక అధికారిని బదిలీ చేసినపుడు అప్పటి ప్రభుత్వానికి తన తీవ్ర నిరసనను తెలియచేయడానికి వెనుకాడని సాహసి ఆయన.

ఆయన వ్యక్తిత్వంలోని మరొక విశేషం ఆయన తాత్విక చింతన. ఆయన గొప్ప ఆశావాది; సమస్యలను ప్రతిబంధకాలుగా కాకుండా పురోగమనానికి అవకాశాలుగా ఆయన భావించేవారు. ప్రసిద్ధ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి తత్వచింతన పట్ల ఆయన ఆసక్తి చూపేవారు. ఆ సంస్థకు చెందిన 'ఋషీవ్యాలీ' పాఠశాలలో తన కుమారుడు చదువుతున్నప్పటినుంచి ఆ ఆసక్తి అలా పెరిగి ఆయన జిడ్డు కృష్ణమూర్తి ట్రస్ట్‌కు దాదాపు ఐదేళ్ళపాటు ఛైర్మన్‌గా పని చేసేదాకా వెళ్ళింది.

'కన్ఫెడరేషన్ ఆఫ్ వలంటరీ అసోసియేషన్స్ (కోవా) ఛైర్మన్ డా. విఠల్‌రాజన్ మాటలలో చెప్పాలంటే "ఆయన అరుదైనవారిలో అతి అరుదైన వ్యక్తి. భారత ప్రజల నిజమైన సేవకుడు. పేదల ఆవేదనలను, ఆలోచనలను, ప్రాధాన్యాలను దైవసమానమైన ఓర్పుతో విని తన దేశభక్తిని చాటిన నిజమైన దేశభక్తుడు".

ఎవరికైనా ఇంతకుమించిన ప్రశంస ఏముంటుంది? ఏ అవార్డులు, రివార్డులు ఇంతటి సహోదర ప్రేమను, అభిమానాన్ని అందించగలుగుతాయి? తన సేవల ద్వారా లక్షలాదిమంది పేదలు గౌరవప్రదంగా జీవించడానికి దోహదం చేసిన స్మరజిత్‌రే అందుకే ఎందరెందరికో చిరస్మరణీయుడు. ■

**పుట్టిన రోజు గొప్పదే , కాని ఎందుకు పుట్టామో తెలుసుకోగలిగితే ఆరోజు అంతకంటె గొప్పది**

# పేదల కుటుంబాల్లో 'సమాఖ్య' వెలుగులు

**అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని మహిళా సమాఖ్యలు ఏపిమాస్ మార్గదర్శకత్వంలో చేపడుతోన్న కార్యక్రమాలు సమాఖ్యలను, సంఘాలను తీర్చిదిద్దుకుంటున్న తీరు పలువురి మన్ననలు చూరగొంటున్నది. వివిధ ప్రచార, ప్రసార సాధనాలలో ఈ సమాఖ్యలు విజయగాథలు వెలువడుతున్నాయి. ఆంధ్రభూమి పత్రిక 'ప్రియదర్శిని' శీర్షికలో ప్రచురితమైన అలాంటి ఒక వ్యాసమే యిది.**

**ఆగస్టు 2007**

**పూ**ట గడవని పేదరికం... రేయింబవళ్ళు కష్టించినా దక్కని ఫలితం... పోషకాహార లోపంతో శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా కృంగిపోతున్న పేద కుటుంబాల్లో మహిళా సమాఖ్యలు వెలుగు నింపుతున్నాయి. సమాఖ్యలు అందించిన తోడ్పాటుతో ఆహారభద్రత పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ఆరుమాసాల కాలానికి కుటుంబానికి అవసరమైన బియ్యం కొనుగోలు చేయడం వల్ల 30 లక్షల రూపాయల ఆదాయాన్ని గడించి ఆహార భద్రత పథకం అమలులో దేశంలోనే అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణ మహిళా సమాఖ్యలు అగ్రస్థానంలో నిలిచాయి. మిగతా సమాఖ్యలకు ఆదర్శంగానూ మెలుగుతున్నాయి. కేవలం పొదుపు, రుణాలు పొందడానికే పరిమితమైన స్వశక్తి సంఘాలు ఏడాది కాలంలోనే సమాఖ్యల ఏర్పాటుతో ఆర్థిక పరిపుష్టితో పాటు సామాజిక సమస్యలపై సంఘటితమై ముందుకు సాగుతున్నాయి. రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు ముందుకు రావడం పాలకవర్గం తమ వంతు సహకారం అందించడంతో గుంతకల్లు పట్టణ స్త్రీ శక్తి మహిళా సమాఖ్య రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది. వార్డు, పట్టణసమాఖ్యల ఏర్పాటుకు ఏడాదికాలంలో ఎపియుఎస్‌పి, ఏపిమాస్‌లు చేపట్టిన కార్యక్రమాలు ఇలా ఉన్నాయి.

**సమాఖ్యల నిర్మాణం**

పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న 498 స్వశక్తి సంఘాల పనితీరును క్రమబద్ధీకరిస్తూ, సమాఖ్యల ఏర్పాటు, ఆవశ్యకతను వివరిస్తూ పట్టణంలోని అన్ని స్వశక్తి సంఘాలకు వార్డు స్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ఆయా మురికివాడల పరిధిలో కొత్తగా స్వశక్తి సంఘాలను ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలో స్వశక్తి సంఘాల సంఖ్య ఒక్కసారిగా 730కి పెరిగింది. మురికివాడల పరిధిలో సమాఖ్యల ఏర్పాటులో భాగంగా ఆ ప్రాంతంలోని పదుల సంఖ్యలోని స్వశక్తి సంఘాలను సమావేశపరచి సంఘం ఆవశ్యకత, కట్టుబాట్లు, సమాఖ్యల ఏర్పాటు, నిర్వహణ, ప్రతినిధుల ఎంపిక, పేదరిక నిర్మూలనలో స్వశక్తి సంఘాలు – సమాఖ్యల పాత్ర అనే అంశాలపై ఎక్కడి కక్కడ ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు.

ఈ దశలో సమాఖ్యల ఏర్పాటును పూర్తి చేయడంతోపాటు పుస్తక నిర్వహణ, సూక్ష్మ ఆర్థిక ప్రణాళిక (ఎంసిపి)లపైన నగర దీపకలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. సమాఖ్య ప్రతినిధులు, కార్య నిర్వాహకవర్గ సభ్యులకు వారి విధులు, బాధ్యతలపై సమగ్ర శిక్షణా తరగతులు నిర్వహించారు. పట్టణంలోని 730 స్వశక్తి సంఘాల పరిధిలోని 8438 మంది సభ్యుల అభిప్రాయాల కనుగుణంగా పట్టణంలోని 37 వార్డుల పరిధిలో 40 మహిళా సమాఖ్యలను ఏర్పాటు చేశారు. మురికివాడల పరిధిలో ఏర్పాటైన 40 సమాఖ్యల ప్రతినిధులు సమావేశంలో 'స్త్రీశక్తి పట్టణసమాఖ్య'గా రూపుదిద్దుకుంది.

**ఆహారభద్రత**

నిత్యం కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న స్వశక్తి సంఘాల సభ్యులకు పిఎఫ్ షాపు ద్వారా అందించే బియ్యం ఏమాత్రం సరిపోకపోవడంతో బయట మార్కెట్లో ఏ పూటకు ఆ పూట వారానికి ఒకసారి బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఈ పరిస్థితిని అధ్యయనం చేసిన సమాఖ్యలు

**అయినదానికి కానిదానికి అతిశయం చూపడం కాదు, అణకువగా మెలగడం ఆనందానికి మూలం**

ఆహారభద్రత పథకాన్ని నిర్వహించారు. పట్టణంలోని 40 మహిళా సమాఖ్యలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ పథకం ద్వారా 613 స్వశక్తి సంఘాలలోని 6200 క్వింటాళ్ళ బియ్యాన్ని సమాఖ్య సభ్యులు నేరుగా కొనుగోలు చేశారు. దీనికి ఎపియుఎస్‌పి 44.85 లక్షలు, బ్యాంకు అధికారులు 28.20 లక్షలు, సభ్యుల భాగస్వామ్యం మొత్తం 12.22 లక్షలు కలిపి బియ్యం కొనుగోలుకు పూనుకోవడంతో ఆహారభద్రత పథకం విజయవంతమైంది.

**జనశ్రీ బీమా యోజన**

స్త్రీశక్తి పట్టణ మహిళా సమాఖ్య నోడల్ ఏజెన్సీగా జనశ్రీ బీమా యోజన (మైక్రో ఇన్సూరెన్స్) పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. చాలామంది మహిళలకు బీమా అంటే తెలియదు. తెలిసినా ఎక్కువ ప్రీమియం చెల్లించే స్థోమత లేక మిన్నకుండిపోతున్నారు. ఇలాంటి తరుణంలో ఎల్ఐసి, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న జనశ్రీ బీమా యోజన పథకాన్ని పట్టణ సమాఖ్య స్వశక్తి సంఘ సభ్యుల ముంగిట్లోకి తెచ్చింది. సంవత్సరానికి ఒక్కొక్క సభ్యురాలు 90 రూపాయలు చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం సాంఘిక భద్రత నిధి నుండి వంద రూపాయలు ఎల్ఐసికి చెల్లిస్తుంది. మహిళా సమాఖ్యలోని సభ్యురాలు సహజ మరణం పొందితే 30 వేలు, ప్రమాద వశాత్తు మృతి చెందితే 75 వేల రూపాయలు, పాక్షిక అంగవైకల్యం కల్గితే 37,500, శాశ్వత అంగవైకల్యం పొందితే 75 వేలు, భర్త చనిపోతే పదివేల రూపాయలు జనశ్రీ బీమా యోజన కింద అందజేస్తారు.

అంతేగాక సభ్యుల కొడుకు, కూతుళ్ళు 8, 9, 10 ఇంటర్ చదువుతుంటే వారికి సంవత్సరానికి 1200 రూపాయలు స్కాలర్‌షిప్ మంజూరు చేస్తున్నారు. ప్రతి కుటుంబానికి ఇద్దరికి మాత్రమే స్కాలర్‌షిప్ వర్తిస్తుంది. ఇప్పటివరకు స్త్రీ శక్తి పట్టణ మహిళా సమాఖ్య 3363 మంది సభ్యులను జనశ్రీ బీమా యోజన పథకం కింద చేర్పించారు. వీరిలో ఒక్కొక్కరు అదనంగా పది రూపాయలు వసూలు చేసి ఆ మొత్తం 33,630 రూపాయలతో 'విపత్తు నిధి' ఏర్పాటు చేశారు. ఈ నిధి ద్వారా సభ్యురాలు గానీ, ఆమె భర్తగానీ మరణించినట్లయితే అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయంగా 2 వేల రూపాయలు అందజేస్తున్నారు.

**పారిశుద్ధ్యం**

సమాఖ్య సమావేశాల్లో పారిశుద్ధ్యంపై తీసుకున్న నిర్ణయం మూడు మురికివాడల పరిధిలోని 40 స్వశక్తి సంఘాలకు చెందిన 450 మంది సభ్యులు కలసికట్టుగా తమ వాడలను శుభ్రం చేసుకొని మిగిలిన సమాఖ్యలకు స్ఫూర్తిగా నిలిచారు.

**బ్యాంకుల సహకారం**

సమాఖ్యల ఏర్పాటుకు ముందు మందకొడిగా సాగిన బ్యాంకర్ల సహకారం తర్వాత వేగం పుంజుకుంది. దీనికి ప్రధాన కారణం సమాఖ్యలు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించడం వల్ల ఒక్కసారిగా రికవరీ 100 శాతం పెరిగింది. దీంతో 280 స్వశక్తి సంఘాలకు 1.64 కోట్లు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలు మంజూరు చేశారు.

**క్షేత్ర సందర్శన**

స్త్రీశక్తి పట్టణ మహిళా సమాఖ్య కార్యనిర్వాహక వర్గ సభ్యులు కార్యనిర్వాహకులు కావడం కోసం ఇలాంటి పద్ధతిని 16 సం.గా తిరుపతిలో శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సొసైటీ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూడటానికి ఎక్స్‌పోజర్ విజిట్ నిర్వహించారు. 40మంది కార్యనిర్వాహకవర్గ సభ్యులు రెండురోజుల పాటు ఏపిమాస్ చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించారు.

**సామాజిక స్పృహ**

పట్టణంలోని దిక్కుమొక్కులేని ఒక అంధురాలికి జీవనాధారం కోసం నెలకు 200 రూపాయలు చొప్పున సమాఖ్య సభ్యులు పెన్షన్ ఇస్తున్నారు. మానసిక వికలాంగుల పాఠశాల నిర్వాహకులు నిధులు కొరతతో ఇబ్బంది పడకుండా వారి ఆహారానికి సరిపడే బియ్యాన్ని అందించి ఆదుకున్నారు. నాలుగు కుటుంబాలు అంతర్గత కలహాలతో విడిపోతున్న సందర్భంలో వారికి కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబాలను నిలబెట్టారు. అంతేగాక పలు సామాజిక కార్యక్రమాల్లో పట్టణ మహిళా సమాఖ్య చురుగ్గా పాల్గొంటూ మహిళా చైతన్యానికే చేయూతనిస్తోంది. ■

**తప్పుచేస్తానేమోననే సంకోచం సృజనశీలతకు చేటుచేస్తుంది, ధైర్యంగా ముందడుగే దానికి మందు**

# సమాఖ్యలు బలపడితేనే స్వయంసహాయ ప్రగతి

## వెలుగునీడలను విశ్లేషించిన జాతీయ సమ్మేళనం

– జె.వి. క్రిష్ణమూర్తి

మహిళా సాధికారతకు బాటలు వేస్తూ, పేదరిక నిర్మూలనకు దోహదం చేస్తున్న స్వయంసహాయ ఉద్యమంలో ఒక కీలక ఘట్టం హైదరాబాదులో ఫిబ్రవరి 21–23 తేదీలలో ఆవిష్కృతమైంది. అది దేశంలోని వివిధ రాష్ట్రాల, వివిధ నమూనాల స్వయం సహాయ సమాఖ్యలను (ఫెడరేషన్స్) ఒకే వేదికపైకి చేర్చి సమస్యలను, సవాళ్ళను, అవకాశాలను, అడ్డంకులను, అనుభవాలను, లోటుపాట్లను చర్చించి, విశ్లేషించి, పరిష్కారమార్గాలను, ఆచరణాత్మక విధానాలను అన్వేషించే ఒక బృహత్ ప్రయత్నం.




భిన్నత్వంలో ఏకత్వాన్ని, అస్థిరత్వంలో సుస్థిరత్వాన్ని, సందేహాలకు సమాధానాన్ని సాధించడానికి ఉద్దేశించిన జాతీయ సమ్మేళనం. ఉద్యమ భాగస్వాములు, ప్రోత్సాహకులు, సాంకేతిక సహాయకులు, సహచరులు అయిన భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ (గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్), నాబార్డ్, ఏపిమాస్ సహ భాగస్వామిగా వున్న ఎన్.ఎన్.ఆర్.ఓ (నేషనల్ నెట్‌వర్క్ ఆఫ్ రిసోర్స్ ఆర్గనైజేషన్స్ – వనరుల సంస్థల జాతీయ వేదిక), స్వయంగా ఏపిమాస్ ఈ సమ్మేళనాన్ని సంయుక్తంగా నిర్వహించాయి.

**మార్చి 2008**

హైదరాబాద్‌లోని నిమ్స్‌మే (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్)లో 22–23 తేదీలలో వివిధ అంశాలపై జరిగిన సదస్సులు, అంతకు ముందు రోజు (21వ తేదీన) వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులకు ఆరుజిల్లాలలో నిర్వహించిన అవగాహన పర్యటన (ఎక్స్‌పోజర్ విజిట్), వివిధ ప్రాంతాలు, వివిధ నమూనాల సమాఖ్యల స్వరూప స్వభావాలు, పనితీరు, సాధక బాధకాల గురించి పరస్పర అవగాహనకు ఒక వేదికను కల్పించాయి. ఈవిధంగా దేశంలోని వివిధ సమాఖ్యల ప్రతినిధులు, ఒక వేదిక పైకి రావడం ఇదే ప్రథమం. ఆ ఖ్యాతి ఆంధ్రప్రదేశ్‌ది, ఏపిమాస్‌తో పాటు సంయుక్తంగా ఈ జాతీయ సమ్మేళనాన్ని నిర్వహించిన నిర్వాహకులది, సమ్మేళనానికి హాజరై తమ అనుభవాలను పంచుకొని, అవగాహనను పెంచుకున్న సమాఖ్యల ప్రతి నిధులు, ప్రోత్సాహక సంస్థలు, సాంకేతిక సహాయ సంస్థలు, మార్గదర్శక సంస్థలు, బ్యాంకులు, విద్యావిజ్ఞాన సంస్థల ప్రతినిధులు, మేధావులు, రిసోర్స్ పర్సన్ మొదలైన వారందరిది.

**ఎన్నో ప్రత్యేకతలు**

- ఈ సమ్మేళనం ఎన్నోవిధాలుగా ప్రత్యేకతను సంతరించుకున్నది.
- వివిధ నమూనాలకు చెందిన సమాఖ్యల ప్రతినిధులు పాల్గొనడం ఇంకొక ప్రత్యేకత
- రాష్ట్రానికి ఒకరో ఇద్దరోకాదు, మొత్తం ఏ నలభై యాభై మందో కాదు, ఏకంగా 500మందికి పైగా ఈ రంగానికి చెందిన ప్రతినిధులు పాల్గొనడం వేరొక ప్రత్యేకత.

- జాతీయస్థాయిలో యిలాంటి సదస్సు ఇదే మొదటిది కావడం ప్రథమ ప్రత్యేకత
- భారతదేశపు స్వయంసహాయ వైవిధ్యమంతా హైదరాబాద్‌కు తరలి వచ్చిందా అన్నట్టు, ఆంధ్రప్రదేశ్‌తో సహా 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొనడం రెండవ ప్రత్యేకత.
- ఏపిమాస్, ఎన్.ఎన్.ఆర్.ఓ. వంటి వనరుల సంస్థలతో పాటు స్వయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఇంకా ... నాబార్డ్, సెర్ప్ వంటి అగ్రశ్రేణి ప్రభుత్వ సంస్థల ప్రాతినిధ్యంతో సమ్మేళనం జరగడం మరో ప్రత్యేకత.
- సమాఖ్యలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రతినిధులు ఉమ్మడిగా, కొన్ని గ్రూపులుగా విడిపోయి చర్చించి, విశ్లేషించి, సమస్యల లోతులకు వెళ్ళి, వాస్తవిక పరిస్థితికి అద్దం పట్టడానికి,

ఇన్ని ప్రత్యేకతలు సంతరించుకున్న ఈ సమ్మేళనం ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి శ్రీ జి.చిన్నారెడ్డి జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభమైంది.

మంత్రి శ్రీ చిన్నారెడ్డిగారితో పాటు, కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధిశాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ అమర్‌సింగ్, రాష్ట్రగ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కె.రాజు, సెర్ప్ సిఇవో శ్రీ విజయకుమార్, నాబార్డ్ సిజిఎం శ్రీ ఆలూరి సాంబశివరావు, నిమ్స్‌మే డైరక్టర్ శ్రీ చుక్కా కొండయ్య, ఏపిమాస్ సిఇఓ శ్రీ సి.ఎస్.రెడ్డి, సఖిసమితికి చెందిన శ్రీమతి ఎవ్రాతిదేవి, కర్నూలు జిల్లా సమాఖ్య నాయకురాలు శ్రీమతి నాగార్జునమ్మ, అనంత మహాసమాఖ్య (అనంతపురం) నాయకురాలు శ్రీమతి నాగమణి వేదికపై ఆసీనులయ్యారు. వీరితోపాటు ఒక్కొక్క రాష్ట్రం నుంచి ఒక మహిళా ప్రతినిధిని వేదికపైన ఆసీనులను చేయడం విశేషం.

ఏపిమాస్ సిఇఓ శ్రీ సిఎస్ రెడ్డి స్వాగత ప్రసంగంతో సమ్మేళనం తొలిసదస్సు మొదలైంది. వివిధ రాష్ట్రాల నుంచి, వివిధ సమాఖ్యల నుంచి, వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుంచి హాజరైన ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ, ఇంతమంది ప్రతినిధులు ఒకచోట సమావేశమైనారు కాబట్టి పరస్పర అనుభవాలను పంచుకొని, వ్యవస్థ లోటుపాట్లను, అవకాశాలను, అందుతున్న సహాయ సహకారాలను, సమస్యలను చర్చించి, పరిష్కారాలను గురించి ఆచరణాత్మక విధానాల గురించి సూచనలు, సలహాలు, ప్రతిపాదనలు చేయాలని ప్రతినిధులందరికీ శ్రీ సిఎస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, స్వయంసహాయ ఉద్యమంలో మహిళలు ఒకప్పుడు కేవలం లబ్ధిదారులుగా వుండేవారని, ఇప్పుడు ఈ ఉద్యమ సూత్రధారులు, పాత్రధారులు వారేనని, ఈ ఉద్యమ ఫలితంగానే అటు కుటుంబంలోను, ఇటు సమాజంలోను వారికి తగిన గౌరవ ప్రతిపత్తులు లభిస్తున్నా యని అన్నారు. పేదరికాన్ని – దాని అన్ని కోణాలనుంచి చూడగలిగినపుడే పరిష్కారమార్గాలు గోచరిస్తాయని, ఆంధ్రప్రదేశ్‌లో మనం ఇదే చేస్తున్నామని అంటూ, సమ్మేళనం ఉద్దేశాలకు అనుగుణంగా, పేదరిక నిర్మూలనకు, మహిళా సాధికారతకు మరింతగా తోడ్పడే సాధనాలుగా, సుస్థిరంగా మనగలిగే సంస్థలుగా సమాఖ్యలను బలోపేతం చేయడానికి ఈ సమ్మేళనంలో చర్చలు జరగాలని కోరారు.

సెర్ప్ సిఇఓ శ్రీ విజయ్‌కుమార్ "స్వయం సహాయ సమాఖ్యలు – క్షేత్రస్థాయి నుంచి నేర్చుకున్న పాఠాలు, ఆంధ్రప్రదేశ్ అనుభవాలు" గురించి వివరిస్తూ సమాఖ్యలు మహిళల శక్తిని వందలరెట్లు పెంచుతాయని అన్నారు. మన రాష్ట్రంలో ఎస్‌హెచ్‌జిల ఆవిర్భావం, ప్రగతిని గురించి విశ్లేషిస్తూ ఈ ఉద్యమ సంఖ్యాబలం 1 నుంచి లక్షకు పెరగడానికి ఆరేళ్ళు పట్టిందని, ఆపై కేవలం ఎనిమిదేళ్ళలో అది 90 లక్షలకు చేరుకున్నదని వివరించారు. ఈ "సమ్మేళనం రూపశిల్పి" అంటూ శ్రీ సి.ఎస్.రెడ్డిని ఆయన కొనియాడారు.

శ్రీ కె. మాధవరావు సమ్మేళనం ముగింపు ప్రసంగం చేస్తూ, ఎస్‌హెచ్‌జిలకు బడ్జెట్ కేటాయింపులను 200 కోట్ల రూపాయలకు పెంచాలన్నారు. ఏఏ సమాఖ్యలు, ఎవరెవరికి సేవలందిస్తున్నాయి; ఏ ప్రయోజనాలను సమకూరుస్తున్నాయనే విషయమై తులనాత్మక విశ్లేషణ జరగాలన్నారు. ■

చెరగని చిరునవ్వే హృదయాలను గెలుచుకోగలిగే సాధనం , విజయ రహస్యం

# రకరకాల శిక్షణలు

























# 2020, 2021 కరోనా కల్లోలంలో బాధితులకు బాసటగా ఏపిమాస్ !





హైదరాబాద్‌లో సరుకుల పంపిణీలో పాల్గొన్న తెలంగాణా మునిసిపల్ పాలన శాఖ కమిషనర్, ఎండి డాక్టర్ సత్యనారాయణఇ




ధరణి ఎఫ్ పి ఓ, ధీశాలి ఎఫ్ పి సి సహాయ కార్యక్రమాలు



## 2021లో కూడా అదే తోడ్పాటు ...

- ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో 135 లక్షల విలువైన వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం ...
  750 మంది రైతులకు ఊరట ...
- 200 కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ ...
- 4000 మాస్కులు, 1200 శానిటైజర్లు, 250 పండ్ల సంచుల పంపిణీ ...








టమాట రైతుకు ఊరట .... జి 4 ప్రాజెక్ట్ చే రైతులకు పశువుల దాణా , ఎండు గడ్డి పంపిణీ





తిరుపతిలో , ఒంగోలులో సహాయం దృశ్యాలు

# అవార్డులు .... అవీ యివీ





ఏపిమాస్ ద్విదశ వార్షిక సారథికి ఢిల్లీలో ' లైవ్లీహుడ్స్ ఇండియా' సమ్మిట్ లో సన్మానం .

ఎం టమాట అధ్యక్షురాలు శ్రీమతి కృష్ణరాధకు శ్రీ సి ఎస్ రెడ్డి చేతులమీదుగా జర్మనీ అవార్డు బహూకరణ







ఏపిమాస్ నిర్వహణలోని నల్లమాడ వాటర్‌షెడ్ లకు రెండు అవార్డులు ... బీహార్ స్వయంసహాయ సమాఖ్యకు అవార్డు

## ఏపిమాస్ అనుబంధ సంస్థ 'సాధికారత ఫౌండేషన్' పాలకవర్గం











చైర్మన్ శ్రీ కె. మాధవరావు , వైస్ చైర్ పర్సన్ శ్రీమతి నందితా రే ... సభ్యులు : డాక్టర్ పి. కోటయ్య, , శ్రీ సి ఎస్ రెడ్డి , శ్రీమతి శ్రీమణి



' మహిళా సాధికారత ' పత్రిక దశాబ్ది ప్రత్యేక సంచిక ఆవిష్కరణ దృశ్యం

# వార్షికోత్సవ సంబరాలు ... ఆటవిడుపులు ...



పదేళ్ళనాటి ముచ్చట .... ' మహిళా వాణి ' సందర్భంగా ఏపిమాస్ సిబ్బంది గ్రూప్ ఫోటో




కేక్ కటింగ్






ఆహ్వానం



రెండేళ్ళక్రితం ముచ్చట యిది ....



మరో కేక్ కటింగ్



క్రిందటి ఏడాది మాస్కులతో జరిగిన వార్షికోత్సవం ముచ్చట యిది

# స్వయం నియంత్రణ స్ఫూర్తిని రగిల్చిన జాతీయ సదస్సు

– జె. వి .క్రిష్ణమూర్తి

**భ**విష్యత్తుపై కోటి ఆశలతో, మహోత్సాహంతో, శరవేగంతో విస్తరిస్తునన స్వయంసహాయ రంగం, తన పునాదులను పటిష్టం చేసుకుని నాణ్యతను సంతరించుకుని, స్వశక్తితో, స్వయం సమృద్ధిని సాధించడమే తన ధ్యేయంగా సేవలందిస్తున్న ఏపిమాస్ ; ఆ లక్ష్య సాధన కోసం జాతీయ స్థాయిలో చైతన్యాన్ని, అవగాహనను పెంపొందించడానికి సాగిస్తున్న కృషికి, మరోమారు హైదరాబాదు వేదికగా నిలిచింది. 2009 నవంబర్ 19–21 తేదీలలో దాదాపుగా భారతదేశంలోని స్వయం సహాయ రంగ ప్రధాన భాగస్వాములందరూ ఆంధ్రప్రదేశ్‌కు తరలివచ్చారు. తమ ఆలోచనలను, అనుభవాలను పంచుకున్నారు. స్వయం సహాయరంగం అన్నివిధాల తన కాళ్ళపై తాను నిలిచి, తన బాగోగులు తానే చూసుకుంటూ, మరింత ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవంతో ముందడుగు వేయవలసిన అవసరాన్ని గురించి చర్చించారు.

నవంబర్
2009

ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుగుతున్న ప్రయోగాత్మక పథకం అనుసరిస్తున్న విధానాలను, అమలుతీరును సమీక్షించారు. స్వయంగా ఆ గ్రామాలలో కొన్నిటిని సందర్శించి, సంతృప్తిని వెలిబుచ్చారు. స్వయం సహాయ రంగం సుస్థిరంగా, స్వావలంబనతో మనుగడ సాధించాలంటే, అన్ని రాష్ట్రాలలో ఈ ప్రయోగం చేపట్టడం అవసరమన్న అభిప్రాయానికి వచ్చారు.

ఈ నవ చైతన్యానికి వేదిక, "స్వయం సహాయ సంఘాలు, సమాఖ్యలలో స్వయం నియంత్రణ"పై డిజిఆర్‌వి – జర్మనీ, సెర్ప్, నాబార్డ్, ఆంధ్రబ్యాంక్, ఎఫ్ఎఫ్‌డబ్ల్యుబి ల సంయుక్త భాగస్వామ్యంలో ఏపిమాస్ 2009 నవంబర్ 19–21 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ సదస్సు (కార్యశాల) 16 రాష్ట్రాలకు చెందిన 350 మందికి పైగా స్వయం సహాయ సంఘాల, సమాఖ్యల, ప్రోత్సాహక సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

2008 ఫిబ్రవరి 21–23 తేదీలలో ఏపిమాస్ నిర్వాహక భాగస్వామ్యంలో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ మహాసభ 'స్వయం సహాయ రంగంలో సమాఖ్యల ఆవశ్యకత'పై జాతీయస్థాయిలో దృష్టి కేంద్రీకరింపజేయడానికి దోహదపడింది. ఆ సదస్సు కలిగించిన ప్రోత్సాహంతో, స్వయం సహాయ రంగానికి అత్యావశ్యకమైన స్వయం నియంత్రణపై జాతీయస్థాయిలో అభిప్రాయాలను కూడగట్టడానికి, ఏపిమాస్ ఇప్పుడు ఈ సదస్సును నిర్వహించింది.

నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి క్లస్టర్‌లోని స్వయం సహాయ సంఘాలు, సమాఖ్యలలో స్వయం నియంత్రణ ఉద్యమాన్ని జర్మనీకి చెందిన డిజిఆర్‌వి సంయుక్త భాగస్వామ్యంలో ప్రయోగాత్మకం గా నిర్వహిస్తూ, ఆ ప్రయోగం సత్ఫలితాలనిస్తుండడంతో, ఈ ఉద్యమ ఫలాలు దేశమంతటికి అందుబాటులోకి రావాలన్న ఆకాంక్ష ఈ సదస్సుకు మూలం.

**ప్రారంభ సదస్సు**

మూడురోజుల సదస్సు మొదటిరోజున, నవంబర్ 19న, జరిగిన ప్రారంభ సదస్సుకు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపిమాస్ వైస్ ఛైర్మన్ శ్రీమతి నందితా రే అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో, ఏపిమాస్ సిఇఓ శ్రీ సిఎస్ రెడ్డితో పాటు, డిజిఆర్‌వి – జర్మనీకి చెందిన డాక్టర్ ఉల్ఫ్‌గాంగ్ సలోమా, సిడిఎఫ్ ఛైర్మన్ శ్రీ రామిరెడ్డి, కేంద్ర ప్రణాళికా సంఘం మాజీ సభ్యులు శ్రీ యుగంధర్, నాబార్డ్ (ముంబై) సిజిఎం శ్రీ బి.బి.మొహంతి, కామారెడ్డి స్వయం నియంత్రణ ఉద్యమ సమన్వయ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి,

ఏపిమాస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి రామలక్ష్మి పాల్గొన్నారు.

**స్వయం నియంత్రణ ఆవశ్యకతను వివరించిన సిఎస్**

60 లక్షల స్వయం సహాయ సంఘాలు, లక్షకు పైగా సమాఖ్యలతో విస్తృత వ్యవస్థ కలిగిన స్వయం సహాయరంగం, 20 ఏళ్ళుగా దేశంలో ఈ ఉద్యమం సాగుతున్నప్పటికీ, ఇంకా తమ వ్యవహారాలను తాము నిర్వహించుకోలేక, ప్రోత్సాహక సంస్థలపైన, బయటి వ్యక్తులపైన ఆధారపడుతున్నదని, ఇది ఒక బలహీనత అని ఏపిమాస్ సిఇఓ శ్రీ సిఎస్ రెడ్డి తమ స్వాగతోపన్యాసంలో ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సంఘాలు సమాఖ్యలు బలంగా వున్నపుడే, పేదరిక నిర్మూలన, మహిళా సమాఖ్యలు బలంగా వున్నపుడే, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత వంటి మౌలిక సమస్యలపై ఉద్యమించగలుగుతాయని, ఆవిధంగా అవి బలపడాలంటే, స్వయం నియంత్రణ అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

**ఆర్థిక నిర్వహణతో మహిళలకు ఆత్మగౌరవం : స్పీకర్**

పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత వంటి కీలకాంశాలలో, ప్రభుత్వాల విధానపరమైన నిర్ణయాలను ఎంతగానో ప్రభావితం చేయడానికి దోహదపడే, ఈ విశిష్ట సదస్సులో పాల్గొనడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ముఖ్య అతిథి, స్పీకర్ శ్రీ కిరణ్ కుమార్‌రెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తన జిల్లాలో (చిత్తూరు జిల్లాలో) స్వయం సహాయ సంఘాలతో తన అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

ఒకనాడు (1990 ప్రాంతాలలో) రోజుకు 3 లక్షల లీటర్ల పాల సేకరణతో ఎంతో ఆదర్శంగా, ఆర్థికంగా పటిష్టంగా వుండిన చిత్తూరు సహకార పాలకేంద్రం (డెయిరీ), ఆ తర్వాత ప్రయివేటు డెయిరీల తాకిడికి గురైందని, లీటరుకు కేవలం 6-7 రూపాయలు యిస్తుండడంతో, పాల ఉత్పత్తిదారులు విలవిలలాడిపోయారని; తాను రాజకీయంగా ఎదిగిన తర్వాత, గత ఐదేళ్ళలో, జాతీయ పాడిపరిశ్రమాభి వృద్ధి సంస్థ ఆర్థిక తోడ్పాటుతో, ఆ సహకార పాలకేంద్రాన్ని పునరుద్ధరించి, క్రమేణా లీటరుకు 11-12 రూపాయల గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేశానని ఆయన వివరించారు.

లీటరుకు 4-5 రూపాయల అదనపు ఆదాయం వస్తుండడంతో ఇప్పుడు అక్కడి గ్రామీణ పేద మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల ఉత్పత్తి సాగిస్తున్నారని శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**ఇవే ప్రధానాంశాలు**

కామారెడ్డి స్వయంనియంత్రణ ఉద్యమ సమన్వయ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి స్వయం నియంత్రణ ప్రధానాంశాలైన పుస్తక నిర్వహణ, ఆడిటింగ్, ఎన్నికలు, వార్షిక సర్వసభ్య సమావేశాల నిర్వహణను గురించి, కామారెడ్డి క్లస్టర్‌లో వాటిని అమలు జరుగుతున్న తీరును గురించి వివరించారు.

**చక్కని ముందడుగు**

జర్మనీలో 150 ఏళ్ళుగా ఆదర్శప్రాయంగా సాగుతున్న సహకార వ్యవస్థ తీరును గురించి డిజిఆర్‌వి - జర్మనీకి చెందిన డాక్టర్ సలోమా తన ప్రసంగంలో వివరించారు.

■

**సదస్సులో పాల్గొన్న రాష్ట్రాలు - సంస్థలు**

**ఆంధ్రప్రదేశ్ :** ఏపిమాస్, సెర్ప్, మెప్మా, బేసిక్స్, నాబార్డ్, ఆర్‌బిఐ, లైఫ్, క్రాప్స్, బ్రెడ్స్, సిడిఎఫ్, రాస్, వరల్డ్ విజన్ ఇండియా, కేమెల్, చేతన, హెల్ప్ హైదరాబాద్, ఏఓఎఫ్‌జి, కాకతీయ యూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్శిటీ **కర్నాటక**: సంపర్క్, మైరాడ, ఐడిఎఫ్, జిఎంఓ, **తమిళనాడు:** వరదకట్టువం, హాండ్ ఇన్ హాండ్ , **బీహార్:** డబ్ల్యుడిసి, బిఆర్ఎల్‌పి, సిఆర్‌డిసిఎం, బేసిక్స్ **ఢిల్లీ** : జిటిజడ్, నాబార్డ్, సాధన్, **ఉత్తరప్రదేశ్ :** జిడిఎస్, మహారాష్ట్ర : నాబార్డ్, ప్రసాద్ చికిత్స, ఏఓఎఫ్‌జి, చైతన్య, **రాజస్థాన్ :** సిఎంఎఫ్, **ప్రదాన్:** గుజరాత్ ఐఎస్ఎండబ్ల్యూ, విడియో సేవ, **మధ్యప్రదేశ్ :** ఏకెఆర్ఎస్‌పి, డిపిఐపి, పిఎంఎస్ , చత్తీస్‌గఢ్ : డబ్ల్యుసిడి, ప్రదాన్ , **ఉత్తరాఖండ్:** ఆజీవిక **పశ్చిమ బెంగాల్** :స్పేడ్, రీచ్ ఇండియా , **జార్ఖండ్**: ప్రదాన్ : **ఒరిస్సా :** సివైఎస్‌డి, మిషన్ శక్తి.

# ఇతర రాష్ట్రాలలో ఏపిమాస్ కార్యక్రమాలు

– వి. సమత

ఏపిమాస్ తన సేవలను కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం చేయకుండా ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించాలనుకున్న నిర్ణయం మేరకు, ముందుగా స్వయం సహాయ ఉద్యమం అంతగా వృద్ధి చెందక, నాణ్యమైన సేవల ఆవశ్యకత ఎక్కువగా ఉన్న వెనుకబడిన రాష్ట్రాలపై దృష్టి సారించింది. జంషెడ్‌జీ టాటా ట్రస్ట్ సహకారంతో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో, ఒరిస్సా ప్రభుత్వ సంస్థ 'మిషన్ శక్తి' సహకారంతో ఒరిస్సా రాష్ట్రంలో, ఆగాఖాన్ రూరల్ సపోర్ట్ (ఇండియా) సహకారంతో గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో తన కార్యక్రమాలను ఏపిమాస్ ప్రారంభించింది. ఈ రాష్ట్రాలలో ఏపిమాస్ కార్యక్రమాలు వివిధ స్థాయిలలో, వివిధ దశలలో అమలవుతున్నాయి. ఆ విశేషాలను క్లుప్తంగా చూద్దాం.




**బీహార్‌లో...**

బీహార్‌లో ఏపిమాస్ కార్యక్రమాలు గత సంవత్సరం జూన్‌లో ప్రారంభమయ్యాయి. ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాబార్డ్, బేసిక్స్ – ది లైవ్లీ హుడ్ స్కూల్ వంటి రాష్ట్రీయ స్థాయి సంస్థలతో పాటు నిర్దేష్, ఐ.డి.ఎఫ్, జయప్రభ, పరివర్తన్ వికాస్ వంటి స్థానిక స్వచ్ఛంద సంస్థలతో కూడా ఏపిమాస్ ఒప్పందాలు చేసుకుని ఈ రాష్ట్రంలో కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రంలో స్వయం సహాయ ఉద్యమస్థితిపై ఒక అధ్యయన నివేదిక తయారుచేయడంతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉద్యమ భాగస్వాములతో జీవనోపాధుల కొరకు సంస్థల నిర్మాణం, బ్లాకుస్థాయి ఫెడరేషన్ల సంస్థాగత నిర్మాణం వంటి అంశాలపై వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించింది.

వివిధ స్వచ్ఛంద సంస్థలకు స్వయం సహాయ సంఘాలు వాటి ఫెడరేషన్లు, పుస్తక నిర్వహణ వంటి అంశాలపై శిక్షణలు, సహకారచట్టంపై అవగాహనా కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్‌లోని ఫెడరేషన్లకు సందర్శనలు వంటివి నిర్వహించింది. మన రాష్ట్ర కమ్యూనిటీ రిసోర్సు పర్సన్లు తయారుచేసుకోవడంపై దృష్టి సారించింది. ఫెడరేషన్ల నిర్మాణ ప్రక్రియపై అవగాహన కలిగించి గ్రామ క్లస్టర్, బ్లాకు ఫెడరేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నది. ముమ్ముందు వివిధ స్థాయిలలో శిక్షణా సహకారం అందించేందుకు వీలుగా ఒక రిసోర్స్ పూల్‌ని తయారుచేసేందుకు సమాయత్తమవుతోంది. ఏపిమాస్ రాష్ట్ర స్థాయిలో దిశానిర్దేశం కొరకు ఒక సలహామండలిని, అలాగే సామర్థ్యం పెంపుదల అవసరాలకు తగినట్లు శిక్షణలను, శిక్షణా సామాగ్రిని తయారుచేయడానికి ఒక వర్కింగ్ గ్రూపునీ ఏర్పాటుకు కృషి చేస్తున్నది.

**ఉత్తరప్రదేశ్‌లో...**

ఉత్తరప్రదేశ్‌లో స్వయం సహాయ తీరుతెన్నులపై అధ్యయనం, కొన్ని ప్రాధమిక సందర్శనలు మాత్రమే జరిగాయి. నాబార్డ్, మరికొన్ని ఇతర స్వచ్ఛంద సంస్థలు ఏపిమాస్ సహకారాన్ని తీసుకోవడానికి ఆసక్తి చూపడంతో ఏపిమాస్ సహకారాన్ని తీసుకురావడానికి ఆసక్తి చూపడంతో ఏపిమాస్ తన ప్రస్థానానికి ప్రణాళిక రూపొందించుకోవడంలో నిమగ్నమై ఉంది. ముందుగా ఈ రాష్ట్రంలోని స్వయంసహాయ సంఘాలకు, నాటి ఫెడరేషన్ల సామర్థ్య పెంపుదలకు కృషి చేస్తున్న సంస్థలకు కావలసిన సాంకేతిక నైపుణ్యం అందించాలని ఏపిమాస్ భావిస్తోంది.

**ఒరిస్సాలో...**

ఒరిస్సాలో మిషన్ శక్తి సంస్థ కోరాపుట్ జిల్లా కొరకు ఏపిమాస్ సాంకేతిక సేవలు కోరడంతో ఈ జిల్లాలో తన కార్యక్రమాలను ఏపిమాస్ ప్రారంభించింది. ఈ జిల్లాలో అన్ని బ్లాకులలోనూ (14), జిల్లా స్థాయిలోనూ ఫెడరేషన్లు ఇంతకుమునుపే ఏర్పాటై వున్నా, సరైన దిశానిర్దేశం లేక

అచేతన స్థితిలో ఉన్నాయి. ఇప్పటివరకూ ఈ జిల్లాలో సంఘాల పనితీరు, అంచనాకై ఒక అధ్యయనం, బ్లాకు ఫెడరేషన్ల సిబ్బంది నియామకం, వారికి ఫెడరేషన్ల నిర్మాణం, పుస్తక నిర్వహణపైన శిక్షణలు జరిగాయి. మున్ముందు బ్లాకుస్థాయి రిసోర్సు పర్సన్ల తయారీపై దృష్టి సారించాలని ఏపిమాస్ ఆలోచన, అలాగే బ్లాకు ఫెడరేషన్ల నిర్మాణంలో ఉన్న లోపాలను అధిగమించేందుకు ఒక బ్లాకు స్ట్రాటజీ కూడా తయారుచేయాలనే సంకల్పంతో వుంది.

**గుజరాత్‌లో...**

ఆగాఖాన్ రూరల్ సపోర్ట్ ప్రోగ్రామ్ (ఇండియా) గుజరాత్‌లోని నర్మదా నదీతీరంలోని జిల్లాల్లో నేత్రాంగ్ కేంద్రంగా పని చేస్తోంది. వీరు గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం తమ కార్యక్రమాలను విరమించుకునే ప్రయత్నంలో భాగంగా ఈ సంస్థలను బలోపేతం చేసి, స్థానిక సంస్థలకు అప్పగించాలనే ఆలోచనతో ఉన్నారు. మహిళా ఫెడరేషన్లను బలోపేతం చేయడంలో ఏపిమాస్ సహకారం కోరగా, ఏపిమాస్ తసంఘాల స్థాయీ సమీక్షతో మొదలుపెట్టి ప్రస్తుతం సంస్థ సిబ్బంది, పారావర్కర్లకు సంఘం లీడర్లకు శిక్షణలు ఇస్తోంది.

**మధ్యప్రదేశ్‌లో...**

మధ్యప్రదేశ్‌లో కూడా ఆగాఖాన్ రూరల్ సపోర్ట్ ప్రోగ్రామ్ నర్మదానదీ తీరంలోని జిల్లాలలో ఖాండ్వా కేంద్రంగా పని చేస్తోంది. ఇక్కడ ప్రస్తుతం క్లస్టర్ స్థాయి ఫెడరేషన్లు నిర్మాణంలో ఉన్నాయి. గుజరాత్ రాష్ట్రంలో జరుగుతున్నట్లే ఇక్కడ కూడా సంఘాల స్థాయీ సమీక్ష జరిపి, ప్రస్తుతం సంస్థ సిబ్బందికి, సంఘం లీడర్లకి ఏపిమాస్ శిక్షణలు ఇస్తున్నది. ■

# కర్నూలు వరదబాధితులకు సహాయం

2009 అక్టోబర్ నెల మొదటివారంలో కర్నూలు నగరాన్ని తుంగభద్ర, హంద్రి నదులు ఉగ్రరూపం దాల్చి, తమ వరద ప్రవాహంతో ముంచెత్తి, 50 వేల కుటుంబాలకు పైగా నిరాశ్రయులను చేసిన విషయం మనందరికీ తెలిసిందే. ఈ వరద భీభత్సంలో సర్వస్వం కోల్పోయి, నిర్భాగ్యులైనవారి పరిస్థితి దయనీయం. ఈ వరద బాధితులన ఆదుకోవడం, ఆపదలో వారికి అండగా నిలవడం అందరి బాధ్యత. అందుకే వారికి కలిగిన నష్టాన్నంతటిని భర్తీ చేయడం సాధ్యం కాకపోయినా, చేతనైనంతలో, కనీసం చిన్న సాయమైనా అందించడానికి అటు ప్రభుత్వంతో పాటు, ఎన్నో ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం అందించారు, అందిస్తున్నారు. ఈ కోవలో తాము పేదవారిగా తోటి పేదవారికి వచ్చిన పెనుకష్టానికి గుండె కరిగి, హైదరాబాదులోని ఎల్.బి.నగర్ పట్టణ సమాఖ్య, అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణ సమాఖ్య పేదలతో కలిసి నడవడం, పేదల అభ్యున్నతికి కృషి చేయడమే తన లక్ష్యంగా ఎంచుకున్న ఏపిమాస్ ఈ ఘోర విపత్తు బాధితులకు తమ వంతు సహాయం అందించాలని సంకల్పించాయి. ఏపిమాస్ సిబ్బంది అందరూ తమ ఒకరోజు వేతనాన్ని వరద బాధితుల సహాయానికి ఇవ్వాలని తీర్మానించారు. ఆవిధంగా 2,000 రూపాయలు వసూలైంది. ఈ మొత్తాన్ని వస్తురూపంలో, ఎక్కువ వరద నష్టానికి గురైన ప్రాంతాలలోని సి.బి.ఓ. గ్రూపులకు అందజేయాలని ఏపిమాస్ సి.ఇ.ఓ శ్రీ సి.ఎస్.రెడ్డిగారు సూచించారు.

2010

ఆ సూచన మేరకు, 62 వేల రూపాయలకు 1671 లీటరు వంటనూనె ప్యాకెట్లను హోల్‌సేలర్స్ నుంచి కొనుగోలు చేసి పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా ఎల్.బి.నగర్ మునిసిపాలిటీ, అనంతపురం జిల్లా గుంతకల్లు మునిసిపాలిటీలలోని స్వయం సహాయ సమాఖ్యలు తమ సభ్యులద్వారా సేకరించిన సరుకులను కూడా పంపిణీ చేయాలని నిర్ణయించారు. ■

ఓడించడం కాదు, మనసులను గెలుచుకో ;హేళనగా నవ్వడం కాదు అందరితో ఆనందంగా నవ్వుకో

# ఎంఎఫ్ఐలను నియంత్రించాలి, లేదా మూసివేయాలి

## తేల్చి చెప్పిన స్వయంసహాయ సంఘాల ప్రతినిధుల రాష్ట్ర సదస్సు

జనవరి 2011

**అ**ధిక వడ్డీలతో, బలవంతపు వసూళ్ళతో, అసభ్యంగా, కర్కశంగా సూక్ష్మరుణ (మైక్రో ఫైనాన్స్) సంస్థలు సాగించిన వేధింపులు, ఆగడాలు, పర్యవసానంగా 50 మందికి పైగా నిస్సహాయ నిరుపేదలు తమ ప్రాణాలను బలిపెట్టిన దారుణ సంఘటనలు, ఆ రుణగ్రహీతల గుండెలను ఎంతగా గాయ పరిచాయంటే, ఎంతగా బేజారెత్తించాయంటే, ప్రాణాంతక మైన "ఈ సూక్ష్మ రుణాలు ఇక మాకు వద్దేవద్దు. మీకు చేతనైతే వాటిని నియంత్రించండి లేదా వాటిని రద్దు చేయండి" అని వారు ముక్తకంఠంతో ప్రభుత్వానికి ఏకరువు పెట్టారు. వారి మనస్సులలో సూక్ష్మ రుణ సంస్థల పట్ల భయం, అనుమానం ఎంతగా గూడుకట్టుకున్నా యంటే, 'ఎంఎఫ్ఐలు తమ తీరు మార్చుకుంటే, సూక్ష్మ రుణం మీకు సమ్మతమేనా?" అని ప్రశ్నిస్తే, "వాళ్ళు మారరు" అని తకీమని సమాధానం చెప్పేంత! "వాటివల్ల మేలుకంటే కీడీ ఎక్కువ" అని క్షణాలలో నిగ్గు తేల్చేంత! వారు తమ ఈ ప్రతిస్పందనలను రాష్ట్రవ్యాప్తంగా, స్వయం సహాయ మహిళా సంఘాలు, సమాఖ్యలకు చెందిన 150 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్న చర్చావేదికలో వినిపించారు. ఇంతేకాదు, సూక్ష్మ రుణ సంస్థల తీరుతెన్నులకు సంబంధించిన అనేక అంశాలపై, నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా తమ మనసులోని మాటలను వెల్లడించారు.

ఈ సదస్సు హైదరాబాదులో 2010 డిసెంబర్ 11వ తేదన జరిగింది. మన రాష్ట్రంలోను, జాతీయస్థాయిలోను స్వయం సహాయ రంగాన్ని బలోపేతం చేయడానికి దాదాపు దశాబ్దంగా ఎంతగానో కృషి చేస్తున్న సుప్రసిద్ధ స్వచ్ఛంద సంస్థ ఏపిమాస్, స్వయంసహాయ స్వయం నియంత్రణ ఉద్యమంలో తన భాగస్వామి అయిన డిజిఆర్వి (జర్మనీ)తో కలసి ఈ చర్చావేదికను నిర్వహించింది.

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఈ చర్చావేదిక నిర్వహణలో తన సహకారం అందించింది. మన రాష్ట్రంలోని మొత్తం 23 జిల్లాలకుగాను, సూక్ష్మ రుణ సంస్థల ప్రభావం ఎక్కువగా వున్న 13 జిల్లాల నుంచి స్వయం సహాయ మహిళలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

మన రాష్ట్రంలో ఇటీవల, రుణ గ్రహీతల వరుస మరణాలతో, సూక్ష్మ రుణ రంగంలో అల్లకల్లోలం తలెత్తిన నేపథ్యంలో, ఆ సంస్థలను కొంతమేరకైనా నియంత్రించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకుని వచ్చింది. అదేవిధంగా ఈ మైక్రోఫైనాన్స్ పరిణామాలపై అధ్యయనం చేయడానికి శ్రీ వై. హెచ్. మాలెగం అధ్యక్షతన రిజర్వ్ బ్యాంక్ ఒక కమిటీని నియమించింది.

ఈ కమిటీ డిసెంబర్ 16న హైదరాబాద్‌లో తన అధ్యయనం సందర్భంగా, ఈ పరిణామాలపై ఏపిమాస్‌ను కూడా నివేదిక సమర్పించవలసిందిగా ఆహ్వానించింది. అందువల్ల సూక్ష్మ రుణ గ్రహీతలలో అధిక సంఖ్యలో వున్న స్వయం సహాయ సంఘాల మహిళలతోనే నేరుగా చర్చిస్తే, వాస్తవ పరిస్థితి వెల్లడవు తుందని, ఏ సలహాలు, సూచనలు చేయాలన్నవారే తగిన వారని భావించి, ఏపిమాస్ ఈ సదస్సును నిర్వహించింది.

ఏపిమాస్ ఛైర్మన్ శ్రీ కె.మాధవరావు, సిఇఓ శ్రీ సిఎస్ రెడ్డి సమన్వయకర్తలుగా నిర్వహించిన ఈ చర్చావేదికలో, వివిధ జిల్లాల నుంచి వచ్చిన 150 మందికి పైగా స్వయం సహాయ మహిళా ప్రతినిధులు; ఏపిమాస్, సెర్ప్ సంస్థలకు చెందిన కొందరు సిబ్బందితో పాటు, సెర్ప్ సి ఇ ఓ శ్రీ రాజశేఖర్ కూడా కొంతసేపు పాల్గొన్నారు.

ఈ సదస్సును నిర్వహిస్తున్న ఉద్దేశాన్ని గురించి తొలుత శ్రీ సిఎస్ రెడ్డి క్లుప్తంగా వివరిస్తూ, మన రాష్ట్రంలో సూక్ష్మ రుణ సంస్థల కారణంగా ఇటీవల తలెత్తిన అల్లకల్లోలాన్ని దృష్టిలో వుంచుకుని ఈ చర్చావేదికను నిర్వహిస్తున్నామని, ఈ చర్చలు పాల్గొంటున్నవారు ఎంఎఫ్ఐల వల్ల తమకు లేదా తమ తోటి సభ్యులకు కలిగిన అనుభవాలను, ఎంఎఫ్ఐల

పనితీరుకు సంబంధించిన వాస్తవాలను, ఎంఎఫ్ఐలను నియంత్రించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఆర్డినెన్స్‌లోని అంశాలపట్ల తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వెల్లడించడానికి ఈ వేదికను ఉపయోగించు కోవాలని ఆహ్వానించారు.

మన రాష్ట్రంలో సూక్ష్మ రుణ సంస్థల వల్ల తలెత్తిన సంక్షోభంపై అధ్యయనం చేయడానికి శ్రీ మాలెగం అధ్యక్షతన రిజర్వ్ బ్యాంకి ఒక కమిటీని నియమించిందని, ఆ కమిటీ ఈ సంక్షోభ కారణాలు, నివారణోపాయాలపై ఏపిమాస్ నుంచి కూడా నివేదికను ఆహ్వానించిందని, ఈ చర్చా వేదికలో సభ్యులు తెలియచేసే అభిప్రాయాలను ఆ నివేదికలో పొందుపరుస్తామని శ్రీ సిఎస్ రెడ్డి వివరించారు.

సమావేశంలో చర్చ జరిగే తీరు గురించి శ్రీ రెడ్డి తెలియజేస్తూ, ఏపిమాస్ ఛైర్మన్ శ్రీ కె.మాధవరావుగారు ప్రశ్నలరూపంలో చర్చను నిర్వహిస్తారని, చర్చలో అందరూ పాల్గొనవచ్చునని, అయితే పాల్గొనదలచినవారు చెయ్యి ఎత్తి తాము మాట్లాడాలనుకున్నట్టు సూచించడం ; ఒకరి తర్వాత ఒకరుగా క్లుప్తంగా, స్పష్టంగా మాట్లాడడం ; వేరొకరు వ్యక్తం చేసే అభిప్రాయం తమ అభిప్రాయానికి భిన్నంగా వున్నా పరస్పర గౌరవం పాటిస్తూ, శ్రద్ధగా విని ప్రతిస్పందించడం వంటి సాధారణమైన సభానియమాలను పాటించాలని సూచించారు. అందుకు సభ్యులందరూ తమ ఆమోదం తెలియచేశారు.

అనంతరం ఏపిమాస్ ఛైర్మన్ శ్రీ కె.మాధవరావు చర్చను ప్రారంభిస్తూ తాను ఇటీవల తమ గ్రామానికి వెళ్ళినపుడు అక్కడ కొందరు స్వయంసహాయ సంఘాల సభ్యులతో మాట్లాడానని, వారు కూడా మైక్రోఫైనాన్స్ సంస్థల వద్ద అప్పులు తీసుకున్నవారేనని, మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఇస్తున్న అప్పుల గురించి వారు విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వడ్డీ మీద వడ్డీతో చక్రవడ్డీలు వేసి, ముక్కుపిండి వసూలు చేసే ఒకనాటి ఫక్తు వడ్డీ వ్యాపారుల్లా మైక్రో ఫైనాన్స్ సంస్థలు వ్యవహరిస్తున్నాయని కొందరు అంటున్నారు.

ఇంకొందరేమో, మైక్రో ఫైనాన్స్ సంస్థలు కనీసం అవసరానికి అప్పులు ఇస్తున్నాయి. బ్యాంకులకంటే మేలే కదా అంటున్నారు. మరికొందరేమో మైక్రో ఫైనాన్స్ సంస్థల రాకతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రూపులు దెబ్బ తింటు న్నాయి కాబట్టి, ఆ వైఫల్యంనుంచి దృష్టి మళ్ళించడం కోసం, అనవసరంగా సూక్ష్మరుణ సంస్థలను ఆడిపోసుకుంటున్నారు అని ఇలా రకరకాల అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు.

ఇందువల్ల రాష్ట్రం నలుమూలల నుంచి ఈ సదస్సులో పాల్గొంటున్న స్వయంసహాయ మహిళా ప్రతినిధులు మైక్రో ఫైనాన్స్ సంస్థల తీరుతెన్నుల గురించి, వాటిని నియంత్రించ డానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌లోని అంశాల గురించి తాను అడిగే ప్రశ్నలకు ఎలాంటి సంకోచం లేకుండా, నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. ■

## ఏపిమాస్ సి ఇ ఓ అధ్యక్షతన ఎన్ఆర్ఎల్ఎమ్ అధ్యయనం బృందం

**జా**తీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (ఎన్ఆర్ ఎల్ఎమ్) ఏర్పాటుకు సంబంధించి రూపొందించిన పత్రాన్ని, మిషన్ కార్యాచరణ విధానాన్ని సమీక్షించి, తగిన సూచనలను, సలహాలను అందించడం కోసం ప్రణాళికా సంఘం ఏపిమాస్ సిఇఓ శ్రీ సిఎస్ రెడ్డి అధ్యక్షతన ఒక అధ్యయన బృందాన్ని (వర్కింగ్ గ్రూప్) నియమించింది. శ్రీ రెడ్డి ఛైర్మన్‌గా వున్న ఈ బృందానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ బి.కె.సిన్హా సహ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సంయుక్త కార్యదర్శి (ఎన్ ఆర్ ఎల్ ఎమ్) ఈ బృందంలో సభ్య కార్యదర్శిగా వుంటారు..

ఈ బృందం ఇంకా ఎన్ ఆర్ ఎల్ ఎమ్‌లో సామాజిక సంస్థలు ఎలాంటి పాత్రను నిర్వహించాలనే విషయంలోను, మహిళా రైతుల సామర్థ్యం పెంపుదలకు ఉద్దేశించిన 'మహిళా కిసాన్ సశక్తీకరణ్ పరియోజన' పథకం మార్గదర్శకాల మెరుగుదల విషయంలోను ప్రణాళికా సంఘానికి సలహాలను, సూచనలను అందిస్తుంది. 2011 జులై 31వ తేదీ నాటికి ఈ బృందం తన నివేదికను అందజేయవలసి వుంటుంది. ■

# సమ్మిళిత ప్రగతి తీరును చాటిన జాతీయ సమ్మేళనం

## ఎనేబుల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 20 రాష్ట్రాల స్వయంసహాయ ప్రతినిధుల ముమ్మరగోష్ఠి

– జె.వి. క్రిష్ణమూర్తి

**2012** డిసెంబర్ 13-15 తేదీలు భారతీయ స్వయంసహాయ రంగంలో పేదరిక నిర్మూలన కృషిలో కొత్త ఒరవడిని, ఉరవడిని తీసుకువచ్చే దిశగా ఒక ముందడుగుకు దారి చూపాయి. ఏపిమాస్ సారథ్యంలోని 'స్వయంసహాయ వనరుల సంస్థల జాతీయ సమన్వయ వేదిక – ఎనేబుల్' 20 రాష్ట్రాల ప్రతినిధులతో 'పేదల భాగస్వామ్యంతో కూడిన (సమ్మిళిత) ప్రగతి సాధనకు సామాజిక విధానాలు' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సమ్మేళనమే ఆ ముందడుగుకు మూలం. ఈ సమ్మేళనంలో పాల్గొనడానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులకు మన రాష్ట్రంలో స్వయంసహాయ, జీవనోపాధుల కార్యక్రమాల అమలు తీరుతెన్నులపై అవగాహన పర్యటనను, మిగతా రెండురోజుల పాటు హైదరాబాద్‌లోని 'సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా వ్యాపార సంస్థల జాతీయ సంస్థ (నిమ్స్‌మే) ప్రాంగణంలో జాతీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.

**మార్చి 2012**

400 మందికి పైగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, వందకుపైగా స్వచ్ఛంద, ప్రభుత్వ, బ్యాంకింగ్, విద్యా, వైజ్ఞానిక, సాంకేతిక సంస్థల భాగస్వామ్యం, రెండు సర్వసభ్య సదస్సులు, ఎనిమిది సమాంతర సదస్సులు, సంబంధిత వివిధ రంగాల ప్రతినిధుల ప్రాతినిధ్యం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర స్వయంసహాయ సంఘాలు, ఇందిరాక్రాంతి పథం, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ మంత్రి శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ జైరాం రమేష్, రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కెసి చక్రబర్తి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, బ్యాంకింగ్, అభివృద్ధి రంగ నిపుణులు పాల్గొనడం, స్వయంసహాయ వ్యవస్థ తీరుతెన్నులను, లోటుపాట్లను విశ్లేషించడం.. ఈవిధంగా ఈ జాతీయ సమ్మేళనం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

డిసెంబర్ 14న (రెండవ రోజు) ఏపిమాస్ ఛైర్మన్ శ్రీ కె.మాధవరావు అధ్యక్షతన, ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి స్వాగతోపన్యాసం, రాష్ట్రమంత్రి శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి కీలక ప్రసంగంతో జాతీయ సమ్మేళనం రెండురోజుల 'సభాపర్వం' ప్రారంభమైంది. మన రాష్ట్రంలో స్వయంసహాయ రంగం దేశానికే ఆదర్శంగా నిర్వహిస్తున్న తీరును గురించి, ఆ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్న అమలు చేయనున్న వివిధ కార్యక్రమాల గురించి వారు తమ ప్రసంగాలలో వివరించారు.

నిమ్స్‌మే డైరక్టర్ జనరల్ శ్రీ ఎం.చంద్రశేఖరరెడ్డి స్వాగతం పలుకగా, ఎనేబుల్ కన్వీనర్ (ఏపిమాస్) శ్రీ సిఎస్ రెడ్డి ఈ జాతీయ సమ్మేళనం ఆవశ్యకతను గురించి, ప్రాధాన్యాన్ని గురించి వివరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన స్వయంసహాయ సంఘాల ప్రతినిధులు ఈ వ్యవస్థలో తమ అనుభవాలను గురించి సదస్సులో పంచుకున్నారు.

### స్వయం సహాయ మహిళలకు పాలనలో స్థానం

స్వయంసహాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా, దేశానికే గర్వకారణంగా వుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం స్వయం సహాయ మహిళలకు బ్యాంకురుణాలు, పావలా వడ్డీ, అసలు వడ్డీయే లేని రుణాలు, జీవిత బీమా, ఆరోగ్య బీమా, మిల్క్‌మిషన్, స్త్రీ నిధి వంటి సదుపాయాలు కల్పిస్తూ, స్వయం సహాయ మహిళలు పేదరికం నుంచి బయటపడి మెరుగైన జీవితం గడపడానికి, సామాజికంగా గౌరవప్రదమైన స్థాయిని పొందడానికి, వారి సంస్థలు సుస్థిరంగా ముందుకు సాగడానికి

ఎంతగానో కృషి చేస్తున్నదని ముఖ్యమంత్రి వివరించారు. స్వయం సహాయ మహిళలు పాలనా రంగంలోకి కూడా రావాలని, వారికి శాసన మండలిలో ఐదారుసీట్లు కేటాయించాలని తాను మొదటినుంచి భావిస్తున్నానని, అందువల్లనే తాను ముఖ్యమంత్రి కాగానే వచ్చిన అవకాశం మేరకు శాసనమండలిలో ఒక స్థానాన్ని స్వయంసహాయ మహిళకు కేటాయించి, గవర్నర్ కోటాలో శ్రీమతి లక్ష్మీ శివకుమారిని ఎంఎల్‌సి గా చేశామని ఆయన చెప్పారు.

స్వయంసహాయ మహిళలకు 15,000 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలనందించి ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో వుండగా, ద్వితీయస్థానంలో వున్న తమిళనాడులో కేవలం 5,000 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేశారని, ఇక మిగతా రాష్ట్రాల సంగతి ఊహించు కోవచ్చునని ఆయన అన్నారు. కేవలం స్వయంసహాయ మహిళలకే కాకుండా వారి పిల్లల చదువు, ఆరోగ్యాభివృద్ధికి కూడా పథకాలు అమలు జరుపుతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

**స్వయంసహాయ తత్వాన్ని విడనాడరాదు : సిఎస్**

స్వయంసహాయ సభ్యులు, సంఘాలు, సమాఖ్యలు తమ కాళ్ళపై తాము నిలిచి సుస్థిరాభివృద్ధి సాధించే ప్రయత్నం చేయాలేకాని, స్వయం సహాయ మౌలిక తత్వాన్ని వదులుకుని వెలుపలి సహాయంపై ఎక్కువగా ఆధారపడకూడదు. పొదుపులను పెంచుకోవాలి. సంఘ కార్యక్రమాలను మరింతగా విస్తరించుకోవాలి. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, మౌలికవసతుల వంటి సామాజిక అవసరాల సాధనపై దృష్టి కేంద్రీకరించాలి. లైంగిక విపక్ష నిర్మూలనకు కృషి చేస్తూ, మహిళా సాధికారతను సాధించాలి. స్వయంసహాయ సంస్థలకు చట్టబద్ధమైన హోదాను ప్రభుత్వం కల్పించాలని శ్రీ సి ఎస్ రెడ్డి పేర్కొన్నారు.

స్వయంసహాయ సంఘాల నాణ్యతను, సుస్థిరత్వాన్ని గురించి ఎనేబుల్ ఆధ్వర్యంలో ఎనిమిది రాష్ట్రాలలో నిర్వహించిన అధ్యయనానికి సంబంధించి ఏపిమాస్‌డైరక్టర్ డా॥ కె. రాజారెడ్డి రూపొందించిన నివేదిక మొదటిరోజు కార్యక్రమాలకు ప్రాతిపదికగా నిలిచింది. ■

## కామన్వెల్త్ నాయక సదస్సుకు ఏపిమాస్ సిఇఓ

**2013** మార్చి 16వ తేదీ నుంచి 24వ తేదీ వరకు లండన్‌లో కామన్వెల్త్ దేశాల స్ఫూర్తిదాయక నాయకుల సదస్సు జరిగింది. కామన్వెల్త్‌లోని మొత్తం 54 సభ్య దేశాలలో 30 దేశాల నుంచి వివిధ రంగాలకు చెందిన 104 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. కామన్వెల్త్ స్టడీ కాన్ఫరెన్స్ (సిఎస్‌సి)లీడర్స్ ఈవెంట్ అని వ్యవహరించే ఈ సదస్సుకు మన దేశం నుంచి 8మంది ఎంపిక కాగా వీరిలో ఏపిమాస్ ఎండి, సిఇఓ శ్రీ సిఎస్ రెడ్డి కూడా వున్నారు. ఎడిన్‌బరో డ్యూక్, బ్రిటిష్ రాణి ఎలిజబెత్-2 భర్త ఫిలిప్ మౌంట్‌బాటన్ 1956లో మొదటిసారిగా ఈ సదస్సుకు రూపకల్పన చేశారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలోని కామన్వెల్త్ స్టడీ కాన్ఫరెన్స్ (యు కె ఫండ్), కామన్ పర్పజ్ ఛారిటబుల్ ట్రస్ట్ అనే సంస్థ సంయుక్తంగా ఈ సదస్సులను నిర్వ హిస్తున్నాయి. నేడు ప్రభుత్వాలు, వాణిజ్యాలు, సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ళ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ భవిష్యత్ తరం నాయకులకు అవసరమైన అనుసంధానాలను నిర్మించడం కోసం కామన్వెల్త్ దేశాల లోని అలాంటి విశిష్టమైన నాయకులను "సి ఎస్ సి లీడర్స్" సమావేశపరుస్తుంది' అని ఈ సదస్సుల ఆశయాన్ని గురించి కామన్వెల్త్ స్టడీ కాన్ఫరెన్స్ పేర్కొంటున్నది. 1956 నుంచి ఇప్పటివరకు మొత్తం పది సదస్సులు జరిగాయి.

మన దేశం నుంచి సిఎస్ రెడ్డితో పాటు ఈ సదస్సుకు హాజరైనవారు : ఎమర్జింగ్ ఆపర్చునిటీ కన్సల్టింగ్ జెఎల్‌టి, నిర్వాహక భాగస్వామి సంజీవ్‌గుప్త, సెర్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిఇఓ అల్పనా ఖేర, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఛైర్మన్ రామ్‌జీ రాఘవన్, కర్ణాటక పోలీస్ అడిషనల్ డైరక్టర్ జనరల్ ఎంఎన్ రెడ్డి, ఎడెల్‌గివ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ విద్యా షా, టాటా కెమికల్స్ లిమిటెడ్ కార్పొరేట్ హెడ్ (కమ్యూనిటీ డెవలప్‌మెంట్) అల్కా తల్వార్, అక్షయపాత్ర ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ శ్రీధర్ వెంకట్. ■

ప్రేమించ గలిగితే ద్వేషానికి తావెక్కడిది ? ప్రేమించే మనసులో ప్రేమకు తప్ప మరి దేనికీ చోటు వుండదు

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఏపిమాస్ సర్టిఫికెట్ కోర్సు

మన దేశంలో, మన రాష్ట్రంలో, స్వయంసహాయ పేదరిక నిర్మూలన రంగాలలో నిపుణులుగా, మార్గ దర్శకులుగా సేవలందించేవారికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రమబద్ధమైన శిక్షణను అందుబాటు లోకి తేవాలని ఏపిమాస్ చాలాకాలంగా సాగిస్తున్న కృషి 2013 ఫిబ్రవరిలో కార్యరూపం దాల్చింది.

సామాజిక భాగస్వామ్యంతో కూడిన శిక్షణ, సామర్థ్యం పెంపుదల, వయోజన విద్య రంగాలలో ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న కెనడాకు చెందిన 'కోడి ఇంటర్నేషనల్' సంస్థతో కలసి "సమాజ ఆధారిత సూక్ష్మ రుణ ప్రక్రియ' అనే అంశంపై రెండు వారాల సర్టిఫికెట్ కోర్సును ఫిబ్రవరి 11 నుంచి 23వ తేదీ వరకు హైదరాబాద్‌లోని నిమ్స్‌మే ప్రాంగణంలో ఏపిమాస్ నిర్వహించింది.

ఈ కోర్సులో భాగంగా కొన్ని క్షేత్ర పర్యటనలను కూడా నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన 24మంది ఈ శిక్షణ పొందారు. వీరిలో ఒకరు ఉగాండా వాసి కావడం విశేషం. సభ్యుల యాజమాన్యంలో నడిచే సంస్థల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై మౌలికమైన అవగాహన కల్పించడం ఈ సర్టిఫికెట్ కోర్సు ప్రధాన ఆశయం.

మార్చి
2012

ఒక అంతర్జాతీయ సంస్థ భాగస్వామ్యంలో, ఏపిమాస్ ఇలాంటి కోర్సు నిర్వహించడం ఇదే మొదటిసారి. ఇకముందు కూడా ఇలాంటి అనేక శిక్షణ కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించడానికి 'కోడి ఇంటర్నేషనల్' తో ఏపిమాస్ కిందటి ఏడాదే ఒక ఒప్పందం కుదుర్చుకుంది.

విధాన రూపకర్తలు, సాంకేతిక సేవల నిపుణులు, ప్రాక్టీషనర్లు, విషయ నిపుణులతో కూడిన బృందం ఈ శిక్షణ ఇచ్చారు. వీరిలో సుప్రసిద్ధ అభివృద్ధి రంగ నిపుణులు అలోయ్‌సిస్ ఫెర్నాండెస్, మాల్కం హార్పర్, జర్మనీ సంస్థ డి జి ఆర్ వి సలహాదారు సలోమోలు ఉన్నారు.

ఇంకా ఆఫ్రికాలోని యాక్సిస్ సంస్థకు చెందిన నిపుణుడు సైబిల్, ఎం.ఎస్.శ్రీరామ్, జయశ్రీ వ్యాస్, వీణా పాడియా, మన రాష్ట్రానికి చెందిన సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ జయేష్ రంజన్, ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడు, ఎం.ఎల్.ఏ. ప్రవీణ్‌రెడ్డి, సెర్ప్ డైరక్టర్ (సి బి) ఉషారాణి, కోడి ఇంటర్నేషనల్ అధ్యాపక ప్రముఖుడు అంజు జైన్, ఏపిమాస్ సి ఇ ఓ సి.ఎస్.రెడ్డి, సాధికారత ఫౌండేషన్ సిఓఓ రామలక్ష్మి ప్రభృతులు వున్నారు.

పొదుపు సంఘాలు, గ్రామస్థాయి పొదుపు అప్పు సంఘాలు (వి ఎస్ ఎల్ ఏలు), స్వయం సహాయ సంఆలు, వాటి సమాఖ్యలు, ఆర్థిక సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలపై విషయ పరిజ్ఞానం కలిగిన పొదుపు ఆధారంగా సభ్యుల యాజ మాన్యంలో నడిచే సంఘాలను ప్రోత్సహించే సంస్థల ప్రతినిధులకు ఈ సర్టిఫికెట్ కోర్సును ప్రధానంగా ఉద్దేశించడం జరిగింది.

ఆర్థిక సేవలు ఇంతవరకు అందుబాటులోకి రానివారికి, ముఖ్యంగా పేదలకు సమ్మిళిత ప్రగతి ఫలాలను అందుబాటు లోకి తీసుకురావాలన్న ఆశయంతో ఈ సర్టిఫికెట్ కోర్సును రూపొందించడం జరిగింది. ఈ కోర్సులో శిక్షణ పొందిన అభ్యర్థులందరూ శిక్షణ, అవగాహన పర్యటనలలో నేర్చుకున్న విషయాల పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈవిధంగా ఈ సర్టిఫికెట్ కోర్సు ఆశించిన ఫలితాన్ని సాధించడంతో మరిన్ని ఇలాంటి ఉపయుక్తమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన సర్టిఫికెట్ కోర్సులు ఏపిమాస్, కోడి ఇంటర్నేషనల్ సంయుక్త భాగస్వామ్యంలో త్వరలో రూపుదిద్దుకోనున్నాయి. ■

# సొంత భవనంలోకి ఏపిమాస్

మన రాష్ట్రంలో, దేశంలో స్వయంసహాయ రంగ సుస్థిర ప్రగతికి పన్నెండేళ్ళకు పైగా కృషి చేస్తున్న ఏపిమాస్ ఎట్టకేలకు తన కార్యాలయానికి, స్వయంసహాయ శిక్షణలకు అనువుగా హైదరాబాదులో ఒక సొంత భవనాన్ని సమకూర్చుకోగలిగింది. మణికొండలోని తానీషా నగర్‌లో 880 చదరపు గజాల స్థలంలో ఐదు అంతస్థులలో నిర్మించిన ఈ భవనంలోకి జనవరి 17వ తేదీన ఏపిమాస్ తన కార్యాలయాన్ని తరలించింది. ప్రణాళికాసంఘం తోడ్పాటుతో, కొద్దిపాటి గ్రాంటు, మరికొంత రుణం రూపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన నిధులతో ఏపిమాస్ ఇక్కడ స్థలాన్ని సమకూర్చుకుని, భవనాన్ని నిర్మించుకున్నది.



భవన ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో ఏపిమాస్ ఛైర్మన్ శ్రీ కె. మాధవరావు, మాజీ ఛైర్మన్ డాక్టర్ పి.కోటయ్య, వైస్ ఛైర్‌పర్సన్ శ్రీమతి నందితా రే, భవన రూపశిల్పి శ్రీ శంకర్ నారాయణ్, మణికొండ ఉప సర్పంచ్ శ్రీ ఎల్ నగేష్ ప్రభృతులు పాల్గొని, స్వయం సహాయ రంగానికి మరిన్ని విశిష్ట సేవలతో ఏపిమాస్ మరింత పురోగమించాలని ఆకాంక్షించారు. ఏపిమాస్ మేనేజింగ్ డైరక్టర్, సి ఇ ఓ శ్రీ సిఎస్ రెడ్డి, ఆయన భార్య శ్రీమతి సబిత ప్రారంభోత్సవ పూజ నిర్వహించారు. పలువురు ఏపిమాస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 2014**

స్వయం సహాయ సంఘాల సామర్థ్యం పెంపుదలకు, వాటి సుస్థిర ప్రగతికి దోహదం చేయడానికి ప్రభుత్వ ప్రోత్సాహంతో పని చేసే ఒక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు కావాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆశయం మేరకు 2001 జులైలో ఆవిర్భవించిన ఏపిమాస్ మొదట్లో పంజాగుట్ట ద్వారకాపురి కాలనీలోని నిర్మల్ టవర్స్‌లోని ఒక ఫ్లాట్‌లో తన కార్యాలయాన్ని ప్రారంభించింది.

సంవత్సరంపాటు అక్కడ పని చేసిన తర్వాత అక్కడ వసతి సరిపోక పోవడంతో నిన్న మొన్నటి వరకు పని చేసిన బంజారాహిల్స్, రెండవ రోడ్ లోని రావు & రాజు కాలనీ, ప్లాట్ నెం.20 భవంతి లోకి 2002 జులైలో తన కార్యాలయాన్ని తరలించింది.

క్రమేణా ఇతర రాష్ట్రాలకు విస్తరించడం, సిబ్బంది సంఖ్య పెరగడం, కార్యక్రమాలు ఎక్కువ కావడం, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి శిక్షణలకు తగిన వసతి సదుపాయాలు లభ్యం కావడం సమస్యగా మారడంతో తన కార్యాలయంతో పాటు శిక్షణలకు అనువైన సొంత భవనాన్ని సమకూర్చుకోవాలని ఏపిమాస్ చాలాకాలంగా ప్రయత్నిస్తూ వచ్చింది. ఆ ప్రయత్నం ఇన్నేళ్ళకు సఫలమై ఏపిమాస్‌కు సొంతగూడు ఏర్పడింది.

ఇకపై మరిన్ని శిక్షణలను మరింత మెరుగైన వాతావరణంలో నిర్వహించడానికి వసతి సమకూరింది. కెనడాకు చెందిన కోడి ఇంటర్నేషనల్ సంస్థతో సంయుక్తంగా గత రెండేళ్ళుగా అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్ కోర్సు నిర్వహిస్తూ వస్తున్నది.

ఇప్పుడు సొంత వసతి సమకూరడంతో ఇదే కాకుండా ఇలాంటి మరెన్నో శిక్షణలకు మార్గం సుగమమైంది. ■

**చిత్తశుద్ధి అంటే ఎవ్వరూ నిన్ను గమనించకపోయినా సరైన రీతిలో ప్రవర్తించడమే**

# పొంగి పొర్లుతున్న నీటి కుంటలు, చెక్ డ్యాములు!

**– ఏపిమాస్ రామసముద్రం టీం**



**క**నీసం త్రాగునీరు అందించి ప్రాణాలు కాపాడమని మండల అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నాలు–ఇది ఆరు నెలల ముందటి దుస్థితి. అయ్యా! చెరువులు తెగిపోతున్నాయి వెంటనే చర్యలు చేపట్టండి – ఇది నేటి పరిస్థితి. ఇటీవలి కాలంలో రాయలసీమలో కనీవిని ఎరుగని ఈ పరిస్థితి ఇటీవల ఎడతెరిపి లేకుండా కుండ పోతగా కురిసిన భారీ వర్షాల ప్రభావంతో వాగులు వంకలు ఏకమైన చిత్తూరు జిల్లా రామసముద్రం మండలంలోనిది. గత పది సంవత్సరాల చరిత్ర తిరగబడిందని అక్కడి ప్రజలు చెప్పుకుంటున్నారు. పొంగి పొర్లుతున్న కుంటలు, వాగులు చూసుకొని సంతోషం ఒకవైపు, చేతికొచ్చిన టొమాటో, వేరుశనగ పంటలకు ఈ భారీ వర్షాలు కలిగించిన నష్టంతో బాధ మరోవైపు, వర్షాభావ పరిస్థితుల వల్ల అడుగంటిన భూగర్భ జలాలు పునరుజ్జీవించడంతో మరింత సంతోషం ఇలా ప్రతి రైతు ముఖంలో కొంత సంతోషం, కొంత అశాంతి వున్నప్పటికి ఇలా మొత్తం మీద నవంబరు మొదటి వారంలో కురిసిన వర్షాలకు మండల రైతులకు మొత్తంమీద ఎక్కువగా సంతోషం వ్యక్త చేస్తున్నారు. మహిళా అభివృద్ధి సంస్థ (ఏపిమాస్) చిత్తూరు జిల్లా రామసముద్రం మండలం లోని రామసముద్రం, చౌక్కాండ్లపల్లి, కురిజల, పూలపాడు, కుదురు చీమనపల్లి, మూగవాడి గ్రామ పంచాయతీలలో గత మూడు సంవత్సరాలుగా వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపు తున్నది. ఇప్పటివరకు ఒక కోటి, మూడు లక్షల రూపాయ లతో చేపట్టిన వివిధ రకాల నేల, తేమ, నీటి సంరక్షణ కార్యక్రమాలను క్రింది పట్టికలో చూడవచ్చు.

**డిశంబరు 2015**

**రామసముద్రం మండలంలో నేల, తేమ, నీటి సంరక్షణ చర్యలు**

| చేపట్టిన పనులు | యూనిట్లు | పనుల సంఖ్య | మొత్తం (రూలలో) |
|---|---|---|---|
| ఖండిత కందకాలు | ఘ.మీ | 3 | 0.49 |
| నీటి కందకాలు | ఘ.మీ | 5 | 0.71 |
| రాతి కట్టడాలు | సంఖ్య | 32 | 3.96 |
| సంకన్ పిట్లు | సంఖ్య | 5 | 0.19 |
| రైతు పొలంలో నీటి కుంటలు | సంఖ్య | 22 | 4.96 |
| ఇతర నీటి కుంటలు | సంఖ్య | 143 | 48.15 |
| చెక్ డ్యాంల మరమ్మత్తులు | సంఖ్య | 70 | 36.32 |
| చిన్న నీటి కుంటల మరమ్మత్తులు | సంఖ్య | 29 | 10.51 |
| మొత్తం | | | 103.29 |

**మొరవపోతున్న కుంటలు:**

పైన తెలిపిన కొన్ని పనులు పూర్తి కాగా, ఇంకా కొన్ని పనులు వివిధ దశలలో వున్నాయి. (అనగా గుంటలు తవ్వడం జరిగింది గాని, ఇన్‌లెట్, అవుట్‌లెట్, రివిట్‌మెంట్ పనులు ఇంకా పూర్తి కాకపోవడం వంటివి). అయితే, ఈ



నీటి నిల్వ నిర్మాణాల పనులు ఇంకా పూర్తిగాక మునుపే అవి సత్ఫలితాలు ఇస్తుండడం చాలా సంతోషించదగ్గ విషయం. పట్టికలో చూపిన నీటి కుంటలు, చెక్ డ్యామ్‌లలో 90 శాతం కుంటలు పూర్తిగా నిండి మొరవబోతున్నవి (అలుగు పారుతున్నాయి). మిగిలిన పది శాతం కుంటలు కూడా నీటితో నిండాయి. అక్టోబరు నెల రెండవ వారంలో ఒక మోస్తరు వర్షం పడింది. ఫలితంగా కుంటలలో కొంత నీరు చేరింది.

పక్షం రోజులు తిరగక మునుపే మూడురోజుల పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం వల్ల చిన్న చిన్న చెరువులు, నీటి కుంటలు పూర్తిగా నిండాయి. మరోవైపు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన వివిధ రకాల కార్యక్రమాల (కాల్వల పూడిక తీయుట, గట్లు వేయుట) వల్ల మండలంలోని అన్ని చెరువులు నీటితో నిండాయి.

**బోరు బావుల పునరుజ్జీవం**

భూగర్భ జలాలు అడుగంటడంతో దిగాలు పడిన రైతు గుండెలో ధైర్యం వచ్చింది. మహిళా అభివృద్ధి సంస్థ జి.4 పథకంలో భాగంగా బోరు బావులను పునరుజ్జీవింపచేసే కార్యక్రమాన్ని పక్షం రోజుల క్రితం రెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రెడ్డెప్ప అనే రైతు బోరు బావిలో చేపట్టడం జరిగింది. ఫలితంగా బోరు బావిలో నీరు నిరంతరంగా వస్తున్నవి. గతంలో మోటారు ఆన్ చేస్తే కేవలం పది నిమిషాల పాటు నీరు వచ్చి, ఆ తరువాత బోరు నుండి నీరు ఆగిపోయేది. అయితే బోరు బావి పునరుజ్జీవ కార్యక్రమం వల్ల సకాలంలో వర్షాలు పడి, భూగర్భంలోని నీరు ఇంకడం వలన ప్రస్తుతం మోటారు ఆన్ చేస్తే బోరు నుండి నీరు నిరంతరంగా వస్తున్నదని శ్రీ రెడ్డెప్ప సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**చెట్లకు ప్రాణంపోసిన వానలు**

సామాజిక అటవీ పెంపుదల ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాటర్‌షెడ్ కార్యక్రమాలలో అవెన్యూ ప్లాంటేషన్స్ (రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటుట) కార్యక్రమాన్ని వాటర్‌షెడ్ గ్రామాలలో పది కిలోమీటర్ల దూరానికి 3800 మొక్కలను నాటడం జరిగింది. అయితే మొక్కలకు నీరు పోస్తున్నప్పటికిని, నీరు సరిపోక కొన్ని చెట్లు ప్రాణం పోగొట్టుకునే దశలో వుండగా ప్రస్తుతం కురిసిన వర్షాలకు అన్ని చెట్లు ప్రాణం పోసుకుని లేచినట్లుగా కళకళలాడుతూ



కనిపిస్తున్నాయి. వీటితో పాటు ఉపాధి హామీ పథకంలో భాగంగా వేల మొక్కలను నాటారు. ఆ మొక్కలు కూడా ఈ వానలకు పచ్చపచ్చగా ఎదుగుతున్నాయి.

నీరు పుష్కలంగా లభిస్తే గ్రామాలలో పూర్తి స్థాయిలో వ్యవసాయ కార్యక్రమాలు జరుగుతాయి. ఫలితంగా అందరికీ ఉపాధి దొరికి గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది. ■

# నీటి పరీక్షలతో నీటి కాలుష్యం ముప్పుకు 'చెక్'!

– రాజ్‌కుమార్, మహేందర్

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో 2011వ సంవత్సరంలో 102 మురికివాడలను గుర్తించారు. ఈ మురికివాడలలోని ప్రజలు కలుషిత నీరు త్రాగడం వలన రోగాల బారిన పడే ప్రమాదాన్ని నివారించడం కోసం జిహెచ్ఎంసి సరఫరా చేసే నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని 'హైదరాబాద్ మునిసిపల్ నీటి సరఫరా, పారిశుధ్య సంస్థ' (హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి) సంకల్పించింది. మురికివాడలలోని ఎస్‌హెచ్‌జి మహిళల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహింపచేయాలని భావించిన హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి ఈ కార్యక్రమ నిర్వహణలో మహిళా అభివృద్ధి సంస్థ (మాస్)ను సహభాగస్వామిగా చేసుకున్నది.

జిహెచ్ఎంసి గుర్తించిన మురికివాడలలోని 400 మంది ఎస్‌హెచ్‌జి మహిళలకు నీటి నాణ్యతా పరీక్షలో మాస్ తోడ్పాటుతో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా వీరికి నీటిలో క్లోరిన్ శాతాన్ని ఏవిధంగా కనుక్కోవాలో తెలిపారు.

ఈ పరీక్ష చేయడానికి వీరికి క్లోరోస్కోప్, టెస్ట్‌ట్యూబ్, ఆర్థోటోలిడిన్ అనే రియేజెంట్ సీసాలను ఇచ్చారు. శిక్షణ పొందిన ఎస్‌హెచ్‌జి మహిళలు ఈ పరికరాల సహాయంతో వారి వారి ప్రాంతాలలో మంచినీటిని పరీక్షించి ఆ నీటిలో క్లోరిన్ ఎంత శాతం వుందో తెలుసుకుని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి కి మొబైల్ ఫోన్ ద్వారా సంక్షిప్త సందేశం (ఎస్ ఎం ఎస్) పంపించేవారు. నీరు వాసన రావడం, మురికిగా వుండటం, ఇతర వ్యర్థాలు రావడం వంటి కాలుష్యాలను వారు గమనిస్తే ఆ నీటి నమూనా సేకరించి ఆ ఏరియా ఫీల్డ్ సూపర్‌వైజర్స్‌కి అందజేస్తారు. మాస్ సంస్థ నియమించిన ఫీల్డ్ సూపర్‌వైజర్స్ ఆ నమూనాలను సెంట్రల్ ల్యాబ్‌కి పంపించి పరీక్ష చేయించడం, నీటిలోని సమస్యను తెలుసుకుని, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

కలుషిత నీరు పంపిణీ అయిన సందర్భాలలో ఆ మురికివాడల వారికి క్లోరిన్ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ టాబ్లెట్‌ని 10 లీటర్లకు ఒకటి చొప్పున నీటిలో వేసుకోవాలి. తద్వారా ఎలాంటి జబ్బు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇలా ఎస్‌హెచ్‌జి మహిళల ద్వారా మురికివాడలలో నీటి పరీక్ష చేయించడం, నీటి నాణ్యతను గుర్తించడం నాణ్యత లోపించినప్పుడు ఆ ప్రాంతాలలోని ప్రజలకు నీరు కలుషితం అవడం వల్ల వచ్చే రోగాల గూర్చి అవగాహన కల్పించడం, సమావేశం ఏర్పాటు చేసి వ్యక్తిగత పరిశుభ్రత గూర్చి చెప్పడం జరుగుతుంది. నీరు కలుషితమైన సమయాలలో ఆ ఏరియాలోని లైన్‌మెన్‌తో, మేనేజర్‌తో సంప్రతించడం, నీరు కలుషితం కావడానికి గల కారణాలు తెలుసుకోవడం, తర్వాత తగిన చర్యలు తీసుకొని, వారికి స్వచ్ఛమైన నీటిని పంపించడం జరుగుతుంది.

జులై 2016

నీటి నాణ్యత పరీక్షకు సంబంధించి మాస్‌తో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి భాగస్వామ్యం కుదుర్చుకున్న 2011 మే నుండి ఇప్పటివరకు వివిధ ప్రాంతాలలో నీటి కాలుష్య ప్రమాదాన్ని అరికట్టి, సమస్యలను తీర్చడం జరుగుతున్నది.

**కొన్ని ఉదాహరణలు**

**రామంతపూర్ :** 2015 జూన్‌లో రామంతపూర్‌లోని వెంకటరెడ్డినగర్‌లో నీరు వాసనతోను, మురికిగా వచ్చింది. వెంటనే అక్కడ నీటి పరీక్ష చేసే వలంటీర్స్ స్పందించి ఆ విషయాన్ని ఫీల్డ్ సూపర్‌వైజర్ రాజ్‌కుమార్‌కు చెప్పగా వెంటనే అక్కడికి వెళ్ళి పరిస్థితిని గమనించి ఆ ప్రాంతపు లైన్‌మెన్‌లు

నిరంతరం వెలిగే సూర్యుణ్ణి చూసి చీకటి భయపడుతుంది, నిరంతరం శ్రమించే వ్యక్తిని చూసి ఓటమి భయపడుతుంది

శ్రీ రాజు, శ్రీ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కిషన్, ఇంకా సంబంధిత అధికారులను కలిసి విషయం తెలుపగా వారు వచ్చి చూసి, భూమిలోపల వేసిన డ్రైనేజి పైపులు, మంచినీటి పైపులు పక్కపక్కనే వుండటం వలన ఇలా జరిగిందని చెప్పారు. వెంటనే లీక్ అయిన డ్రైనేజీ పైపులను బాగు చేయించి, మంచి నీటి పైపులను పాతవి తీసివేసి కొత్తవి పెట్టారు. అక్కడి ప్రజలు వాలంటీర్లుగా వున్న రాజ్యలక్ష్మిని, జయమ్మను, మాస్ తరఫున సూపర్‌వైజర్‌గా ఉన్న రాజ్‌కుమార్‌ను అభినందించారు.

అదేవిధంగా రామంతాపూర్‌లోని వాసవినగర్‌లో నీటిలో పావురం ఈకలు, ఇతర వ్యర్థాలు రావడంతో ఆ ప్రాంతంలో నీటి పరీక్ష చేస్తున్న వాలంటీర్లు జయమ్మ, పల్లవి గమనించి మాస్ సూపర్‌వైజర్‌కు తెలుపగా సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని శుభ్రపరచి మళ్ళీ పంపించడం జరిగింది. తమను కలుషిత నీటి ముప్పు నుంచి తప్పిస్తున్న ఈ నీటి పరీక్షల పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తపరిచారు.

**ముషీరాబాద్ :** ముషీరాబాద్ అంటేనే ఒకప్పుడు నీటి కాలుష్యానికి మారుపేరు. గతంలో ఈ ప్రాంతంలో నీటి సమస్యల వల్ల చాలామంది ప్రజలు రోగాల బారిన పడ్డారు. కొందరు నీటి కాలుష్యం వల్లనే చనిపోయారు అని కూడా చెబుతారు. అయితే ఇప్పుడు అలాంటి ప్రమాదాలకు తావులేదు. ఎందుకంటే ముషీరాబాద్‌లో కూడా ఇప్పుడు వాటర్ బోర్డు వారు నియమించిన కమ్యూనిటీ వలంటీర్లు మాస్ మార్గదర్శకత్వంలో పని చేస్తున్నారు.

అయితే 2016 ఫిబ్రవరిలో ఒకరోజు మంచి నీరు కాస్త మురికినీరుగా రావడం గమనించిన సూపర్‌వైజర్, వలంటీర్లు భారతి, శ్రావ్య సంబంధిత అధికారులైన శ్రీనివాస్, శోభన్‌లతో మాట్లాడి సమస్యను గూర్చి తెలుసుకోగా మెట్రో ప్రాజెక్టు పనుల మూలంగా భూమిలోని పైపులు దెబ్బతిన్నాయని వెంటనే త్రవ్వి కొత్తపైపులు వేస్తామని పని ఆరంభించారు.

పని జరిగిన వారం రోజులపాటు వీరికి ట్యాంకర్‌ల ద్వారా నీటిని అందించారు. వారంరోజుల పాటు మంచినీటి కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న ఆ ప్రాంత ప్రజలు కొత్తపైపుల ఏర్పాటు పని పూర్తి కాగానే సంతోషంగా వాలంటీర్స్ భారతిని, శ్రావ్యను మరియు మాస్ సూపర్‌వైజర్‌ను అభినందించారు.

**అంబర్‌పేట్ :** ఈ ప్రాంతం పేరు వినగానే గుర్తుకొచ్చేది మూసినది. ఈ మూసీ నది విషపూరితమైన వ్యర్థాలతో నగరం మధ్యలో నుండి ప్రవహిస్తూ వుంది. పోలియో వైరస్‌ని మోసుకొచ్చిన ఘనత మన మూసీ నదిదే! 2016 జూన్‌లో గోల్నాకలో తరచుగా నీరు క్లోరిన్ లేకుండా రావడం గమనించిన సూపర్‌వైజర్, వాలంటీర్లు ఆ ఏరియాలోని ప్రజలకు క్లోరిన్ టాబ్లెట్స్ పంపిణీ చేయడం, నీటి గూర్చిన అవగాహన కలిగించడం, వ్యక్తిగత పరిశుభ్రత గూర్చి చెప్పటం వంటివి చేశారు. ఈ సమస్యపై ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్ ఆఫీస్‌లో ఫిర్యాదు చేసి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

**మలక్‌పేట్ :** అది 2016వ సంవత్సరం మార్చి నెల. ఆ సమయంలో మలక్‌పేట్‌లోని దుర్గానగర్‌లో, ఓల్డ్ మలక్‌పేట్‌లో నీరు కలుషితంగా, దుర్వాసనతో రావడం గమనించిన సూపర్‌వైజర్, వలంటీర్లు ఫాతిమాబేగం, అమీనాబేగం సంబంధిత మేనేజర్ శ్రీ అజ్మద్ ఆలీని కలిసి పరిస్థితి గూర్చి చెప్పడం, ఆయన స్పందించి ఆ ఏరియా తనిఖీ చేసి శుభ్రమైన మంచినీటిని ప్రజలకు అందేలా చేయడం జరిగింది.

**ఎర్రగడ్డ :** 2015 డిసెంబర్‌లో శంకర్‌లాల్ నగర్‌లో వాటర్ డ్రైనేజి వాసన రావడం, బిందెలో అడుగుభాగాన మట్టి ఉండటం గమనించిన సూపర్‌వైజర్, వలంటీర్లు నీటి నమూనా సేకరించి రిజర్వాయర్‌కి వెళ్ళి డిజిఎం శ్రీ అశోక్‌రెడ్డికి విషయం తెలుపగా స్పందించిన మేనేజర్ పైప్ లైన్స్ బాగాలేక మట్టి వచ్చిందని చెప్పి తదుపరి రోజు నీటిని క్లోరిన్‌తో పంపడం జరిగింది.

**బుద్వేల్ :** 2015 డిసెంబర్‌లో శ్రీరామ్‌నగర్ స్లమ్‌లోను మైలార్‌దేవపల్లి దుర్గానగర్‌లో కలుషిత నీరు రావడం గమనించిన వలంటీర్లు, సూపర్‌వైజర్ మహేందర్ సంబంధిత అధికారులైన మేనేజర్ శంకర్‌కుమార్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

పిరికితనం మనిషిని శక్తిహీనుణ్ణి చేస్తుంది, ఆత్మవిశ్వాసం శక్తికి ఉత్సాహాన్ని జోడించి విజయపథం వైపు నడిపిస్తుంది

**హైటెక్ సిటీ :** ఇజ్జత్‌నగర్ ఏరియాలో డ్రైనేజి నీరు పొంది పొర్లి రోడ్డు మీదికి రాగా వలంటీర్లు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి వినియోగదారుల సేవా కేంద్రానికి ఫోన్ చేసి విషయం తెలుపగా వెంటనే స్పందించిన అధికారులు మరమ్మత్తులు చేపట్టారు.

**ఉప్పుగూడ :** ఇక్కడ మంచినీరు కలుషితం కావడం గమనించిన వలంటీర్లు, సూపర్‌వైజర్ మేనేజర్ శ్రీ అబ్దుల్ హకీంగారితో మాట్లాడినప్పుడు డ్రైనేజి నిండడం వల్ల అలా వచ్చాయని ఇకముందు ఇలా కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు.

ఈవిధంగా జిహెచ్‌ఎంసి గుర్తించిన స్లమ్ ఏరియాలైన ఉప్పల్, నాగోల్, సింగరేణికాలనీ, యాకత్‌పుర, ఎల్‌బి నగర్, యూసఫ్‌గూడ, సికింద్రాబాద్‌లలో 2015–16లో తలెత్తిన అనేక నీటి కాలుష్య సమస్యలను ఎస్‌హెచ్‌జి వలంటీర్లు, సూపర్‌వైజర్లు పరిష్కరించడం జరిగింది.

ఇంతేకాకుండా మాస్ సూపర్‌వైజర్లు రాజ్‌కుమార్, మహేందర్, ఎస్‌హెచ్‌జి వలంటీర్లతో కలిసి సంబంధిత స్లమ్ ఏరియాలలో ప్రజలతో సమావేశాలు నిర్వహించడం, నీటి పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, నీటిలో క్లోరిన్ లేకపోతే ప్రజలకు క్లోరిన్ టాబ్‌లెట్స్ పంపిణీ చేయడం, వ్యక్తిగత పరిశుభ్రత గూర్చి చెప్పడం, మురికిగుంటల దగ్గర బ్లీచింగ్ పౌడర్ వేయడం, ఇంకుడు గుంతల గూర్చి అవగాహన కల్పించి ప్రభుత్వపు తోడ్పాటుతో వాటిని ఏర్పాటు చేసుకోవలసిందిగా వారిని చైతన్యపరచడం వంటి కార్యక్రమాలను కూడా చేపుడుతున్నారు.

ఇంతగానసత్ఫలితాలను ఇస్తున్న ఈ నీటి పరీక్షా కార్యక్రమం కేవలం 102 మురికివాడలలోనే కాకుండా హైదరాబాద్ నగరం మొత్తంలో చేపట్టాలని, ప్రతి మురికివాడలో సమస్యలున్నాయని వాటిని పరిష్కరించేందుకు ఎస్‌హెచ్‌జి వలంటీర్లు కావాలని ఇతర స్లమ్ ఏరియాలలో ప్రజలు వారి భావాలను వ్యక్తపరిచారు.

■

## పెయ్యలపాలెం కు అవార్డు

**నె**ల్లూరు జిల్లాలో సారా ఉద్యమాలు, స్వయం సహాయ ఉద్యమాలు వచ్చాయని, అదేవిధంగా 'ఆత్మగౌరవం' ఉద్యమంలా చేపట్టాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ ముత్యాల రాజు పేర్కొన్నారు. డిసెంబరు నాటికి జిల్లాలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలు... నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించిన గ్రామాల సర్పంచుల అభినందన సభ నెల్లూరు కస్తూర్బా కళాక్షేత్రంలో ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరుగుదొడ్లు నాణ్యతతో నిర్మించక పోతే అవి మరమ్మత్తులకు గురై మళ్ళీ బహిర్భూమికి బయటకు వెళతారని, అలాకాకుండా పటిష్టంగా నిర్మాణాలు చేయాలన్నారు.

**సెప్టెంబరు 2016**

బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ప్రకటించిన తరువాత ఎవరూ మళ్ళీ బహిరంగ విసర్జనకు వెళ్ళకుండా నిఘా సభ్యులు పని చేయాలన్నారు. మరుగుదొడ్లలో బల్బులు ఏర్పాటు చేయాలన్నారు.

మహిళా అభివృద్ధి సంస్థ, అరబిందో ఫార్మా సంయుక్తంగా ఆదర్శ గ్రామంగా అభివృద్ధి పరుస్తున్న కొడవలూరు మండలం పెయ్యలపాలెం గ్రామం నూటికి నూరు శాతం బహిరంగ మలవిసర్జనను విసర్జించి, సంపూర్ణ బహిరంగ మల విసర్జన గ్రామంగా గుర్తింపు పొందింది.

ఆ గ్రామ సర్పంచ్ శ్రీమతి పెనక శారద 'ఆత్మగౌరవ పురస్కారాన్ని', ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ నుంచి అందుకున్నారు. జిల్లా కోఆర్డినేటర్ సుస్మిత మాట్లాడుతూ వందశాతం మరుగుదొడ్లు నిర్మించిన సర్పంచులు ఇతరులకు మార్గదర్శకమన్నారు. అనంతరం ఆయా సర్పంచులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా పర్యవేక్షక ఇంజనీరు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


■

సముద్రం మీద వచ్చే అలల మాదిరి తేలిపోయే ఆలోచన కాకుండా సముద్రమంత లోతుగా ఆలోచించు

# శ్రీ సి ఎస్ రెడ్డికి వఖార్డ్ పురస్కారం!

– జె.వి. క్రిష్ణమూర్తి

మహిళాభివృద్ధి సంస్థ (మాస్) ఎండి, సిఇఓ ; మహిళా సాధికారత పత్రిక ఎడిటర్ శ్రీ సిఎస్ రెడ్డికి స్వయం సహాయ సేవా రంగంలో 2016 వ సంవత్సరానికి 'వఖార్డ్ ఫౌండేషన్' పాపులర్ అవార్డు లభించింది. అభివృద్ధి సేవా రంగంలో సిఎస్ రెడ్డిగా సుపరిచితులైన శ్రీ తూపల్లె చంద్రశేఖరరెడ్డి గత 15 సంవత్సరాలకు పైగా మహిళాభివృద్ధి సంస్థ వ్యవస్థాపక సిఇఓ గా పేదరిక నిర్మూలన, స్వయం సహాయం, సామర్థ్య నిర్మాణం, జీవనోపాధి కల్పన రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నారు.



శ్రీ రెడ్డి నేతృత్వంలో మహిళాభివృద్ధి సంస్థ జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక సేవా నైపుణ్యాల సంస్థగా ఎదిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు అనేక రాష్ట్రాలలో మహిళాభివృద్ధి సంస్థ సేవలు అందిస్తున్నది. ఏదో ఒక రూపంలో మహిళాభివృద్ధి సంస్థ సేవలు అందుకోని రాష్ట్రం లేదంటే అతిశయోక్తి కాదు.

అంతర్జాతీయ రంగంలో కూడా బంగ్లాదేశ్, కెనడా, ఇథియోపియా, జర్మనీ, కెన్యా, మయన్మార్, థాయ్‌లాండ్, ఇంగ్లండ్, వియత్నాం వంటి దేశాలతో మహిళాభివృద్ధి సంస్థ అనుబంధం కలిగి వున్నది. దాదాపు నాలుగు లక్షల మంది శిక్షకులకు శిక్షణ, వేలాది స్వయంసహాయ సంస్థలను ప్రగతి మార్గం పట్టించిన మహిళాభివృద్ధి సంస్థ ఖ్యాతికి సూత్రధారి శ్రీ సిఎస్ రెడ్డి.

వఖార్డ్ ఫౌండేషన్ ప్రకటించిన ఈ అవార్డు కోసం ఐదుమంది పేర్లు ప్రతిపాదనకు రాగా మొత్తం 2024 ఓట్ల భారీ ఆధిక్యతతో శ్రీ సిఎస్ రెడ్డి ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. స్వయంసహాయ సేవారంగ పురస్కార విజేత శ్రీ సిఎస్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు.

వఖార్డ్ ఫౌండేషన్ 2016వ సంవత్సరానికి గాను స్వయంసహాయ సేవారంగంతో పాటు మొత్తం ఏడు రంగాలలో అవార్డులు ప్రకటించింది. ఎన్‌జిఓల రంగంలో కిశోర్‌ఖేర్, ఉన్నతోద్యోగ రంగంలో అరుంధతీ భట్టాచార్య, వ్యవసాయ రంగంలో వినయ్‌కుమార్, స్వయం సహాయ సేవారంగంలో శ్రీ సిఎస్ రెడ్డి, మైక్రో ఫైనాన్స్ రంగంలో డాక్టర్ ఎల్ హెచ్ మంజునాథ్, చేనేత రంగంలో శ్రీ శివారెడ్డి, నైపుణ్యాల మెరుగుదల రంగంలో శ్రీ వి.వైద్యనాథన్ ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు.

ప్రధానంగా వైద్యరంగంలో విశేష సేవలు అందిస్తున్న వఖార్డ్ ఫౌండేషన్ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి సంబంధించి కూడా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.

**నవంబరు 2016**

**ఇన్‌క్లూజివ్ ఫైనాన్స్ ఇండియా అవార్డుకు నామినేషన్**

మన దేశంలోని పేదలందరికీ ఆర్థిక సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే కృషిలో వారి సామర్థ్యాల పెంపుదల రంగంలో విశేష సేవలు అందించిన విభాగంలో మహిళాభివృద్ధి సంస్థ పేరు 'ఇన్‌క్లూజివ్ ఫైనాన్స్ ఇండియా అవార్డు'కు ప్రతిపాదన కావడం మరో విశేషం. ■

చెలిమిని మించిన కలిమి లేదు, సంతృప్తిని మించిన బలిమి లేదు

# మహిళా రైతులకు సాధికారతతో లైంగిక సమానత్వం

## మహిళాభివృద్ధి సొసైటి, మరి నాలుగు సంస్థల భాగస్వామ్యంలో ఆజీవ ప్రాజెక్ట్ : ఏ ఇ ఐ ఎన్ సహకారం

**మ**న భారతదేశంలో 58% (ఎన్ ఎస్ ఎస్ ఓ 70వ రౌండ్) మంది వ్యవసాయ రంగంపై ఆధారపడిప్పటికిని గత కొన్ని దశాబ్దాలుగా వ్యవసాయరంగం అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నది. గతంలో మాదిరిగా సేంద్రియ వ్యవసాయ పద్ధతులను నేడు గ్రామాల్లో ఆచరించడం లేదు. మారుతున్న జీవన పరిస్థితులకారణంగా ఖర్చులు పెరుగుతున్నాయి. పల్లెల్లో కూడా ప్రతి వ్యవహారం డబ్బుతో ముడిపడే జరుగు తున్నది. అందువలన వ్యవసాయాన్ని కూడా వ్యాపార దృక్పథంతో చేయవలసిన పరి స్థితులు వస్తున్నవి. అయితే ఒక వైపు అధిక ఉత్పత్తి వ్యయాలు, మరో వైపు ఆశించిన ఆదాయం లేక వ్యవసాయం పై ఆధారపడిన వారి జీవనస్థాయి రోజురోజుకు పడిపోతున్నది. ప్రభుత్వాలు వ్యవసాయరంగానికి రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తున్నప్పటికీ అవి ఇంకా చాలామంది పేద రైతులకు అందడం లేదు.

జూన్
2017

ఇతర రంగాలు పురోగ మించిన విధంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగడం లేదు. నిరాశ చెందిన రైతులు వ్యవసాయాన్ని వదలి సంపాదన కోసం వలసలు వెడుతున్నారు, వేరేపనులను వెతుక్కుంటున్నారు. దేశానికి అన్నంపెట్టే అన్నదాత ఆహారంకోసం రేషన్ షాప్ క్యూలో నిల్చుంటున్నాడు. యువతరం వ్యవసాయం చేయ డానికి ముందుకు రావడం లేదు. వ్యవసాయ భూములు వ్యవసాయేతర అవసరాలకు ముడి సరుకుగా మారిపోతున్నాయి. ఫలితంగా ఆహారకొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయి.

ఈ పరిస్థితులకు కారణాలు అనేకం. వాతావరణ మార్పులు, వనరులుతగ్గిపోవడం. వ్యవసాయంలో ఖర్చులు పెరగడం, రుణ సదుపాయాలు అవసరాలకు సరిపోక పోవడం, నిల్వ సదుపాయాల కొరత, అనిశ్చిత మార్కెట్ పరిస్థితులు, సాంఘిక–ఆర్థిక మార్పుల ప్రభావం, రైతు సమస్యలు చర్చించడానికి వేదికలు లేక పోవడం, జాతీయ అంతర్జాతీయ వ్యాపారాల పోటీ మొదలైనవన్నీ కారణాలే. వీటిలో కొన్నింటిని రైతులు తమంత తాముగా పరిష్కరించు కొనే అవకాశం ఉంది. మరికొన్ని సమస్యలను రైతు సంస్థల ద్వారా మాత్రమే పరిష్కరించుకో గలుగుతారు. సహరైతుల భాగస్వామ్యంతో తమ నైపుణ్యానికి మెరుగులు దిద్దుకుని సహకార వ్యవసాయం సాగించి

mas | Aide à l'Enfance de l'Inde et du Népal | ACCION FRATERNA ecology centre sustainable . human . nature | REDS | G M M

*లక్సెంబర్గ్ దేశానికి చెందిన ఏ ఇ ఐ ఎన్ సంస్థ తోడ్పాటుతో మహిళా అభివృద్ధి సొసైటీ (మాస్) మహిళా రైతు సంస్థలను ఏర్పాటు చేసి, 'మహిళా రైతులకు సాధికారత కల్పన ద్వారా స్త్రీ, పురుష సమానత్వం సాధించడం' అనే 'ఆజీవ' ప్రాజెక్ట్ అమలుకు కృషి చేస్తుంది. ఈ క్రింద పేర్కొన్న స్వచ్ఛంద సంస్థలు మాస్ తోడ్పాటుతో ఈ ప్రాజెక్ట్ అమలులో పాలుపంచుకుంటాయి.*

*1. యాక్షన్ ఫ్రెటర్నా ఎకాలజి సెంటర్ – ధర్మవరం మండలం, అనంతపురం జిల్లా , ఆంధ్రప్రదేశ్*

*2. రెడ్స్ – అనంతపురం రూరల్ మండలం,*

*3. పీస్ – యాదగిరి మండలం, యాదాద్రి జిల్లా, తెలంగాణా*

*4. గ్రామీణ మహిళా మండలి, బొమ్మలరామారం మండలం, యాదాద్రి జిల్లా*

గౌరవప్రదమైన జీవనం సాగించవచ్చు. ఇందుకు మనం చేయవలసినది కూడా ఏమంత కష్టమైన పనికాదు.

**గ్రామ మహిళా రైతు సంఘం**

మన దేశంలో 85% మంది మహిళలు వ్యవసాయ రంగంపై ఆధారపడిప్పటికీ, వారికి రైతులుగా గుర్తింపు లేదు. వ్యవసాయంలో అనేక పనులు మహిళలే చేస్తున్నప్పటికి వారి శ్రమకు తగిన ప్రతిఫలం లభించడం లేదు. మహిళలకు రైతులుగా తగిన గుర్తింపు రావాలన్నా, వారు చేసే పనికి సరైన విలువ లభించాలన్నా వారికీ ఒక వేదిక అవసరం. అటువంటి ఒక వేదిక 'గ్రామ మహిళా రైతు సంఘం'. గ్రామంలోని మహిళా రైతులకు (ముఖ్యంగా సన్న, చిన్న కారు, ఒంటరి మహిళా రైతులకు) ఈ సంస్థ లో ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వ సంస్థలతో, వ్యాపారసంస్థలతో అను సంధానం, కలసికట్టుగా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చెయ్యటం, ఉత్పత్తులను కలిసికట్టుగా అమ్మటం మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

**రైతు సంఘాలవల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు**

1. రైతులు కలసికట్టుగా తమ సమస్యలను చర్చించు కొనుటకు, పరిష్కరించుకొనుటకు ఒక వేదిక
2. రైతులలో పొదుపు అలవాటును ప్రోత్సహించి, రుణ సదుపాయన్ని కల్పించడం
3. వివిధ రకాల శిక్షణలను, క్షేత్ర సందర్శనలను, ఇతర కార్యక్రమాలను చేపట్టడం ద్వారా రైతులకు వివిధ రకాల వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించి తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడి సాధించడం
4. రైతుల అభివృద్ధికి ప్రభుత్వం, ఇతర సంస్థలు చేపట్టే వివిధ పథకాలను అందుబాటులోనికి తెచ్చుకోవడం
5. సమీకృత వ్యవసాయ విధానంపైన, సమగ్ర సస్యరక్షణ పద్ధతులపైన అవగాహన పెంచి రైతు కుటుంబాల ఆదాయాన్ని పెంచడం
6. భూసార సంరక్షణ పెంపుదల పద్ధతులపై అవగాహన పెంచడం, సహజవనరులను సంరక్షించడం
7. వ్యవసాయాధారిత జీవనోపాధులను పెంపొందించడం (ఆవులు, గొర్రెలు, కోళ్ళు, పిండిమిల్లు, సేంద్రియ ఎరువుల తయారీ, మొదలగునవి)
8. ఉత్తమమైన, అధునాతన సాంకేతిక పద్ధతులను అమలు పరచడం ద్వారా ఖర్చులు తగ్గించుకుని ఉత్పాదకత పెంచుకోవడం
9. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులవలన కలిగే విపత్తులను నివారించే పద్ధతులను అమలు పరచడం
10. రైతులు పండించే పంటల ఉత్పత్తికి అవసరమైన, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాలు, యంత్రాలు, పనిముట్లు సరసమైన ధరలకు , సరియైన సమయానికి అందించడం
11. మార్కెట్ సమాచారాన్ని , వాతావరణ విశేషాలను, చీడ పురుగులు, తెగుళ్ళ వివరాలను, సాంకేతిక పద్ధతులు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని సభ్యులకు చేరవేయడం
12. పంటలకు బీమా సౌకర్యం కల్పించడం ద్వారా విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని రైతులకు కలిగించడం
13. సమిష్టి కొనుగోళ్ళు, సమిష్టి అమ్మకాలు, బ్రాండింగ్ ద్వారా రైతులు మార్కెట్ ప్రయోజనాలను పొందేలా చూడడం
14. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి రైతులకు అనుకూలమైన విధానాలు రూపొందేలా చూడడం
15. ప్రజలందరికి ఆహార భద్రత కల్పించడం
16. దేశానికి వెన్నెముకలాంటి రైతాంగానికి ప్రాధాన్యం యిచ్చి వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడం

గ్రామాలలోని రైతు కుటుంబాల నుండి చదువు కున్న యువతీయువకులను 'రైతుమిత్ర'లుగా ఎంపిక చేసి, వారికి వివిధ రకాల శిక్షణలు యిచ్చి, వారిలోని శక్తి సామర్థ్యాలను పెంచి వారి ద్వారానే గ్రామ మహిళా రైతు సంఘాలను ఏర్పాటు చేయడం, బలోపేతం చేయడం జరుగుతుంది. మహిళా రైతులకు గుర్తింపు తీసుకురావడం, వ్యవసాయ రంగంలో వాళ్ళ హక్కులను వారు పూర్తిగా పొందేటట్టు చెయ్యడం ఆజీవ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. మహిళా రైతుల భవిష్యత్ కోసం ఇప్పుడు ఒక అడుగు ముందుకు వేద్దాం, మన తరువాతి తరాలకు దారిచూపుదాం. రండి! మార్పు దిశగా పయనిద్దాం!! ■

# గాగిల్లాపూర్ లో 'ఆదర్శ'కాంతి కిరణాలు !

## 'మిషన్ గాగిల్లాపూర్' లో మాస్ కృషిని నిగ్గదేల్చిన జర్మనీ జర్నలిస్ట్

**'గా**గిల్లాపూర్'... తెలంగాణాలోని మేడ్చల్ జిల్లాలో హైదరాబాద్ మహానగరానికి సమీపంలో వున్న పట్టణ వాతావరణంతో కూడిన గ్రామం. తెలంగాణా ప్రభుత్వ 'గ్రామ జ్యోతి' కార్యక్రమంలో భాగంగా ఆ ప్రభుత్వంతో కలసి, శక్తి హెూర్మాన్ సంస్థ సహ భాగస్వామ్యంలో గాగిల్లాపూర్ గ్రామాన్ని సమగ్రాభివృద్ధి సాధించిన ఆదర్శ గ్రామంగా (మోడల్ విలేజ్) తీర్చిదిద్దడానికి మహిళాభివృద్ధి సంస్థ (మాస్) కృషిచేస్తున్నది. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులను ఆ గ్రామంలో చేపట్టింది. ఆ కార్యక్రమాల తీరు తెన్నులపై కెనడాకు చెందిన జర్నలిస్ట్, రచయిత లెన్ మెక్‌డొనాల్డ్ 'ది వ్యూ ఫ్రం ది ఔట్‌సైడ్ ...మిషన్ గాగిల్లాపూర్' (మిషన్ గాగిల్లాపూర్ ... వెలుపలినుంచి కనిపించే దృశ్యం) శీర్షికన వ్రాసిన సమీక్ష సారాంశమే ఈ వ్యాసం. 2016 నవంబర్ నెలలో గాగిల్లాపూర్‌ను రెండు సార్లు సందర్శించి, గమనించి, పరిశీలించి, తెలుసుకున్న అనుభవంతో ఈ సమీక్షా వ్యాసం వ్రాసినట్టు లెన్ పేర్కొన్నారు. ఆయన అభిప్రాయాలు ఆయన మాటలలోనే చూద్దాం.

ఫిబ్రవరి 2017

'గాగిల్లాపూర్ లో నివసించే ప్రజల నేపథ్యమే గాగిల్లాపూర్ ఎదుర్కొంటున్న ఒక ప్రాథమిక సవాలు. గాగిల్లాపూర్‌లో ఐదు విభిన్న ప్రాంతాలు వున్నాయి. చర్చి గాగిల్లాపూర్‌లో నివసిస్తున్నవారిలో అదే గడ్డపై పుట్టి పెరిగినవారు చాలా కొద్దిమంది మాత్రమే. అక్కడి వారిలో చాలామంది ఇతర ప్రాంతాలనుంచి వలస వచ్చిన రైతులు, లేదా ఫ్యాక్టరీ కార్మికులు. వీరిలో చాలామంది నిరక్షరాస్యులు. ఇక్కడి ప్రజల అక్షరాస్యతా స్థాయిని పెంపొందించడమే వారికి ఎదురవుతున్న పెద్ద సవాలు. సమాచార నిర్వహణ నైపుణ్యాలు లేని సమాజం ముందడుగు వేయలేదు.

మాదేశం కెనడాలో జాతి, మత, కుల, వర్గ, వర్ణ వివక్షలేకుండా పిల్లలందరికి 12 వ తరగతి వరకు ప్రభుత్వమే నాణ్యమైన ఉచిత విద్యను సమకూరుస్తుంది. అక్కడ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు ఎంతో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు వుంటారు.

అయితే, ఇక్కడ నేను చూసిన గాగిల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొదట్లో కొన్ని కనీస వసతులు లేవు. తర్వాత కొన్ని వసతులు కల్పించినప్పటికీ త్రాగునీరు, మరుగుదొడ్లకు నీటి సదుపాయం ఇంకా సమస్యగానే వున్నది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం.ఎల్. నాయుడును ఈ విషయమై ప్రశ్నించగా, పాఠశాలకు నేరుగా నీటి సరఫరా లేదని, ఏవైనా ప్రత్యేక సందర్భాలలో ఇరుగుపొరుగు ఇళ్ళ నుంచి నీరు సమకూర్చుకుంటామని చెప్పారు. సమస్య డబ్బుకు సంబంధించినది కాదని, ప్రజా ప్రతినిధులు, అధికారులు గట్టిగా సంకల్పించుకోక పోవడమే అసలు సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. డబ్బు వెచ్చించి వసతి సమకూర్చవలసిన గ్రామపంచాయతీకి, ఖర్చుకు ఆమోదం తెలిపి నిధులు సమకూర్చవలసిన అధికారులకు మధ్య సమన్వయ లోపమే ఇందుకు కారణమనిపిస్తుంది.

ఇటు పాఠశాలకు, అటుపై దాని ప్రభావంతో స్థానిక సమాజానికి మేలుచేకూర్చే మార్పు రావాలంటే అది అక్కడ నివసించే ప్రజలు పూనుకుంటేనే సాధ్యమవుతుంది. ఈ పాఠశాలకు 16 మంది సభ్యుల నిర్వహణ సంఘం వుంది. అయితే, వారిలో చాలామంది అంతగా చదువుకున్నవారు కాకపోవడంతో ప్రభుత్వంలోని వివిధ స్థాయిలవారికి తమ కోర్కెలను తెలియజేసి సాధించుకునే నైపుణ్యం కొరవడింది.

ఈ ప్రాథమిక పాఠశాలలో 143 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మంచి బోధన జరగాలంటే ఇందరు విద్యార్థులకు కనీసం నలుగురు పూర్తికాలం పనిచేసే

ఉపాధ్యాయులు , ఒక ప్రిన్సిపాల్ వుండాలి. కాని ఇందుకు భిన్నంగా కేవలం ఇద్దరే పూర్తికాలపు టీచర్లు వున్నారు. శ్రీ నాయుడు అటు పాఠశాలను నడిపించవలసిన ప్రిన్సిపాల్‌గా, ఇటు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు.

ఉపాధ్యాయులు-విద్యార్థుల నిష్పత్తిని మెరుగుపరచాలన్న సత్సంకల్పంతో మహిళాభివృద్ధి సంస్థ ఎంతో కృషిచేసి ఒక విద్యా వలంటీర్‌ను నియమించింది. ఇంతేకాక విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తిని పెంపొందించ డానికి పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు, ఉన్నత విద్య ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఆటస్థలం వాననీటిలో మునిగిపోయే ప్రమాదం నుంచి తప్పించడానికి ఆటస్థలం ఎత్తు పెంచారు. ప్రహరీ గోడకు తలుపు లేకపోవడంతో పాఠశాల ప్రాంగణం స్థానిక యువకులకు మద్యపాన వేదికగా ఉపయోగపడుతుండడాన్ని నివారించడానికి ప్రహరీ గోడకు తలుపు బిగించారు.

ఈ పాఠశాల విషయంలో ఒక ప్రత్యేకాంశం ఏమిటంటే, సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాలతో ఈ పాఠశాల భాగస్వామిగా వుంది. అందువల్ల ఆ కళాశాల విద్యార్థులు ప్రతి ఏటా ఈ పాఠశాలకు వచ్చి వారం రోజులపాటు ఇక్కడి విద్యార్థులతో గడిపి వారికి తగిన ప్రేరణ కలిగించడానికి కృషిచేస్తుంటారు.

**మహిళాభివృద్ధి సంస్థ సేవలకు ప్రశంస**

మరి, ఈ పరిస్థితులలో మార్పు తీసుకురావడానికి మహిళాభివృద్ధి సంస్థ చేస్తున్న కృషికి ఏరకమైన ప్రతిస్పందన వస్తున్నదో చూద్దాం. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ నాయుడు మాస్ సేవలను కొనియాడుతున్నారు. తమ విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య లభించేలా చూడడానికి మాస్ ఎంతగానో కృషిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. అవసరమైన కొన్ని ప్రాథమిక వనరులను సమకూర్చడమే కాకుండా గ్రంథాలయాన్ని పెరటితోటను కూడా వారు మెరుగుపరచారని శ్రీ నాయుడు చెప్పారు. తగిన భోజనశాలను నిర్మించుకోవ డానికి నిధులు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు ఆయన తెలిపారు. ఇంకా తగినన్ని బల్లలు, ఇతర ఫర్నిచర్, సౌండ్ సిస్టమ్ మొదలైన వాటిని సమకూర్చుకోవాలని కూడా వారు భావిస్తున్నారు. తాను ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను గురించి మాస్ బృందం ప్రశాంతంగా విని తమ శాయశక్తులా వాటిని నెరవేర్చడానికి కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.'మిషన్ గాగిల్లాపూర్' కు జర్మనీకి చెందిన హెూర్మన్ కె జి సంస్థ నిధులు సమకూరుస్తు న్నది. ఈ సంస్థ ఫ్యాక్టరీ ఒకటి గాగిల్లాపూర్‌లో వుంది. తమ విద్యార్థులకు పుస్తకాల సంచులు, బూట్లు, సాక్సులు సమకూర్చి నందుకు హెూర్మన్ కె జి సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాస్ ప్రేరణతో అరబిందో ఫార్మా సంస్థ తమ సామాజిక బాధ్యతగా ఈ పాఠశాలకు బల్లలు సమకూర్చనున్నది.

పాఠశాలలో 2013 లోనే శుద్ధజల కేంద్రాన్ని (ఆర్ ఓ) ఏర్పాటు చేశారు.అనేక కారణాల వల్ల అది పని చేయడంలేదు. ఇటీవలనే దానిని తిరిగి పని చేయిస్తున్నారు. కాని నీటి కొరత వల్ల నీళ్ళు కొనవలసి రావడంతో నీటి శుద్ధి ఖర్చు పెరిగి, నష్టాలపాలు కావలసి వస్తున్నది. పరిస్థితులు చక్కబడితే నష్టాలనుంచి బయటపడి పని చేయగలుగుతుంది.

మాస్ కృషితో తమ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పట్ల గాగిల్లాపూర్ పంచాయతీ సర్పంచ్ శ్రీ శ్రీనివాస్ కూడా సంతోషంగా వున్నారు.మాస్ తోడ్పాటుతో గ్రామంలో సానుకూలమైన మార్పులు వస్తుండడం తాను గమనించానని,, నీటి శుద్ధి కేంద్రాన్ని పునరుద్ధరించడం చెప్పుకోదగిన కార్యక్రమమని ఆయన అన్నారు. దాదాపు 250 కుటుంబాల వారు రోజూ 20 లీటర్ల శుద్ధ జలం కేవలం 20 లీటర్లు 5 రూపాయల నామమాత్రపు ధరకు పొందగలుగుతున్నారని ఆయన సంతోషం వ్యక్తంచేశారు.ఇక తరువాతి ప్రాధాన్యం మురుగు శుద్ధి కార్యక్రమమని ఆయన అన్నారు.మాస్ స్థానిక అంగన్ వాడీలలో పరిస్థితులను కూడా మెరుగుపరచడానిక కృషిచేస్తున్నది. ఈ అంగన్ వాడీలు మాతా శిశు సంరక్షణ కేంద్రాలుగాను, బాలికలకు ఆరోగ్యం,పరిశుభ్రత పట్ల అవగాహన కలిగించే కేంద్రాలుగా కూడా పనిచేస్తాయి.

చర్చి గాగిల్లాపూర్ పరిసరాలలోని పేదలవాడకోసం మరో అంగన్ వాడీ ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా మాస్ వారిని కార్యోన్ముఖులను చేస్తుందని ఆశిద్దాం. ■

# సామాజిక తనిఖీలో నిగ్గుతేలిన మాస్ వాటర్ షెడ్‌లు!

–ఎస్. ప్రహ్లాద

**ఆం**ధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా రామసముద్రం మండలంలో మహిళా అభివృద్ధి సొసైటీ (మాస్) ద్వారా సమగ్ర వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాలు 2011 ఏప్రిల్ నుండి అమలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు దాదాపు రూ. 5 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అయితే పథకం ప్రారంభమైన 6 సంవత్సరాల తరువాత వాటర్ షెడ్ కార్య క్రమాల ప్రగతిని సమీక్షించడానికి వచ్చిన రాష్ట్ర స్థాయి సామాజిక తనిఖీ బృందం 2018 జనవరి 2వ తేదీ నుండి 12వ తేదీ వరకు



కార్యక్రమాల ప్రగతి, నాణ్యతపై సామాజిక తనిఖీ నిర్వహించింది.

ఈ తనిఖీలో రాష్ట్ర సామాజిక తనిఖీ సమన్వయ కర్త శ్రీ లోకేశ్వర్ రెడ్డి, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ శ్రీ వెంకటేష్ నాయక్ నాయకత్వంలో 6 మంది జిల్లా రిసోర్స్ పర్సన్స్, 12మంది గ్రామస్థాయి రిసోర్స్ పర్సన్స్ పాల్గొని మహిళా అభివృద్ధి సంస్థ చేపట్టిన అన్ని కార్యక్రమాల ప్రగతిని, నాణ్యతను, వాటి ఉపయోగాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**అక్టోబరు 2018**

పంచాయతి స్థాయిలో గ్రామ సభలను నిర్వ హించి, జనవరి 12వ తేదీ మండల కేంద్రమైన రామ సముద్రం పట్టణంలో ప్రజా వేదిక నిర్వహించి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వాటర్ షెడ్ కమిటి సభ్యులు, లబ్ధిదారుల సమక్షంలో గ్రామాలలో తాము గమనించిన విషయాలను సామాజిక తనిఖీ బృందం వివరించింది.

ఈ ప్రజా వేదిక కార్య క్రమానికి చిత్తూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక అదనపు సంచాలకురాలు శ్రీమతి దీక్షా కుమారి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, రామసముద్రం మండల అభివృద్ధి అధికారి శ్రీ వెంకట సిద్దయ్య, వెలుగు పథక సహాయ నిర్వాహకురాలు శ్రీమతి నీరజ, మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి రెడ్డెమ్మ, మాస్ డైరెక్టర్ శ్రీ వినాయక రెడ్డి, సిబ్బంది డా.ఎస్. ప్రహల్లాద, శ్రీ గోపాల్ రాజు, శ్రీ ప్రదీప్, కుమార్, శ్రీ శివకుమార్, మీనాక్షి ప్రజా ప్రతినిధులు, వాటర్ షెడ్ కమిటి సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**వాటర్ షెడ్ పథకంలో చేపట్టిన ప్రధాన కార్యక్రమాలు**

రామసముద్రం వాటర్ షెడ్ పథకంలో ఇప్పటివరకు ప్రధానంగా చేపట్టిన కార్యక్రమాలు :– పశువుల నీటి తొట్టెలు : 22, సోలారు వీధి దీపాలు: 16, ఎల్ ఇ డి బల్బులు: 115, చెక్ డ్యాముల రిపేరు : 90, పండ్ల తోటల పెంపకం :123 మంది రైతులు, నీటి కుంటలు: 49, ఫారం కుంటలు: 250, నాడెప్ ఎరువు తొట్టెలు: 74, గడ్డి పెంపకం: 139 రైతులు, ధాన్యపు కళ్ళం: 6 మంది రైతులు

**మహిళా అభివృద్ధి సంస్థకు ప్రశంస**

ఇప్పటి వరకు వివిధ వాటర్ షెడ్‌లలో తమ తనిఖీలో గమనించిన అంశాలతో పోల్చిచూస్తే సామాజిక తనిఖీలో 'మహిళా అభివృద్ధి సంస్థ' రామసముద్రం మండలంలో చేపట్టిన కార్య క్రమాలు చాలా నాణ్యతగా ఉన్నవని, డాక్యు మెంటేషన్ చాలా బాగా వుందని అంతేగాక వాటర్‌షెడ్‌లో ముఖ్యమైన సహజ వనరుల యాజమాన్యంలో భాగంగా చేపట్టిన నీటి

కుంటలు, చెక్ డ్యాములలో 80% నీరు వుండి రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడటమే గాక భూగర్భజలాలు అభివృద్ధి చెందాయని, సంస్థ చేపట్టిన కార్యక్రమాలపై రైతులందరూ చాలా సంతోషంగా వున్నారని సామాజిక తనిఖీ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ శ్రీ వెంకటేష్ నాయక్ మహిళా అభివృద్ధి సంస్థ సిబ్బందిని కొనియాడారు.

మహిళా అభివృద్ధి సంస్థ రామసముద్రం మండలంలో చాలా పారదర్శకతతో కార్యక్రమాలు చేపడుతున్నదని, ప్రజా ప్రతినిధులు, రైతుల భాగస్వామ్యంతో వివిధ రకాల వాటర్ షెడ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని వారి సిబ్బంది కృషి చాలా ప్రశంసనీయమని మండల అభివృద్ధి అధికారి శ్రీ వెంకట సిద్దయ్య అన్నారు.

**అన్ని మైక్రో వాటర్‌షెడ్ల పరిశీలన**

రామసముద్రం మైక్రో వాటర్ షెడ్ పరిధిలో జీవనో పాధుల క్రింద (9% నిధులలో) మొదటి విడతలో ఆవులను, గొర్రెలను కొనుగోలు చేయుటకు, కిరాణా షాప్‌ను నిర్వహించుటకు 12 మందికి రూ.3,25,000/- లను రుణంగా ఇచ్చినట్లు రికార్డులలో వుంది. ఈ 12మంది లబ్ది దారులను వారి ఇంటి వద్ద కలసి విచారించగా తమకు ఇచ్చిన సొమ్ముతో ఆవులను, గొర్రెలను కొనుగోలు చేసి, కిరాణా షాప్‌ను నిర్వహించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ లబ్ది పొందుతున్నామని రైతులు సంతోషం వ్యక్తపరిచారు. అంతేగాక మైక్రో వాటర్‌షెడ్ పరిధిలో చేపట్టిన ఫారం పాండులు, డగ్‌ఔట్ పాండులు, రిపేరు చెక్ డ్యాములు,







మహిళా అభివృద్ధి సంస్థ చేపట్టిన కార్యక్రమాల నాణ్యతను సామాజిక తనిఖీ బృందం మెచ్చుకోవడం చాలా అభినందనీయమని, గతంలో కూడా తాను మహిళా అభివృద్ధి సంస్థ చేపట్టిన కొన్ని చెక్ డ్యాములను, ధాన్యపు కళ్ళాలను పరిశీలించానని, వాటినాణ్యత చాలా బాగా వున్నదని. ప్రతి వాటర్ షెడ్ కమిటి నెలనెల సమావేశం నిర్వహించి వాటర్ షెడ్ కార్యక్రమాల గురించి చర్చించడం చాలా అభినందనీయమని భవిష్యత్‌లో ఇలాంటి కార్య క్రమాలు మరిన్ని చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ, చిత్తూరు అదనపు సంచాలకురాలు శ్రీమతి దీక్షా కుమారి ప్రశంసించారు.

పర్కులేషన్ ట్యాంకు పనులను గురించి, నీటి కుంటలలో వర్షపు నీరు వుండడం గురించి వాటర్ షెడ్ అసిస్టెంట్, టి.ఓ, సమక్షంలో రైతులను విచారించగా ఈ పనులను చేయడం వలన నీరు నిల్వవుండడంతో తాము పైపులు వేసుకొని, డీజిల్ మోటారుల ద్వారా నీరు పెట్టుకుని పంటలను పండిస్తున్నామని సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది. పనులు కుడా నాణ్యతతో చేసినట్లు జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ గుర్తించారు.

వాటితో పాటు 16 మంది రైతులకు పండ్ల తోటల పెంపకం పథకం కింద మొక్కలు ఇవ్వడం జరిగింది. ఈ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించగా రైతు పొలాలలో

మొక్కలు నూరు శాతం బ్రతికి వున్నవి. తాము పండ్ల తోటల పెంపకం ద్వారా లబ్ధి పొందుతున్నామని క్షేత్రస్థాయి రైతులు సంతోషాన్ని వ్యక్తపరచినట్టు జిల్లా రిసౌర్సు పర్సన్ శ్రీ జి.రవికుమార్ వివరించారు.

చొక్కాండ్లపల్లి మైక్రో వాటర్ షెడ్‌లో సహజ వనరుల యాజమాన్యంలో భాగముగా ఏర్పాటు చేసుకున్న డగ్‌ఔట్ పాండులు, ఫారం పాండులు, పెర్కులేషన్ టాంకులలో నీరు నిల్వవుండడంతో వ్యవసాయ పనులు చాలా బాగా జరుగుతున్నాయని, పండ్ల మొక్కల పెంపకమునకు 30 మందికి చెట్లు ఇవ్వగా నలుగురి పొలాలలో 95% మొక్కలు, మిగిలిన వారి పొలాలలో 90% మొక్కలు బ్రతికి వున్నట్లు గుర్తించడం జరిగిందని డి.ఆర్.పి పి.ఎన్.రాజేష్ తెలిపారు.

కుదురు చీమనపల్లి మైక్రో వాటర్‌షెడ్‌లో ఫారం పాండులు, డగ్‌ఔట్ పాండులు, రిపేరు పెర్కులేషన్ టాంకు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించగా మొత్తం నీటితో నిండి వున్నాయని, ఈ పనులు తమకు చాలా ఉపయోగకరముగా ఉన్నవని రైతులు తమ సంతృప్తిని తెలియ జేశారని డి.ఆర్.పి. ఎం.శ్రీనివాసులు వివరించారు.

మూగవాడి మైక్రో వాటర్‌షెడ్‌లో మూగవాడి గ్రామ సమాఖ్యలో 28 మందికి రూ.5,10,000లను లోన్ రూపములో ఇవ్వడం జరిగింది. అందులో 23 మందికి ఆవుల కొనుగోలుకు, ఒకరికి ఆటో రిపేరుకు, నలుగురికి గొర్రెల కొనుగోలుకు ఇవ్వడం జరిగింది. వీరి ఇళ్ళకు వెళ్ళి పరిశీలిస్తే, వారి వద్ద ఆవులు, గొర్రెలు, ఆటో వున్నాయని, వారు వాటితో అదనపు ఆదాయం పొందుతూ, రుణ చెల్లింపు చేస్తున్నారని డి.ఆర్.పి శ్రీ ఎన్.కిషోర్ సంతోషం వ్యక్తం చేశారు. అంతేగాక 36 మందికి గడ్డిపెంపకం కొరకు 2014 లో ఆర్థిక సహాయం అందించినట్టు రికార్డుల్లో వున్నదానిని గమనించి పరిశీలించగా, గడ్డిపెంపకం జరుగుతున్నదని, గడ్డి పెంపకంతో అవులకు మేతకు కొరత లేకుండా ఉందని, గడ్డి పెంపకం వలన చాలా ఉపయోగం వున్నట్టు రైతులు సంతోషం వ్యక్త పరిచారని శ్రీ కిషోర్ తెలిపారు.

కురిజల మైక్రో వాటర్‌షెడ్ లో మొత్తం 27మంది రైతు పొలాలలో గడ్డి పెంపకం పనులు చేసినట్లు రికార్డుల్లో వున్నది.



ఈ పనులను టి.ఓ.వాటర్ షెడ్ సహాయకులు, రైతుల సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా రైతు లందరూ ఈ గడ్డి పెంపకం పనులు చేసినట్లు గుర్తించడం జరిగింది. ఈ గడ్డి పెంపకం పనులు ఉపయోగకరంగా ఉన్నవని రైతులు తెలియజేశారని డి.ఆర్.పి శ్రీ వై.ఏడు కొండలు వివరించారు.

ఉలపాడు మైక్రో వాటర్‌షెడ్ లో మొత్తం 26 ఫారం పాండులు, డగ్‌ఔట్ పాండులు చేయడం జరిగింది అందులో 19 పాండులలో వర్షపు నీరు నిండుగా వుండి రైతులకు పూర్తిగా ఉపయోగకరంగా వున్నవి. అందులో మూడు పాండులందు రైతులు చేపల పెంపకం కూడా చేస్తున్నారు.

అందులో శ్రీ టి.రామకృష్ణ అనే రైతు తన పొలంలో డగ్ ఔట్ పాండును నిర్మించుకొని దాని చుట్టూ రాతి కట్టడం నిర్మించుకొని అందులో నుండి వచ్చే ఊట నీటితో ఆయిల్ ఇంజన్ సహాయంతో టమేటో పంటలు సాగు చేసుకొని ఇప్పటివరకు మూడు లక్షల రూపాయలు సంపాదించినట్లు సంతోషంతో తెలిపారని డి.ఆర్.పి శ్రీ జి.ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు.

ఈ సామాజిక తనిఖీ, సమీక్ష ఒకవైపు వాటర్‌షెడ్ కార్యక్రమాలపై రైతులలో నమ్మకాన్ని పెంపొందించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు అవగాహన పెరగడంతో పాటు, మరోవైపు మహిళా అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై ప్రజలలో వున్నవిశ్వాసం మరింత పెరిగి భవిష్యత్‌లో సంస్థ చేపట్టే వివిధరకాల కార్యక్రమాల ద్వారా మరింత లబ్ధి పొందుతారని, ఆదర్శ రైతులుగా ఎదుగుతారని ఆశిద్దాం. ■

మనిషికి వ్యక్తిత్వం వున్నట్లే దేశానికీ, జాతికీ ప్రత్యేక వ్యక్తిత్వం వుంటుంది; దాన్ని పరిరక్షించుకోకుంటే ఆ జాతి నశిస్తుంది

# ఆదర్శానికే ఆదర్శం యుగంధర్ జీవితం !

## అరుదైన ఐఏఎస్...పేదలకు, దివ్యాంగులకు నిరుపమాన సేవ...నిరాడంబరతకు చిరునామా !!



**ఆ**యన ఆరడుగులకు మించిన పొడగరి! ఆయన వ్యక్తిత్వం అంతకు ఎన్నెన్నో రెట్లు మిన్నగా, గిరిశిఖరంలా సమున్నతం. పొడవు వల్ల కొంత సన్నగా కనిపించినా ఆయన మరీ బక్కపలచటి మనిషేం కాదు. తాను నమ్మిన సిద్ధాంతాన్ని, తాను మంచిదనుకున్న విధానాన్ని ఆచరించడంలో, ఆచరింపజేయడంలో నిష్కర్షగా ముందడుగు వేయడంతప్ప, రాజీపడి వెనకడుగు వేయడం ఎరుగని ముక్కు సూటి మనిషి. పేదరికంపట్ల, పేదల సాధికారత ఆవశ్యకతపట్ల తేలికభావంతో వుండేవారంటే ఆయనకు పరమ చిరాకు. అటువంటివారు ఎవరైనా, ఎంతవారైనా వారిపట్ల తన అసహనాన్ని దాచుకోలేని ధర్మాగ్రహం ఆయనది.

ఏ పదవిలో వున్నా, ఏ స్థాయిలో వున్నా పేదల సంక్షేమం కోసం అహర్నిశలు పరితపించి, అనేక పథకాలను రూపొందించి, వారి జీవితాలలో వెలుగులు నింపడానికి అవిశ్రాంతంగా కృషిచేసిన మహనీయుడు ఆయన. నూటికొక్కడు, కోటికొక్కడు అన్నట్టు తన ఉద్యోగ జీవితమంతా, పదవీ విరమణానంతరం దాదాపు మరణ పర్యంతం కూడా పేదలతోడిదే లోకంగా, పేదల పెన్నిధిగా జీవించిన అతికొద్దిమంది ఐఏఎస్ అధికారులలో ఆయన పేరెన్నికగన్నవాడు. ఆయనే సెప్టెంబర్ 13వ తేదీన తన 82వ ఏట హైదరాబాదులో కన్నుమూసిన శ్రీ బుక్కాపురం నాదెళ్ళ యగంధర్ !

ఆడంబరం, పటాటోపం, ఆర్భాటం, ప్రచారం బొత్తిగా గిట్టని శ్రీ యుగంధర్‌ను గురించిన వ్యక్తిగత విశేషాలు అంతగా ఎవరికీ తెలియవు. ఆయన అనంతపురం జిల్లాకు చెందిన వారని,బుక్కాపురం ఆయన స్వగ్రామమని చెబుతారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చదువుకుని మొదట కొంత కాలం లెక్చరర్గా పని చేశారట.

అనంతరం ముందు ఐపిఐస్‌కు ఆ తర్వాత ఐఏఎస్‌కు ఎంపిక అయ్యారట. కలెక్టర్‌గా మొదలుపెట్టి ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ ఎం ఎఫ్), ప్రధాని కార్యాలయం, ప్రణాళికా సంఘం వంటి ఎన్నో ఉన్నతోన్నత సంస్థలకు ఆయన సేవలందించారు. పేదలు, దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపడమే జీవితాశయంగా పెట్టుకున్న శ్రీ యుగంధర్ అందుకోసం వాసన్, కమిట్‌మెంట్స్ వంటి సంస్థలను నెలకొల్పారు. స్వయంసహాయ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయడానికి ఏర్పడిన ఏపిమాస్‌తో పాటు అనేక స్వచ్ఛంద సంస్థలకు తోడ్పాటు అందించారు.

అంతకంటె మిక్కిలిగా ఆయన సమాజానికి చేసిన మహోపకారం కొందరు ఐ ఏ ఎస్ అధికారులలో, ఎన్ జి ఓ ల ప్రతినిధులలో, ఇతర మరికొందరిలో తన మాదిరిగా ఆలోచించి తపనపడగలిగే స్ఫూర్తిని రగిలించడం. ఎంతటి మహనీయులైనా తర తరాలుగా పేరుకుపోయిన సామాజిక కాలుష్య క్షాళన ఏ ఒక్క వ్యక్తితోనో, ఏ ఒక్క రోజులోనో అయ్యేది కాదు. ఆదర్శానికే ఆదర్శంగా జీవించిన శ్రీ యుగంధర్‌నుంచి స్ఫూర్తిపొందిన వారు కొద్దిమందే అయినా, 'గంగిగోవు పాలు గంటెడైనను చాలు ...' అన్నట్టు ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళ గలిగితే ఈ సమాజంలో ఆయన నిత్య సజీవుడే!

అక్టోబరు 2019

'నాస్తి తేషాం యశ:కాయో జరా మరణజం భయం'! కీర్తి శరీరానికి మరణమెక్కడిది? ముసలితనమెక్కడిది? ■

నిన్ను నీవు తెలుసుకోవడం , తెలుసుకుని మలచుకోవడం వివేకానికి మొదటి మెట్టు

# రైతుసంస్థల బలోపేతంపై జాతీయ సదస్సు !

– ఎస్. రామలక్ష్మి

గుజరాత్‌లోని ఆనంద్ కేంద్రంగా పనిచేస్తున్న ఇర్మా (గ్రామీణాభివృద్ధి యాజమాన్య సంస్థ) అనుబంధ సంరక్షక సంస్థ (ఇన్‌క్యుబేటర్) 'ఐ సీడ్ ' నేతృత్వంలో 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్), నాఫ్‌పో, స్కిల్ గ్రీన్ గ్లోబల్, జి ఐ సి – ఇండియా, కేంద్ర విజ్ఞాన, సాంకేతిక వ్యవహారాల శాఖ సంయుక్త భాగస్వామ్యంలో 'రైతు సంస్థలనుబలోపేతం చేయడం' అనే అంశంపై ఇర్మా కార్యాలయంలోని మల్టీపర్పజ్ హాలులో జాతీయ సదస్సు జరిగింది.




**ఆశయాలు**

- ⇨ సదస్సులో వ్యక్తమయ్యే కీలక భాగస్వాముల ఆలోచనల ప్రాతిపదికగా రైతు సంస్థల నిర్వహణపై రాబోయే కొన్ని సంవత్సరాలకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించడం
- ⇨ ఎఫ్ పి ఓ లు (వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థలు) ఎదుర్కుంటున్న కొన్ని నిర్దిష్టమైన సవాళ్ళపై కలసికట్టుగా ఆలోచించి మరింత సమర్థంగా వ్యవహరించడంకోసం భాగస్వామ్యాలను మరింత పటిష్ఠపరచడం. పెట్టుబడులు లేదా అండదండల పరిమాణం, ఇటు ఎఫ్ పి ఓ లు, అటు ప్రోత్సాహక సంస్థల సామర్థ్యాల పెంపుదలలో ఎదురయ్యే సవాళ్ళ కోణంలో ఈ అంశాన్ని పరిశీలించవలసి వుంటుంది.
- ⇨ ప్రస్తుతం అనుసరిస్తున్న సంస్థల నిర్మాణ ప్రక్రియల తీరుతెన్నులపైన, ఎఫ్‌పిఓ లపై సాగుతున్న పరిశోధనల స్థితిగతులపైన దృష్టి కేంద్రీకరించి సదస్సు చర్చించాలి
- ⇨ జాతీయ స్థాయిలో, ప్రాంతీయ స్థాయిలో (గుజరాత్, దాని పరిసర రాష్ట్రాలలో) కూడా భవిష్యత్తులో కలసికట్టుగా చేయవలసిన కార్యక్రమాల గురించి నిర్దిష్టమైన సలహాలను అందించడం.

ఏప్రిల్ 2019

**శిక్షకుల కరదర్శిని**

'భారత వ్యవసాయ నైపుణ్యాల మండలి' (అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా – ఏ ఎస్ సి ఐ) మార్గదర్శకాలకు





క్షమాపణ చెప్పడం అంటే తప్పు చేసినట్టు ఒప్పుకోవడం కాకపోవచ్చు , స్నేహ బంధాన్ని గౌరవించడం కావచ్చు



అనుగుణంగా రూపొందించిన 'శిక్షకుల కరదర్శిని'ని సదస్సులో ఆవిష్కరించారు. హరిత నవీకరణల కేంద్రం (గ్రీన్ ఇన్నొవేషన్ సెంటర్ – జి ఐ సి) కార్యక్రమంలో భాగంగా స్కిల్ గ్రీన్ గ్లోబల్, ఎన్ ఎస్ ఎఫ్ ఐ (భారత నైపుణ్యాభివృద్ధి సంస్థ) సహ భాగస్వామ్యంలో ఈ కరదీపికను రూపొందించారు. ఎఫ్ పి ఓ లకు అనువైన పర్యావరణ వ్యవస్థల రూపకల్పనలోను, సలహా సంప్రతింపులలోను సహకారం అందిస్తున్న వృత్తి, ఏ ఎస్ ఏ, ఏ కె ఆర్ ఎస్ పి, ఎస్ పి ఎస్, ఎఫ్ డబ్ల్యు డబ్ల్యు బి వంటి కీలక సంస్థలకు చెందిన 35 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఈ సదస్సు రెండు ప్రధాన విభాగాలుగా సాగింది. మొదటి విభాగంలో 'శిక్షణ, సంస్థాగత నిర్మాణం, ఆర్థిక వ్యవహారాలలో రైతు సంస్థలను పటిష్ఠపరచడం: సమస్యలు, సవాళ్ళు' అనే అంశాలపై చర్చలు సాగాయి. ఇందులో ఎఫ్ పి ఓ లలో సంస్థాగత నిర్మాణం సెషన్‌కు మహిళాభివృద్ధి సొసైటీ ఎం డి, సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ విభాగంలో 'సామర్థ్య నిర్మాణం, శిక్షణలు, అనుసరిస్తున్న పద్ధతులు, ఎదురవుతున్న సవాళ్ళు, ఎఫ్ పి ఓల సంస్థాగత నిర్మాణంలో నవీకరణలు' అనే అంశంపై మహిళాభివృద్ధి సొసైటీ కన్సల్టెంట్ శ్రీమతి ఎస్ రామలక్ష్మి ప్రెజెంటేషన్ చేశారు.

సదస్సు రెండవ విభాగం ఎఫ్ పి ఓ లను బలోపేతం చేయడానికి అనుసరించవలసిన విధానాలు, మార్గదర్శకాల గురించి, ఎస్ ఎఫ్ ఏ సి ఏర్పాటుచేసిన నిపుణుల బృందానికి చేయవలసిన సిఫారసుల గురించి సాగింది.

సదస్సు ముగిసిన తర్వాత శ్రీ సి ఎస్ రెడ్డి ఎస్ హెచ్ జి లు, ఎఫ్ పి ఓ ల అనుసంధానాన్ని గురించి ఇర్మా విద్యార్థులతో సమాలోచనలు జరిపారు. ■






నిన్ను పదేపదే వేధించే వారివల్ల నీ ఆత్మబలం పెరుగుతున్నట్టు , వారి బలం క్షీణిస్తున్నట్టు







*ప్రపంచ సహకార సదస్సులో వివిధ ప్రతినిధులతో శ్రీ సి ఎస్ ...ప్రసంగిస్తున్న శ్రీమతి వందనా శివ*

# ప్రపంచ సహకార సదస్సులో సి.ఎస్. ప్రసంగం!

**నవంబర్ 2019**

**2**019 అక్టోబర్ 14-17 తేదీలలో ఆఫ్రికా ఖండంలోని రవాండాకు చెందిన కిగాలి నగరంలో 'ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయెన్స్' (ఐ సి ఏ) ఆధ్వర్యంలో 'సహకార సంస్థలు అభివృద్ధి కోసం' అనే అంశంపై ప్రపంచ సదస్సు జరిగింది. ఈ సదస్సులో 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్) ఎండి, సి ఇ ఓ శ్రీ సివిఎస్ రెడ్డి ఆహ్వానిత ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన వెయ్యి మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సులో శ్రీ సి ఎస్ రెడ్డి అక్టోబర్ 15 వ తేదీన 'మహిళా సాధికారత- సుస్థిరాభివృద్ధి అగ్రగామి' అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన 'లైంగికసమానత్వం'సాధనకు దోహదకారిగా మహిళల ఆర్థిక, రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంపొందించడంలో సహకార వ్యవస్థ నమూనా ఏవిధంగా మెరుగైన తోడ్పాటును అందించ గలుగుతున్నదో శ్రీ రెడ్డి తన ప్రసంగంలో వివరించారు.

విధాన రూపకర్తలు, సంస్థల ప్రతినిధులు, సహకార ఉద్యమభాగస్వాములు, సామాజిక సంస్థల ప్రతినిధుల మధ్య పరస్పర అవగాహనాపూరిత వాతావరణంలో సంబంధిత అంశాలపై ఎటువంటి అరమరికలు లేకుండా స్వేచ్ఛగా చర్చలు జరగాలన్నది ఐసిఏ ఆశయం. అందుకనుగుణంగా ప్లీనరీ సమావేశాలు, చర్చాగోష్ఠులు, ప్రాధాన్యతాంశాలపై సెమినార్లు మొదలైన వాటిని ఈ సదస్సులో నిర్వహించారు. భారతదేశానికి చెందిన ప్రపంచ ప్రసిద్ధ పర్యావరణ ఉద్యమకారిణి, ప్రపంచ మంతటా ఆకలికి తావులేని ఆహారభద్రత ఏర్పడాలన్న ఆశయ శీలి, మేధావి శ్రీమతి వందనా శివ కూడా ఈ సదస్సులో ప్రసంగించడం ఒక విశేషం. ■






**ఆచరణ తగ్గి ఆకాంక్ష పెరిగితే అది తీరని ఆందోళన ; ఆకాంక్షను మించి ఆచరణ ముందడుగేస్తే అది విజయం**

# 'మార్పు'తో గర్భవతులు, బాలింతల ప్రవర్తనలో ఎంతో మార్పు

– డాక్టర్ ఎం.నాగిరెడ్డి

**'మా**ర్పు' కార్యక్రమాల నిర్వహణపై మూడు నెలలకు ఒకసారి జరిగే భాగస్వామ్య సంస్థల (స్టేక్ హోల్డర్స్) సమావేశాల్లో భాగంగా తిరుపతి మెప్మా కార్యాలయంలో స్టేక్ హోల్డర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో



మహిళాభివృద్ధి సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ కె. పద్మావతి గారు, మెప్మా పిడి యం.డి. జ్యోతిగారు, ఐసిడిఎస్ సిడిపిఒ సుధారాణి గారు, మెప్మా టిఇ ఎస్. సోముకుమార్ గారు, మెప్మా టిఇ జి. శ్రీరాములు గారు, మెప్మా టిఇ ఎస్. కృష్ణవేణి గారు, 'మాస్' సిబి స్పెషలిస్ట్ కామాక్షి చదలవాడ గారు, 'మాస్' పి ఓ శ్రీ ఎం. నాగిరెడ్డి గారు, మెంటార్స్, హెల్త్ ఫెసిలిటేటర్స్ (హెచ్ ఎఫ్ లు), ఎస్ఎల్ఎఫ్ లీడర్లు పాల్గొన్నారు.

తొలుత పద్మావతి గారు 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్) చేపడుతున్న కార్యక్రమాలను గురించి వివరించారు. టిఎల్ఎఫ్ లీడర్లు క్షేత్ర స్థాయిలో చూసిన విషయాలను, వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

ఐసిడిఎస్ సిడిపిఓ సుధారాణి గారు మాట్లాడుతూ, 'మార్పు' ప్రాజెక్ట్ వచ్చిన తరువాత గర్భిణీలలో హిమోగ్లోబిన్ శాతం పెరిగిందని, గర్భిణులు, బాలింతలు తీసుకొనే ఆహారంలో సానుకూలమైన మార్పు వచ్చిందని, బాలామృతం తీసుకొని వెళ్ళి పిల్లలకు పెడుతున్నారని, ఈ విధంగా ఈ ప్రాజెక్ట్ చాలా బాగా పని చేస్తున్నదని, అందువల్ల తమ పని చాలా సులభం అయ్యిందని 'మార్పు' ప్రాజెక్ట్ తీరును ప్రశంసించారు.

ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.నాగిరెడ్డి గారు మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు ఐదు నెలలో 'మహిళాభివృద్ధి సొసైటీ' పని చేస్తున్న 15 ప్రాంతాలలో చేపట్టిన కార్యక్రమాలను, ఛేంజ్ ఏజెంట్స్ శిక్షణ, గుప్పెడు బియ్యం కార్యక్రమం, ఎస్



ఎల్ ఎఫ్ ప్రత్యేక సమావేశాలు, ఆహార వైవిధ్యత పై ప్రచారం వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఫిబ్రవరి 2020

తరువాత పి.ఓ.నాగిరెడ్డి గారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌ను సంఘాలు, సమాఖ్య ద్వారా మరింత ముందుకు తీసుకువెళ్ళాలని కోరారు. సంఘాలు, సమాఖ్యలు ప్రతి నెల జరిపే సమావేశాలలో దీనిని ఒక అజెండా అంశంగా పెట్టుకొని ఆరోగ్యం, పోషణ గురించి మాట్లాడుకోవాలని, లైంగికపరమైన అడ్డంకులను తొలగించి గర్భిణులు, బాలింతలు మెరుగైన పోషణ పొందే విధంగా చూడవలసిన భాధ్యత వారిపైన ఉందని పేర్కొన్నారు.

మెప్మా టి ఇ శ్రీ ఎస్. సోముకుమార్ మాట్లాడుతూ ఈ రెండురోజుల అవగాహన పర్యటన తమకు చాలా ఉపయోగంగా వుందని, ఆరోగ్య కార్యకర్తలు గృహ సందర్శన లకు వెళ్ళి ఏమి చెప్తారు, గర్భిణులు, బాలింతలకు కౌన్సిలింగ్ ఎలా ఇస్తారు, వాళ్ళ ప్రవర్తనలో ఎంతటి మార్పు వచ్చిందో తాము ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నామని వివరించారు.

### గర్భిణులు, బాలింతల ప్రతిస్పందన

మార్పు కార్యక్రమం జి హెచ్ ఎం సి హైదరాబాదు తో పాటు ఒంగోలు , తిరుపతి పట్టణాలలో కూడా ఏపిమాస్ నిర్వహణలో అమలు జరుగుతున్నది. ఈ కార్యక్రమం వల్ల తమకు కలిగిన ప్రయోజనాల గురించి ఒంగోలుకు చెందిన కొందరు గర్భిణులు, బాలింతలు తెలియజేశారు. ఆ వివరాలను చూద్దాం.

నేను 7 నెలల గర్భవతిని. నాకు రక్తంలో హిమోగ్లోబిన్ 8 గ్రాములు మాత్రమే వుండేది. కోడిగుడ్డు తినడం అలవాటు లేని నేను రోజూ ఒక గుడ్డు తినడం మొదలు పెట్టి, బెల్లం తీసుకుంటూ, రోజూ పాలు త్రాగుతూ ఆహార వైవిధ్యత ఉన్న తిండి తిన్నాను. దానివలన 9వ నెల వచ్చేటప్పటికి ఇపుడు 10 గ్రాములకు పెరిగింది.

*– కవిత, పాపకానీ, ఒంగోలు*

నాకు 7 నెలల బిడ్డ ఉంది 6వ నెల నిండగానే బిడ్డకు అన్నం పెట్టమని పక్కన వాళ్ళు చెప్పినా పాలు ఉన్నాయి అని పట్టించుకోలేదు. కానీ మార్పు ప్రాజెక్ట్ వాళ్ళు వీడియో చూపించి బిడ్డకు అదనపు ఆహారం ఎందుకు పెట్టాలి, పెట్టక పోతే బిడ్డ ఎదుగుదల ఎలా ఉంటది అనేది తెలియ జేశారు. మా ఇంటికి వచ్చి ఆహారం ఎలా కలపాలి, ఎంత పెట్టాలి అని నేర్పించారు ఇపుడు ప్రతిరోజు అలాగే పెడుతున్నాను.

*– కీర్తి, తూర్పు క్రిస్టియన్‌పాలెం, ఒంగోలు*

నాకు 9 నెలల బాబు, నా పాలు ఇస్తూ అన్నం మాత్రమే పెట్టేదాన్ని. మొన్న మార్పు వాళ్ళు పిల్ల తల్లులందరికి మా ఏరియాలో ఒక మీటింగ్ పెట్టి ఎలాంటిపిల్లలకు ఎలాంటి ఆహారం పెట్టాలి, ఒకే రకం కాకుండా అన్ని ఆహార పదార్థాలు, పండ్లు ఇప్పటినుండి పెట్టాలని తెలుసుకున్నాను. ప్రతిరోజు బొప్పాయి కానీ జామకాయ కానీ ఇలాంటి ఏదో ఒక పండు తినిపిస్తున్నాను. మార్పు సిబ్బందికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు ధన్యవాదాలు.

*– రేణుక, సత్యనారాయణపురం వెస్ట్*

సుకన్య అనేగర్భవతికి పురిటి నొప్పులు వస్తుంటే ఇంట్లో వాళ్ళు మాములు నొప్పి అని పట్టించుకోలేదు, సమయానికి నేను, అందుబాటులో ఉన్నాను విషయం తెలుసుకుని ఆసుపత్రి కి తీసుకెళ్ళాను. డాక్టర్ గారు ఉమ్మనీరు పోయింది అని వెంటనే ఆపరేషన్ చేసి తల్లి బిడ్డను కాపాడారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వడానికి తల్లికి సహాయం చేశాను. తరువాత కుటుంబ సభ్యులందరు కూడా నాకు సంతోషంగా థాంక్స్ చెప్పడం నేను మర్చిపోలేని సంఘటన

*– బి. ప్రేమావతి, మార్పు కార్యకర్త – జయప్రకాశ్ కాలనీ.*

నా పాపకు 4 నెలలు నేను బిడ్డ ఆరోగ్యం కోసం పథ్యం ఉండేదాన్ని, ప్రత్యేకంగా ఎలాంటి ఆహారం తినేదాన్ని కాదు అపుడపుడు పాప ఉన్నట్లుండి ఏడుస్తుండేది, ఇంట్లో వాళ్ళు కూడా ఏమి చెప్పేవారు కాదు,

మార్పు ప్రాజెక్ట్ నుండి వచ్చిన ఫాతిమా ఈ విషయం తెలుసుకుని, పాలు చాలకపోవడం వాళ్ళు కూడా పాప ఏడ్చే సందర్భాలు ఉంటాయని చెప్తూ బాలింత మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటేనే బిడ్డకు అవసరమైన, పుష్టికరమైన పాలు వస్తాయి అని అవి ఎదుగుదల ఆరోగ్యంగా ఉంటది అని, నాకు నా భర్తకు నచ్చచెప్పింది, ఇపుడు మా ఆయన పాలు ఉత్పత్తి అయ్యే ఆహారం కొనుక్కుని వచ్చి మరీ పెడుతున్నారు, బిడ్డ కూడా ఏడవకుండా నిద్ర పోతుంది.

*– ఉష, త్రోవగుంట, ఒంగోలు.*

నేను 9 నెలల బిడ్డకు తల్లిని ఇంట్లో అన్ని పనులు చేసుకుని ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తినేసరికి 11.00 గంటల అయ్యేది. ఉష అక్క (మార్పు కార్యకర్త) మా ఇంటికి వచ్చి వచ్చి ఇలా ఇంతసేపు కాళీ కడుపుతో ఉండకూడదు అని బిడ్డకు పాలు ఇచ్చే తల్లికి అసలు మంచిది కాదు అని చెప్పింది. ఎంత పని ఉన్నా కనీసం సింపుల్‌గా చేసుకునే ఏదో ఒక అల్పాహారం కానీ పాలు,రాగిజావ లాంటివి తాగి పని చేసుకుంటే మంచిదని సలహా ఇచ్చింది. అప్పటినుండి ఉ దయాన్నే బెల్లం, పాలు కలిపి చేసిన రాగిజావ తాగినాకనే ఇంట్లో పని మొదలు పెట్టుకుంటున్నా, కొంచెం హుషారుగా కూడా ఉంటుంది, బాబుకి కూడా త్రాగిస్తున్నాను.

*– బొచ్చు పవిత్ర –గుడిమెళ్ళపాడు*

■

# జి4 ప్రాజెక్టులో రైతు సంఘాల బలోపేతం

– సి. రాజశేఖర్ రెడ్డి

అనంతపురం జిల్లా నల్లమాడ మండల ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా వర్షాలు లేక వ్యవసాయం దెబ్బ తింటున్న సమయంలో 'మహిళా అభివృద్ధి సొసైటి' (మాస్) వాటర్ షెడ్, జి4 ప్రాజెక్టలను ఆ ప్రాంతంలో చేపట్టింది. వాటర్ షెడ్‌లో భాగంగా 400మంది రైతులకు 1000 ఎకరాలలో మామిడి మొక్కలను సరఫరా చేసి మూడు







నెలలపాటు మొక్కల పెంపకానికి అయిన ఖర్చులను చెల్లించడం జరిగింది. నీటి నిల్వ పనులను కూడా చేపట్టింది. వాటర్ షెడ్‌తో పాటు జి4 ప్రాజెక్ట్‌లో భాగంగా 8 గ్రామ పంచాయతీలలో 109 రైతు సంఘాలు, 8 గ్రామ రైతు సంఘాలు, మండల స్థాయిలో మండల రైతు సమాఖ్యను ఏర్పాటు చేసింది. గ్రామ రైతు సంఘాలను, మండల రైతు సమాఖ్యను మ్యాక్స్ చట్టం క్రింద రిజిస్ట్రేషన్ చేశారు. మొత్తం 1040 మంది రైతులు సభ్యులుగా చేరి, వాటాధనం చెల్లించారు. గ్రామ రైతు సంఘం సొంత నిధులతో, జి4 ప్రాజెక్ట్ నిధులతో పశువుల దాణాను, వేపపిండిని,ఎరువులను సరఫరా చేశారు. ప్రతి రైతు సంఘానికి రూ. 10,000 రివాల్వింగ్ ఫండ్‌ను 'వెలుగు' పథకం ద్వారా యిచ్చారు. రైతు సంఘంలోని సభ్యులకు సేంద్రియ పద్ధతులలో పంటలు పండించడం పైన, సంఘాల ప్రాముఖ్యత పైన శిక్షణలిచ్చారు. అవగాహన పర్యటనలకు తీసుకు వెళ్ళారు. గ్రామరైతు సంఘాలలో రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలను సరసమైన అద్దెకందిస్తున్నారు. నల్లమాడ మండల సమాఖ్యకు జి4 ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటి వరకు పశువులదాణా కోసం 1,50,000/- ర్యాక్స్‌కోసం రూ. 48,000/-, వేరుశనగ డికార్టికేటర్ కోసం రూ 3,03,200/-, ఎఫ్ పి ఓ గోడౌన్ మరమ్మతు కోసం రూ. 30,000/- జి 4 ప్రాజెక్ట్ మంజూరు చేసింది.

**ఏప్రిల్ 2020**

**మండల స్థాయిలో ఇప్పటివరకు జరిగిన వ్యాపారం: వన విత్తన కేంద్రం – ఎఫ్ పి ఓ సొంత వ్యాపారం**

| సంవత్సరం | నెల | వేరుశనగ మొత్తం రైతుల సంఖ్య | మొత్తం బస్తాలు | నవధాన్య మొత్తం రైతుల సంఖ్య | మొత్తం కిట్స్ |
|---|---|---|---|---|---|
| 2016–2017 | రబీ | 54 | 152 | | |
| | ఖరీఫ్ | 175 | 661 | 230 | 500 |
| 2017–2018 | రభీ | 193 | 574 | | |
| | ఖరీఫ్ | 302 | 1103 | 522 | 1000 |
| 2019–2020 | రబీ | 6 | 120 | ఎఫ్‌పిఓ సొంత నిధులతో చేసినది | |

ఆదర్శమైన పనికోసం చేసే ప్రయత్నంలో వేయి సార్లు ఓటమి చవిచూసినా మరో మారు ప్రయత్నించండి

**కందుల వ్యాపారం(మార్క్ ఫెడ్, నాఫెడ్ సహకారంతో)**

| సంవత్సరం | రైతులు | బస్తాలు | క్వింటాల్స్ | రైతులు పొందిన నగదు | ఎఫ్ పి ఓ కు వచ్చిన కమిషన్ |
|---|---|---|---|---|---|
| 2017-2018 | 348 | 7042 | 3521 | 1,91,89,450 | 184000 |
| 2019-2020 | 73 | 1445 | 722.5 | ప్రారంభించడం జరిగింది | |

**పశువుల దాణా అమ్మకం**

| సంవత్సరం | కొన్న బస్తాలు | అమ్మిన బస్తాలు | కొన్న రైతులు | ఎఫ్ పి ఓ కు రాబడి | ఒక్కొక్క బస్తాపై ఆదాయం |
|---|---|---|---|---|---|
| 2019 -2020 | 343 | 295 | 202 | 269500 | 40-50 |

**వేపపిండి అమ్మకం**


| సంవత్సరం | మొత్తం బస్తాలు | అమ్మిన బస్తాలు | కొన్న రైతులు | ఎఫ్ పి ఓ కు రాబడి | ఒక్కొక్క బస్తాపై ఆదాయం |
|---|---|---|---|---|---|
| 2019-2020 | 80 | 50 | 25 | 50×700=35000 | 60 |

**టార్పాలిన్స్ అమ్మకం**

| సంవత్సరం | తెచ్చిన టార్పాలిన్స్ | అమ్మినవి | కొన్న రైతులు | ఎఫ్‌పిఓకు రాబడి | ఒక్కొక్క టార్పాలిన్‌పై ఆదాయం |
|---|---|---|---|---|---|
| 2019-2020 | 132 | 32 | 28 | 32×1600=51200 | 100 |

## పాఠశాలల ప్రహరీ గోడలపై మహనీయుల చిత్రాలు, విశిష్ట సందేశాలు !

**'అ**రబిందొ ఫార్మా ఫౌండేషన్' సహకారంతో 'మహిళా అభివృద్ధి సొసైటీ' ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా పీలేరు మండలంలోని పరిషత్ ప్రాథమిక పాఠశాలల, బైపాస్ రోడ్ (తెలుగు)లలో ప్రహరీ గోడల పైన శాస్త్రవేత్తలు, నోబెల్ బహుమతి గ్రహీతల చిత్ర పటాలను చిత్రీకరించారు. ఈ చిత్రాలను చూసి ఆ పాఠశాలలలో చదువుతున్న బాల బాలికలు, ఉపాధ్యాయులు, ప్రజలు ఆ మహనీయుల గురించి చర్చించి, విశ్లేషించి మానసిక వికాసం పొందుతున్నారు. ఈ పాఠశాలలో 16 చిత్రపటాల చిత్రీకరణకు రూ. 30000/- ఖర్చు చేశారు. ఈ చిత్ర పటములను చూసి పిల్లలు ఆ నాయకులు చేసిన సేవలను, ఆవిష్కరణలను గురించి మరింత నేర్చుకోగలుగుతున్నారు. ఈ కార్యక్రమాన్ని పీలేరు మండలంలోని 12 పాఠశాలలో ఈ విధమైన చిత్రపటాలను పిల్లలకు ఉపయోగకరంగా ఉపాధ్యాయుల సలహా మేరకు గీయించడం జరిగింది. ఈ కార్యక్రమం పట్ల పాఠశాలల పిల్లలు , ఉపాధ్యాయులు అరబిందొ ఫార్మా ఫౌండేషన్ వారికీ, మహిళా అభివృద్ధి సొసైటీ వారికీ ధన్యవాదాలు తెలుపుతున్నారు. ■






# కుంగదీసిన కరోనా, ఆదుకున్న ఏపిమాస్ !

– జె వి క్రిష్ణమూర్తి

మే 2020

కరోనా మహమ్మారి దెబ్బకు జనజీవనం కకావికల మైంది. ఒక్కొక్కరిది ఒక్కొక్కరకమైన వేదన! సహజంగా బడుగు జీవులే ప్రధాన బాధితులు. వైరస్ బారినపడి, లేదా కరోనా సోకుతుందేమోననే భయంతో కొందరు, పూట గడవక ఇంకొందరు. తాము పండించిన పంటను కొనేవారు లేక మరికొందరు, గమ్యంచేరే వీలులేక కొందరు, ఇలా కరోనా అందరికీ ఏవో రకమైన కష్టనష్టాలను తెచ్చిపెట్టింది. లాక్‌డౌన్ తో జనజీవనం స్తంభించిపోయింది. ఒకరిగోడు మరొకరు పట్టించుకునే అవకాశమే లేదు. జరుగుబాటు వున్నవారి పరిస్థితి కొంత మెరుగు. పని లేదు, రాబడిలేదు, నేడు గడవడమెలా అని పేదలు కుమిలిపోతుంటే, ఆరుగాలం పండించిన పంట వెంటనే అమ్ముకోకపోతే కళ్ళెదుటే అది కుళ్ళిపోతుందని, ముఖ్యంగా కూరగాయలు, పండ్లు పండించిన రైతులు విలవిలలాడి పోయారు. ఇక కావలసిన నిత్యావసరాలు దొరకక వినియోగ దారులూ ఇబ్బంది పడ్డారు. కనీవినీ ఎరుగని ఈ దుస్థితిలో అటు ప్రభుత్వాలతోపాటు 'సమాజం నాకేమిచ్చిందని కాక, సమాజానికి నేనేమిచ్చానని' బాధ్యతగా ఆలోచించిన కొందరు విశిష్ట వ్యక్తులు, కొన్ని సేవా సంస్థలు తమకు ప్రాణ ప్రమాదమని తెలిసీ కూడా ఎంతో సేవాతత్పరతతో, అంకితభావంతో మానవసేవకు నడుం బిగించాయి.

వ్యక్తులను సంఘటితపరచి, పేదరికంతో సహా అన్ని సమస్యలను సంఘబలంతో, స్వయంసహాయ మహాసాధనం తో పరిష్కరించుకునేలా రెండు దశాబ్దాలుగా సమాజంలో ప్రేరణ కలిగిస్తూ, మార్గదర్శకత్వం వహిస్తూ, అండగా నిలుస్తూ, సహాయకారి పాత్రను స్వార్థరహితంగా, నిష్కళంకంగా, చిత్త శుద్ధితో పోషిస్తున్న ఏపిమాస్ ఈ ఘోర విపత్తులో సమాజసేవకు ముందుకు రాకుండా ఎలా వుండ గలుగుతుంది? పరోపకారం జీవనాడిగా కలిగిన ఆ సంస్థ, దాని సారథి శ్రీ సి ఎస్ రెడ్డి ఎలా మిన్నకుండ గలుగుతారు? అందుకే, మిగతా సమాజం కరోనా కల్లోలం కలిగించిన దిగ్భ్రాంతినుంచి కోలుకోకముందే ఏపిమాస్ మేలుకుని ఉభయ తెలుగు రాష్ట్రాలలోని తన కార్యక్షేత్రాల నలుదిశలా తన సహాయ హస్తాలను చాచింది. ఉభయ తెలుగు రాష్ట్రాలే కాదు, తన సేవాకార్యక్రమాలతో ముడిపడివున్న ఢిల్లీ, ముంబాయి, బెంగుళూరు మహానగరాలు కూడా ఈ సంక్షోభ సమయంలో ఏదోరూపంలో ఏపిమాస్ సహాయ సహకారాలను అందుకున్నాయి.

ఎవరికి ఏ రకమైన సహాయం అవసరమో ఆ రకమైన సహాయాన్ని ఏపిమాస్ అందించింది. చేయడానికి పనులు లేక, చేతులో డబ్బులులేక,

- **సేవలు అందించిన ప్రాంతాలు:** ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు; తెలంగాణాలో కామారెడ్డి, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం,యాదాద్రి జిల్లాలు
- **లబ్ధిపొందిన కుటుంబాలు:** 4915
- **లబ్ధిపొందిన రైతులు:** 699 మంది
- **వెలకట్టలేని సహాయపు ఆర్థికవిలువ:** కోటి రూ.ను మించి

ఆకలికడుపుతో రగిలే నిరుపేదలకు, వలస కార్మికులకు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలలోని వారికి దాదాపు ఐదువేల మందికి నెలరోజులకు సరిపడా బియ్యం, పప్పు ఉప్పు వంటి నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేసింది. వీటితోపాటు ఆరోగ్య సంరక్షణకోసం 'మాస్కులు, శానిటైజర్లు, సబ్బులు, మహిళలకు నాప్‌కిన్స్ వంటివి కూడా సమకూర్చింది. పోషకాహార విలువలు కలిగిన ఆహారం తీసుకుని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడానికి వీలుగా కొందరు పేదలకు ఉచితంగా ఐదారు రకాల పండ్లు పంచిపెట్టింది. కొనుగోలు శక్తి వున్న వినియోగదారులకు పండ్లప్యాకెట్లను తక్కువ ధరకే విక్రయించింది.

**రైతుబంధు**

ఇక రైతు బంధుపాత్రలో ఏపిమాస్ అద్వితీయమైన స్ఫూర్తిని, కార్యదక్షతను, సంఘటిత శక్తిని ప్రదర్శించింది. తాను, తన భాగస్వామ్యసంస్థలు, దాతృత్వ సంస్థల ప్రోత్సాహ సహకారాలతో పనిచేస్తున్న ఎఫ్‌పిఓలకు ప్రేరణ కలిగించి, కరోనా సృష్టించిన సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుని, అటు స్వామికార్యం ఇటు స్వకార్యం సమర్ధంగా నిర్వహించు కునేలా మార్గదర్శనం చేసింది. కుటుంబాలకు, సంస్థలకు నిత్యం అవసరమైన కూరగాయలను, పండ్లను ప్రభుత్వాల అనుమతితో సమీపంలోని మార్కెట్లకు చేరవేసి, విక్రయింప జేసి రైతుకు, ఇటు వినియోగదారునికి అనుసంధానకర్తగా వ్యవహరించి వారి కష్టాలను తొలగించి గట్టెక్కించింది.

వీటన్నిటికి మించి చిత్తూరు జిల్లాలో టమాటా రైతును సకాలంలో ఆదుకున్న తీరు మరింత అభినందనీయం. చేలనిండా పంట విరగకాసింది.మంచి ఆదాయం వస్తుందని తమ కష్టాలు ఈ ఏడాదైనా కొంతవరకు గట్టెక్కుతాయని ఆశించిన టమాటా రైతు ఆశలపై లాక్‌డౌన్ పిడుగుపాటులా పడింది. నిల్వవుండే పంటకాదు. సకాలంలో అమ్ముకోకపోతే ఆదాయం కాదుకదా అంతా నష్టమే! ధర దారుణంగా పతన మైంది. అదే జిల్లాలో అలా తమ పంటను అమ్మే దారి లేక, కోతఖర్చులు కూడా వెళ్ళవని చేలోనే వదులుకున్న రైతులు ఎందరో వున్నారు. కాని ఏపిమాస్ తన నిర్వహణలోని ఎఫ్‌పిఓ ల పరిధిలో చక్కని ప్రణాళికతో సభ్య రైతులను చైతన్యపరచి, ప్రభుత్వంద్వారా అవసరమైన అనుమతులు సంపాదించి, బెంగుళూరు సమీపంలోని సన్ సిప్ వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ సంస్థతో సంప్రతించి, మార్కెట్‌లో ఇతరులు ఇచ్చే ధరకంటే మెరుగైన ధర చెల్లించేలా ఒప్పించి, కేవలం 18 రోజులలో వెయ్యి టన్నులకు పైగా టమాటాలను రైతులు అమ్ముకునేలా చేయగలిగింది. తోటి రైతులకు ఏపిమాస్ అందిస్తున్న తోడ్పాటును చూసి, తమనూ ఏపిమాస్ ఎఫ్ పి ఓ లలో సభ్యులుగా చేర్చుకోమని ఎందరో రైతులు ఒత్తిడి తెస్తున్నారంటే ఏపిమాస్ కార్యనిర్వహణ సామర్ధ్యానికి, అంకితభావంతో చేసే సేవకు అంతకుమించిన నిదర్శనం మరేముంటుంది? శభాష్ ఏపిమాస్ ! ■

## అతడే ఒక సైన్యం ...



**తయారు చేసుకున్న సైన్యం తోడుగా ....**

ఒక పని సాధించాలంటే ఎవరికైనా ఎన్నో శక్తి యుక్తులు కావాలి. ఆటంకాలను అవకాశాలుగా మలచుకునే నేర్పు కావాలి. తాను ముందు నడిచి, తోటివారిని నడిపించగలిగే కలిమిడితనం, సహనశీలం కావాలి. అవసరానికి, సమయానికి అనుగుణంగా నలుగురినీ సమన్వయ పరచుకునే సామర్థ్యం కావాలి. ఎదురయ్యే సమస్యలను ముందే ఊహించి పరిష్కారాలను సిద్ధం చేసుకోగలిగిన ముందుచూపు కావాలి. ఇవన్నీ వుండి, త్రికరణ శుద్ధితో మెలిగేవారే అసలైన స్ఫూర్తి ప్రదాతలు కాగలుగుతారు. ఒక స్వచ్ఛంద సంస్థ ఇరవైఏళ్ళుగా నిరంతర ప్రగతితో, తాను ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా ముందడుగు వేస్తూ, ఇతర సంస్థలకు మార్గదర్శకంగా నిలుస్తున్నదంటే నిస్సందేహంగా దాని పాలకవర్గం, దాని సారథి నిర్వహణ సామర్ధ్యమేఅందుకు కారణం! ఏపిమాస్ ఇన్నేళ్ళుగా నిరూపిస్తున్న ఈ వాస్తవం ఈ కరోనా కల్లోలంలో మరోసారి నిరూపితమైంది. మొత్తం ప్రపంచంలోనే ఎవరూ కనీవినీ ఎరుగని కల్లోలం! అందరికీ అది ఒక చేష్టలుడిగిన స్థితి! తనకుతాను ఏమి చేసుకోవాలో కూడా తెలియని సందిగ్ధ సందర్భం. కదల డానికి వీలులేదు. సాహసించి కదిలితే ఏం ముప్పు ముంచు కొస్తుందో? తామే ముప్పుకు మూలమవుతామేమో? ఇంతటి అయోమయ స్థితిలో సమస్య తీవ్రతను సదవగాహన చేసుకుని, తాను వ్యక్తిగతంగానే కాకుండా తన సంస్థ ద్వారా ఎన్నిరకాలుగా సహాయం చేయవచ్చునో అన్ని రకాలుగా సహాయం చేసిన అసలైన 'కార్యనిర్వహణాధికారి' ఏపిమాస్ సారధి శ్రీ సి ఎస్ రెడ్డి! సమయంలేదు. భాగస్వామ్య సంస్థలను, ప్రభుత్వ అధికారులను, సిబ్బందిని, క్షేత్ర స్థాయి కార్యకర్తలను సమన్వయ పరచుకోవడం ఒక సవాలు. తమకు సహకరించే దాతృత్వ సంస్థలను ఒప్పించి, మెప్పించి వారి సవాలక్ష ప్రశ్నలకు సముచితమైన వాస్తవిక సమాధానాలతో నిధులు సమకూర్చు కోవడం మరో సవాలు. అందించవలసిన సహాయ సామగ్రిని సకాలంలో తగిన విధంగా సిద్ధంచేయించడం, సమయం మించకుండా పంపిణీ చేయడం ఇంకొక సవాలు. రైతుల దుస్థితిని తప్పించడానికి సిబ్బందిని పరుగులు పెట్టించి యుద్ధప్రాతిపదికన టమాటాలను తరలించడం సామాన్యమైన విషయమా! పెద్ద చిన్న తేడా లేకుండా, హోదాలు, అధికారాలు మరచి, రేయింబవళ్ళు సేవలందించిన ఏపిమాస్ సిబ్బందికి సహస్రాభినందనలు! ఇంతటి మహత్కార్యాన్ని ఆదర్శంగా నిర్వహించిన చంద్రశేఖర రెడ్డి గారూ హ్యాట్సాఫ్ ! ■

దుస్థితిలో వున్నవారి కోసం నీవు పరితపించగలిగితే, నీకు అవసరమైన సహాయం అందితీరుతుంది

# ‘ఎం-టమాట’ కృష్ణరాధకు జర్మనీ పురస్కారం !

**ఎం–**టమాట వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థ (ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్) అధ్యక్షురాలు, మహిళా రైతు శ్రీమతి కృష్ణరాధకు జర్మనీకి చెందిన జి ఐ జడ్ సంస్థ ‘గేమ్ ఛేంజర్ ఉమన్ ఇన్ అగ్రికల్చర్’ (వ్యవసాయం తీరుతెన్నులను మార్చిన మహిళ) అవార్డును ప్రకటించింది. మదనపల్లె మండలంలోని అంకిశెట్టిపల్లెకు చెందిన శ్రీమతి కృష్ణరాధ గ్రామీణ ప్రాంతంలో వ్యవ సాయానికి సంబంధించి విశేష ప్రతిభ కనపరిచినందుకు జి ఐ జడ్ తాను నిర్వహిస్తున్న ‘వన్ వరల్డ్ నో హంగర్’ (ఆకలికి తావులేని ఒకే ప్రపంచం) ప్రాజెక్టులో భాగంగా ఈ పురస్కారా నికి ఎంపిక చేసింది.



*కృష్ణరాధకు మదనపల్లి మహిళా రైతు దినోత్సవంలో సన్మాన దృశ్యం*

జర్మనీ నుంచి మదనపల్లె లోని ఏపిమాస్ కార్యాలయానికి ఈ అవార్డును జిఐజడ్ సంస్థ కొరియర్‌లో పంపింది.

అక్టోబర్ 15న అంతర్జాతీయ మహిళా రైతు దినోత్సవం సందర్భంగా ఏపిమాస్ కార్యా లయంలో శ్రీమతి కృష్ణరాధకు ఏపిమాస్ ఎండి, సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఈ అవార్డును అందజేశారు. ఈసందర్భంగా ఏపిమాస్ డైరెక్టర్ శ్రీ వినాయకరెడ్డి మాట్లాడుతూ 14 దేశాల్లో 48 నామినేషన్ల నుంచి ఏడుగురిని ఎంపిక చేస్తే భారతదేశంనుంచి శ్రీమతి కృష్ణరాధ జిఐజడ్ అవార్డుకు ఎంపికయ్యారన్నారు. కృష్ణరాధ కోవిడ్–19 సమయంలో రైతులు నష్టపోకుండా సుమారు 2,000 టన్నులకు పైగా టమాటలను కొనుగోలుచేసి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు రవాణా చేశారని శ్రీ వినాయకరెడ్డి తెలిపారు.

నవంబరు 2020

**అంగవైకల్యాన్ని జయించిన ఆత్మ విశ్వాసం**

జర్మనీకి చెందిన జిఐజడ్ సంస్థ ‘గేమ్ ఛేంజర్ ఉమన్ ఇన్ అగ్రికల్చర్’ (వ్యవసాయం తీరుతెన్నులను మార్చిన మహిళ) బహుమతి ప్రదానోత్సవ కార్య క్రమానికి విచ్చేసిన ఆహ్వానితులకందరికి బహుమతి గ్రహీత శ్రీమతి కృష్ణ రాధ తన హృదయ పూర్వక ధన్య వాదాలు తెలియజేశారు. ఇంతటి ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోవడానికి తాను ఏ విధంగా అర్హత సాధించిందీ, టమాటా మహిళా రైతునుంచి ఎం–టమాట ఫెడరేషన్ అధ్యక్షురాలిగా ఎదిగిన తన వ్యవసాయ జీవన ప్రస్థానాన్ని గురించి ఆమె తన ధన్యవాదాల ప్రసంగంలో క్లుప్తంగా పేర్కొన్నారు. ఆ వివరాలను ఆమె మాటలలోనే తెలుసు కుందాం. “హరిత వినూత్న కేంద్ర పథకం తోడ్పాటుతో ఏపిమాస్ సంస్థ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లాలో ఏర్పాటైన జిల్లాస్థాయి రైతు ఉత్పత్తి దారుల సంస్థల సమాఖ్య అయిన ఎం.టమాటా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ (ఎఫ్ పి సి) కి నేను డైరెక్టర్ గా వున్నాను. ముందుగా నేను టమాటా రైతును. తర్వాత ఈ ఎఫ్ పి సి వ్యవస్థాపకురాలిని.

నేను పోలియో వ్యాధినపడి అంగ వైకల్యానికి గురి అయినా, ఎక్కడా ఆత్మస్థయిర్యం కోల్పో కుండా మా కుటుంబాన్ని మేలుబాటలో నడిపించ డానికి, నేను డైరెక్టర్‌గా వున్న రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నాను.

గత మూడు సంవత్సరాలుగా తాలూకా స్థాయిలోను, గ్రామ స్థాయిలోను మహిళలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో చేర్చుటకు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నాను. పూర్తిగా మహిళలతో ఏర్పాటైన ‘ధరణి రైతు ఉత్పత్తి దారుల సంస్థ’ కు ఒక వ్యవస్థాపసభ్యురాలిని.

హరిత వినూత్న కేంద్ర (గ్రీన్ ఇన్నొవేషన్ సెంటర్ – జి

మానవ జన్మ ప్రకృతిని జయించడానికే కాని, దానిని అనుసరించడానికో, అనుకరించడానికో కాదు

ఐ సి) కార్యక్రమాలలో, ముఖ్యంగా ఉమ్మడి మార్కెటింగ్ కార్యక్రమాలలోను, వివిధ రకాల టమాటా విలువ గొలుసు కార్యక్రమాలలోనూ నేను చురుకుగా పాల్గొనడమే గాక చురుకైన పాత్ర పోషిస్తున్నాను. వ్యవసాయ రంగంలోని వివిధ కార్యక్రమాలలో మహిళల చురుకైన భాగస్వామ్యాన్ని గురించి, వారి కీలక పాత్ర గురించి నేను చాటి చెప్పాను.

**విమర్శలు, అవహేళనలు**

నేను రైతుఉత్పత్తి దారుల సంస్థలో చేరి కార్యక్రమాలు ప్రారంభించిన తొలి రోజులలో నాతోటి రైతుల నుండి ముఖ్యంగా పురుషుల నుండి అనేక విమర్శలు ఎదుర్కొనడం జరిగింది. వారు నన్ను మానసికంగా నిరుత్సాహ పరిచారు. సహకార సంఘాలను నడుపుటకు, వివిధ రకాల మార్కెటింగ్ కార్యక్రమాలను చేపట్టుటకు కావలసిన సామర్థ్యాలు మహిళలకు వుండవని, ఈ కార్యక్రమాలు "త్రాగడానికి సిద్ధంగా కప్పులో వున్న టీ కాదని" అనేక మంది హేళనగా మాట్లాడారు. ఎవరెన్ని అన్నాకూడా మా కుటుంబ సభ్యుల తోడ్పాటు, వారి నుండి లభించిన ప్రోత్సాహం నాలో ఆత్మ స్థయిర్యాన్ని పెంచి నన్ను విజయం వైపు నడిపించింది.

మహిళలే భాగస్వాములు గా వున్న 'ధరణి గ్రామ రైతు సంఘం' సభ్య రైతుల ఉత్పాదన అవసరాలు తీర్చడం కోసం చేపట్టిన అధిక నాణ్యత కలిగిన పశువుల దాణా, ఎరువులు, టార్పాలిన్ పట్టలు, మందు కొట్టే యంత్రాలు మొదలగు వాటిని రైతులకు వారి ఇంటి వద్దకే చేర్చడంలో క్రియా శీలకంగా పనిచేశాను. అంతేగాక బయట మార్కెట్ కన్నా తక్కువ ధరలకు వివిధ రకాల ఉత్పత్తులను అందించాము. ధరణి గ్రామ రైతు సంఘంచేపట్టిన మార్కెటింగ్ కార్య క్రమాల నుండి పొందిన అనుభవం జిల్లా స్థాయిలో వివిధ రైతు ఉత్పత్తి దారుల సంస్థలకోసం ఎక్కువగా ఆర్డర్‌లను పొందడంలో నాకు చాలా ఉపయోగపడింది.

ఉమ్మడి మార్కెటింగ్ కార్యక్రమాలైన పశువుల దాణా, ఎరువులు, టార్పాలిన్ పట్టలు, కూరగాయలు, పండ్ల క్రయ విక్రయాల ద్వారా మహిళా రైతులతో సహా మొత్తం దాదాపు 7000 మంది రైతులు లబ్ధిపొందడం నాకు ఎంతైనా చాలా సంతోషం కలిగించే అంశం.

**కోవిడ్ కల్లోలంలో రైతుసేవలు**

కోవిడ్ మహమ్మారి వలన పండించిన పంటలకు ధరలు లేక, ముఖ్యంగా టమాటా ధరలు పూర్తిగా పడిపోయి, నిరాశలో వున్న రైతులను ప్రాసెసింగ్ కంపెనీలతో అను సంధానించి, వారు పండించిన టొమాటోలను సముచిత ధరలకు కొనుగోలుచేసేలా చూడడం నా జీవితంలో చాలా సంతోషం కలిగించిన కార్యక్రమం. కోవిడ్ లాంటి అత్యంత క్లిష్ట సమయంలో రైతులను ఆదుకొన్న హరిత వినూత్న కేంద్ర భాగస్వామ్య సంస్థలైన ఏపిమాస్ కు, జి.ఐ.జడ్ వారికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను.

**ఏపిమాస్, సి ఎస్ రెడ్డిగారు నా మార్గదర్శకులు**

హరిత వినూత్న కేంద్ర పథకం తోడ్పాటుతో ఏపిమాస్ సంస్థ ద్వారా నేను రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో నాయకత్వం, పాలన, నిర్వహణ మొదలగు అంశాలపై అనేక శిక్షణలు పొందాను. ఈ శిక్షణలు పొందకపోతే నాలో వున్న శక్తిసామర్థ్యాలు బయటకు వచ్చేవి కావు. ఏపిమాస్ సిబ్బంది నా వెంట వుండి నిరంతరంగా నన్ను ప్రోత్సహిస్తూ నా ఎదుగుదలకు మార్గదర్శకులు అయ్యారు. 'వ్యవసాయం తీరుతెన్నులను మార్చిన మహిళ' అవార్డు తీసుకుంటున్నం దుకు నేను చాలా సంతోషిస్తున్నాను. నాకీ అవార్డు వచ్చి నందుకు మా కుటుంబసభ్యులు కూడా సంతోషించడంతో పాటు గర్వపడుతున్నారు. మా రైతు ఉత్పత్తిదారుల సంస్థలోని నాతోటి బోర్డు సభ్యులకు, సభ్య రైతులకు ఏపిమాస్ సంస్థకు ముఖ్యంగా నన్ను నిరంతరం ప్రోత్సహిస్తూ నా ఎదుగుదలకు మార్గదర్శి అయిన ఏపిమాస్ సిఈఓ శ్రీ రెడ్డిగారికి, మహిళల అభివృద్ధికి కృషిచేస్తున్న జి.ఐ.జడ్ సంస్థకు నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ అవార్డు మహిళా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడడానికి నా బాధ్యతను మరింత పెంచిందని, ఆ బాధ్యతను నెరవేర్చడానికి నేను కట్టుబడి వున్నానని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

**ఇక నా కుటుంబ వివరాలు:** నాభర్త బట్టలను నేసే చేనేత పనివారు. మాకొక బాబు. మదనపల్లి మండలంలోని అంకిశెట్టిపల్లిలో మేము నివాసం వుంటున్నాము.

■

మనిషికి మనిషికీ మధ్య వుండే తారతమ్యం ఆత్మవిశ్వాసం వుండడం, ఆత్మ విశ్వాసం లేకపోవడం మాత్రమే

# ఏపిమాస్ ఉద్యోగులు నాటి నుంచి నేటి వరకు

1. టి. సి.ఎస్. రెడ్డి
2. ఎస్. మాధవి
3. ఎన్. తిరుపతయ్య
4. కె. వెంకటేశ్వరరావు
5. సి. నారాయణ రెడ్డి
6. కె. విశ్వేశ్వర రావు
7. ఎస్. రామలక్ష్మి
8. అరుణ రామక్రిష్ణన్
9. బి. ఆంజనేయులు
10. పి. ఉషారాణి
11. ఎవిఆర్ కుమార్
12. ఎన్. శ్రీనివాసరావు
13. సి. నాగార్జున
14. ఎల్.బి. ప్రకాష్
15. వై. రామక్రిష్ణ
16. కె. పద్మావతి
17. ఎన్. ఫణి ప్రియ
18. బి. లింగేష్
19. జి. సత్యనారాయణరాజు
20. జి. జయశ్రీ
21. జి. త్రివిక్రమా దేవి
22. టి. రమేష్ రెడ్డి
23. డి. మాధవి
24. మురళీ జాజున
25. వి. ప్రభాకర్ రెడ్డి
26. సునీతా ప్రసాద్
27. వి. ప్రభావతి
28. కె. రాజా రెడ్డి
29. జి. కాళీచరణ్
30. ఎస్. విజయ భాస్కర్
31. జి. అప్పలస్వామి
32. కె. రాజేంద్ర ప్రసాద్
33. బి. విజయకుమారి
34. ఎస్. శ్రీనివాస్
35. జి. గోవిందరావు
36. కె. గౌతం రెడ్డి
37. పి. మంజుల
38. రవి కిరణ్ శర్మ
39. జి.సి. రంగారెడ్డి
40. కె. నాగేశ్వరరావు
41. కె. గీతా కుమారి
42. రఘుకుమార్ ఎంఎస్
43. యంబి సుబ్రమణ్యంరెడ్డి
44. కె. శేషగిరి
45. టి. సుధారాణి
46. వేదుల మీనా కిరణ్
47. బి. గీతంజలి
48. ఎన్. వినాయక రెడ్డి
49. జి. తారకేశ్వర్
50. ఎస్. వనజ
51. పి. రవికుమార్
52. కె. పద్మజ
53. బి. కపిల్‌నాథ్
54. కె. ఆరోక్యం
55. ఎ.వి. రాజన్
56. జి. నాగేంద్రప్రసాద్
57. బి. వెంకటేశులు
58. ఆర్. సరళ
59. కె. ఉగేంద్ర పిళ్ళై
60. వై. సుధ
61. ఎస్. సుభాషిణి
62. బి. విద్యానందర్
63. సిహెచ్ ఏంజెలా డేవిస్
64. డి. రాజశేఖర్
65. జి. సునీల్ కుమార్
66. పి. పూర్ణ చంద్రిక
67. యం. అర్జున్ ప్రసాద్
68. ఎ. కణ్ణన్
69. ఎన్.జె. విద్యాసాగర్
70. జె.వి. క్రిష్ణమూర్తి
71. జె. మనోజ్ కుమార్
72. జి. గంగాద్రి
73. ఇజ్రా ఇమ్మాన్యుయెల్
74. జె. రామచంద్రుడు
75. ఎస్. విజయ్‌కుమార్
76. జి. శ్రీనివాస్
77. వై. ప్రేమలత
78. ఎ. శ్రీధర్ బాబు
79. కె. వరలక్ష్మి
80. ఎన్. నవీన్ కుమార్
81. జి. భాస్కరరావు
82. సమత వల్లూరి
83. శివరామక్రిష్ణ
84. ఎ. హరిదర్శిని
85. రేఖ గున్న
86. ఎస్. ప్రహ్లాద
87. వై. శ్రీకాంత్ రెడ్డి
88. వి. శ్రీనివాసులు
89. జివిఎస్ ప్రభాకర్
90. శ్రీనివాస్ పెద్ది
91. జె.ఎన్. లలిత
92. డా. కె. శ్రీధర్
93. హేమసుందర్ రెడ్డి
94. పి. వీరారెడ్డి
95. మురళీక్రిష్ణ ఎంకెఎస్
96. పి. పూర్ణ చంద్రిక
97. జి. బసి రెడ్డి
98. కె. ఛాయాదేవి
99. బదరీష్
100. బి. రాజశేఖర్
101. సి. గోపాల్‌రాజు
102. సి. సురేష్
103. బి. ప్రసన్న లక్ష్మి
104. సిహెచ్ శ్రీనివాసరావు
105. ఎస్. శివప్రసాద్
106. బి. పెద్దన్న
107. అమిత్ సిన్హా
108. జి సత్యనారాయణరాజు
109. ఇ. మోనిక
110. డి. సుభాష్
111. టి.ఎ.కిషోర్
112. ఎస్. విజయ కుమార్
113. జి. రామదాస్
114. శిరీష
115. ఎస్. శ్రీకాంత్
116. సుధారాణి
117. డి. వేణు
118. రాహుల్ కుమార్
119. అవినాష్ కుమార్
120. ఓంకార్ ప్రసాద్ సింగ్
121. అమితాబ్ మజుందార్
122. కమలేష్ జైస్వాల్

123. ఆర్.ఎస్. రాజు
124. జి. కాళీచరణ్
125. సుచిత్ కుమార్
126. అనిల్ హిమాన్షుతాయడే
127. రవికుమార్ రే
128. యం. నాగిరెడ్డి
129. ఆర్‌వైవిఎస్ భాస్కర్
130. సి హెచ్. సంధ్యాకుమారి
131. కె. నర్మద
132. ఎ. నరసింహస్వామి
133. ఇ. బాబు లక్ష్మణ్‌కుమార్
134. వై. శ్రీనివాసులు రెడ్డి
135. జి. కొండయ్య
136. మనోజ్ కుమార్ గిరి
137. అభయ్ కుమార్ ప్రసాద్
138. దేబరతి దత్త
139. జయ బిష్ట్
140. బి. శ్రీకాంత్ రెడ్డి
141. సంతోష్‌కుమార్ తివారి
142. డా॥ జిఎన్ఎస్ రెడ్డి
143. బి. ప్రవీణ్ కుమార్
144. ఎ. కరుణాకర్ రెడ్డి
145. ఎన్. క్రిష్ణవేణి
146. దుర్జోయ్ బాసక్
147. జి.సత్యనారాయణ రాజు
148. జి. బాలాజి
149. వి. హేమంత్ కుమార్
150. మస్తాన్‌వలి కె.
151. కె. లక్ష్మీదేవి
152. కెవి. భాగ్య
153. పి. రమేష్ బాబు
154. సి. బ్రహ్మయ్య
155. యం. బాబాజన్
156. పి. బయ్యపు రెడ్డి
157. పి. ప్రతిమ
158. బి. వెంకటేశ్వర రెడ్డి
159. టి. పాండు రంగారావు
160. సి. వేణుగోపాల్
161. డి. శ్రీనివాసరావు
162. యం. వెంకటరాముడు
163. మదన్ పాశ్వాన్
164. జైరామ్ సింగ్
165. కాంచన కుమారి
166. ఎ. గుణశేఖర్
167. డి. లావణ్య
168. యం. రఫీ
169. వి.పి. అనిత
170. బి. వెంకటస్వామి
171. యం. భారతి
172. ఎ. కుమారస్వామి
173. టి. మురళి
174. యం. ప్రసాద్
175. చంద్రప్రకాష్ గుప్తా
176. శిల్పా చౌహాన్
177. బి. పద్మ
178. బ్రహ్మచారి
179. అమితాబ్ మజుందార్
180. బిజె రామమోహన్‌రావు
181. బీర్ బహదూర్ బిష్ట్
182. ఆనంద్ కుమార్ తివారి
183. ప్రియాంక కుమారి
184. కవితా కుమారి
185. కిరణ్ సిన్హా
186. శోభ కుమారి
187. ఇ. రఘునాథ్
188. జె. విజయకుమార్
189. పి. పాపన్న
190. బి. రామాంజనేయులు
191. జి. ఎర్రన్న
192. బి. అమర దేవేంద్ర
193. వి. వేణుగోపాల్
194. సోమశేఖర్ రెడ్డి
195. రామక్రిష్ణ
196. కె. లోకేష్
197. యం. రాజ నరసయ్య
198. కె. రాము
199. బి. సత్య ప్రకాష్
200. ఎస్ఆర్ నాగరాజరావు
201. ఎ. కళామణి
202. పి. తిరుపతి
203. బి. రామ్మోహన్
204. ఎ. నరసింహారెడ్డి
205. డి. వెంకట రమణ
206. బి. మధుసూధన్
207. బి. ప్రదీప్‌కుమార్
208. జి. రాజేశ్వరి
209. జె. అశోక్ కుమార్
210. సురేంద్రకుమార్ వర్మ
211. జె. శాంతప్ప
212. యం. విజయశ్రీ
213. వి.వి. రామకృష్ణ
214. ఎస్. సుధాకర్
215. బి. శ్రీకాంత్
216. యం. నాగభూషణం
217. ఎన్. నరసింహప్ప
218. సన్నీ కుమార్
219. బి. వెంకటేశ్వర్ రెడ్డి
220. దిలీప్ కుమార్
221. వై. స్వాతి
222. యం. ఆదినారాయణ
223. ప్రవల్లిక భూమిపాగ
224. షబానా అలీ
225. అనిల్ ప్రసాద్
226. టి. నాగో రావు
227. సి.ఎం. పరంధామ
228. ఎల్. గంగాధర్
229. ఎం. అప్పారావు
230. కె. సంతోష్ చారి
231. క్రిస్టోఫర్ వసంత్
232. ఎ. నరసింహారెడ్డి
233. ఇ. దేవ్ రావు
234. డి. శ్రీనివాసరావు
235. ఎ. రామారావు
236. ఎన్. చిన్న రాము
237. కె. అచ్చయ్య
238. యు. తిరుపతి రావు
239. ఎన్. బాలక్రిష్ణా రెడ్డి
240. యం. తిరుపతయ్య
241. సిహెచ్ వినోద
242. సి. బ్రహ్మయ్య
243. సునీల్‌కుమార్ సింగ్
244. సిహెచ్. భగీరథ్
245. రవితేజ రాపెల్లి
246. సునీల్ కుమార్ జి.
247. జి.ఆర్. అమరేంద్రుడు
248. పి. గంగులప్ప
249. సి. రాఘవేంద్ర రెడ్డి
250. జె. కోటేశ్వర రావు
251. జివై సతీష్ కుమార్
252. వి. గీత
253. జి. జ్యోతి

257. టి. ప్రేమ్ సాగర్
258. సంపత్ కుమార్
259. య ౕ ు ం వెంకటరమణరాజు
260. కె. సరోజ
261. కె. రవి
262. వి. అనిల్ కుమార్
263. రీటా దేవి
264. సంజీవ్ కుమార్
265. టి. భూమేష్
266. సి. రాజశేఖర్ రెడ్డి
267. గీతాంజలి సిన్హా
268. ఆర్. సోమశేఖర్
269. డి. జగన్మోహన్ రెడ్డి
270. మధుసూధన్‌నాయుడు
271. రామ్ ప్రవేశ్ కుమార్
272. సయ్యద్ ఖాదీర్
273. యు. రవి
274. పి.చంద్రశేఖర్ గౌడ్
275. కె. సుబ్బరాజు
276. కె. బాబు
277. మధువంతి మిత్రో
278. సుజాత బాహెూత్
279. పటాన్ ఫక్రున్నీ
280. పి. కేశవులు
281. చందన్ కుమార్ సింగ్
282. పద్మావతి కందిమళ్ళ
283. రాహుల్ రంజన్
284. యం.ఎస్. సాజిత్
285. ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి
286. బి. రాణాప్రతాప్
287. శ్రీకాంత్‌రెడ్డి
288. సద్దాల మాధవి
289. సిహెచ్ మీనాక్షి
290. ప్రమోద్‌కుమార్ (గర్ఘా)
291. మాలతీలత పి.
292. ప్రమోద్‌కుమార్ డి.
293. జయరామ్ కిల్లి
294. ఇ. శివకుమార్
295. సిహెచ్ వాసుదేవరెడ్డి
296. జె. శ్రీనివాసులు
297. డా. కి ర ణ్మ ం ు ు సాయిజ్యోతి
298. కె. జ్ఞానేంద్ర కుమార్
299. మధు మంజరి
300. డి. నాగేంద్ర బాబు
301. వి.జె. సుధీర
302. వెంకటేష్ ఇరుగులపాటి
303. ఎన్. మధుమూర్తి
304. ఆదూరి పద్మశ్రీ నివేదిత
305. కురువ హరిప్రసాద్
306. బి. శ్రీ పృథ్వి
307. ఎస్. రాణి లక్ష్మీప్రసన్న
308. జె. రాజేశ్వర్ రావు
309. అలోక్ కుమార్
310. టి. సుబ్రమణ్యం
311. పి. కేశం
312. యం. శ్రీనునాయక్
313. డి. దీప
314. టి. అమృత రాణి
315. ఎ. మౌళి
316. డా॥ లీలావతి పాలిశెట్టి
317. సి. సురేష్
318. ఎస్. కిషోర్ కుమార్
319. ఆర్. తిరుపతిరెడ్డి
320. గాలి దేవిక
321. యంఎస్ రాజీవ్
322. డి. నాగలక్ష్మి
323. సిహెచ్ విజయలక్ష్మి
324. పి. సురేఖ సుధ
325. బి. దేవసహాయం
326. కె. గాయత్రి
327. కె. రాణి
328. నక్కా నరేందర్
329. ఎన్. నాగరాజు
330. అంజుమ్ ఫాతిమా
331. బి. తిరుమల రావు
332. టి. శ్వేత
333. వై. శివ
334. ఎస్. మహ్మద్ వాసిం
335. పి. గంగాధర్
336. ఎస్. రఘు
337. టి. వెంకటరమణ
338. ఎన్. శ్రీనివాసులు రెడ్డి
339. యం. పూర్ణిమ
340. షేక్ మస్తాని
341. గజ్జె రంగయ్య
342. వి. టి శ్రీనివాసరావు
343. జి. నాగేంద్ర
344. బి. విష్ణువర్ధన్ రెడ్డి
345. ఆర్. రాధిక
346. భవాని లఖినాన
347. వి. ప్రభంజన్
348. కె. రాజ
349. బోయ అశోక్ కుమార్
350. ఎన్. హరిక్రిష్ణ
351. వి. నారాయణస్వామి
352. పి. శ్రావణ్ కుమార్
353. సిహెచ్ కామాక్షికుమారి
354. మహీంద్రనాథ్
355. బి. సంజయ్ కుమార్
356. కె. శిల్ప
357. బి. శ్రీకాంత్
358. జె. మధు
359. సయ్యద్ నిజాముద్దీన్
360. జి. రవికుమార్
361. యం. మధుసూధన్‌రెడ్డి
362. ఎస్. మహమ్మద్ రఫీ
363. బి. వెంకన్న
364. కమతం కీర్తి
365. యం. సిద్దార్థ
366. జి. కృపానంద
367. భవాని బెలగంటి
368. నాయని రాజ్యలక్ష్మి
369. ఎన్. మృగరాజ్
370. యెల్లా సాయి మధువని
371. ఎస్. ఇంతియాజ్
372. టి. కార్తీక్
373. జి. శతరూప
374. జి. నాగమల్లేశ్వరి
375. వి. శశివర్ధన్
376. బి. లింగేష్
377. జి. కాళేశ్వర రావు
378. పి. భగీరథ్, ఎఫ్‌సిఎ
379. దిలీప్ కుమార్
380. ఎస్. మహమ్మద్ రఫీ
381. ఎస్. నిస్సార్ అహ్మద్
382. జి. శంకరప్ప
383. పి. నవీన్
384. గద్దల గోపి
385. మద్దిరాల యర్రంరాజు
386. కె. మంజుల
387. కె. వరప్రతాప్
388. జి. అనిల్ కుమార్
389. యం. లలిత్ కుమార్
390. రవి రంజన్ కుమార్
391. సతీష్ కుమార్
392. జి. పుష్పలత
393. బి. శ్రీనివాస్
394. ఎస్. మధు
395. వి. మహేశ్వరి
396. పి. నందిని
397. కె. హసీన
398. చందన్ కుమార్
399. ఎస్. మారుతి
400. డా॥ ఎస్. ప్రహ్లాదయ్య
401. ఎం.ఎస్. నిత్య

జీవితం ఒక అద్భుతమైన వరం, పనికి మాలిన ఆలోచనలతో దానిని వ్యర్థం చేసుకోకు

402. బి. నవీన్ రెడ్డి
403. విజయసింహ చిన్ని
404. డి. లావణ్య
405. కె. రామక్రిష్ణా రెడ్డి
406. వి. రామరాజు
407. వి. దినేష్ రెడ్డి
408. బి. శ్రీలత
409. శ్రీ రామ్ లిఖిత
410. షేక్ అబ్దుల్ ఖాదర్
411. పి. పద్మజ
412. కె. హరిక్రిష్ణ
413. డివిఎన్వి నారాయణ రెడ్డి
414. జి. తినోజ్ కుమార్
415. బెల్లపు శ్రీదేవి
416. యం. భవ్య
417. సయ్యద్ తుఫీక్ హుస్సేన్
420. వేదప్రకాష్ ఓంప్రకాష్
421. బి.ఇ. అనిల్ కుమార్
422. నివా చెరుకూరి
423. చాకరాల నాగవర్ధన్
424. అమిత్ కుమార్
425. యం. రవికుమార్ రెడ్డి
426. ఎన్. రోజ్ మేరీ
427. శశిభూషణ్ శర్మ
428. డి. అయాన క్రిష్ణ
429. నంబూరు విజయ
430. జి. క్రిస్టినా దేవశిఖామణి
431. దుర్గం అనిల్
432. జి. లక్ష్మీకాంత్ రావు
433. అన్నా చైతన్య
434. మద్దినేని పవన్ కుమార్
435. గుజ్జుల విష్ణువర్ధన్
436. కరి శ్రీనివాస్
437. కొచ్చర్ల రోహిత్
438. మెతుకు రంజిత్ కుమార్
439. వద్దు భీమశంకర్ రెడ్డి
440. మాతం షణ్ముఖ
441. గండె దివ్యశ్ర
442. బి. పెద్దిరాజు
443. మద్దిరాల యర్రంరాజు
444. చీకటిపల్లె శ్రీనివాసులు
445. గొల్ల గిరీష్
446. టి. చంద్రశేఖర్ (ఎ.సి.ఎ)
447. కాకర్ల రాజశేఖర్
448. దాసరి సోమశేఖర్
449. టి. అన్నపూర్ణ
450. జంగం జయశ్రీ
451. జ్యోతి జస్వంత్ సాయి
452. మేదిగ ప్రసాద్

## సాధికారత ఫౌండేషన్ ఉద్యోగుల జాబితా

1. బి. ప్రవల్లిక
2. కాంచన్ కుమారి
3. ఎ. సునీత
4. శేఖర్ రాయప్రోలు
5. దినకర్ కుమార్
6. అనిల్ కుమార్ మిశ్రా
7. పంకజ్
8. నేహ కుమారి
9. రామ్ పాలత్ దాస్
10. సంతోష్ కుమార్
11. ధర్మ ప్రకాష్ కర్న్
12. అనిల్ కుమార్ సిన్హా
13. దామిని కుమారి
14. పంకజ్ కిషోర్
15. శ్యామ్ శంకర్ దీపక్
16. నిరంజన్ కుమార్
17. అభిషేక్ కుమార్
18. జశోద కుమారి పాశ్వాన్
19. అఫ్తాబ్ ఆలం
20. ఆస్తా అనుపమ్
21. అజయ్ కుమార్
22. సునీల్ కుమార్ సింగ్
23. దుర్జయ్ బాసక్
24. సుర్జీత్ కుమార్ సింగ్
25. శ్యామ్ శంకర్
26. చందన్ భారతి
27. సంజయ్ కుమార్
28. రామవతార్ శాస్త్రి
29. నిరన్ కుమార్
30. సోను కుమార్
31. కుమారి కవిత
32. నావల్ కిషోర్
33. ఉమేష్‌కుమార్ మిశ్రా
34. శామిమ్ ఆలం
35. హేమంత్ కుమార్
36. రాజేష్ కుమార్ జా
37. ఆశా కుమారి
38. దీపక్ కుమార్
39. సుధీర్ కుమార్
40. వికాస్ రంజన్
41. క్రిష్ణ మురారి పాండే
42. రాజీవ్ రంజన్
43. పంకజ్ కుమార్ సింగ్
44. సంజయ్ కుమార్ తివారి
45. నూతన్ సింగ్
46. సంజయ్ కుమార్
47. సంతోష్ కుమార్ షా
48. ధనంజయ్ కుమార్ సింగ్
49. ప్రవీణ్ కుమార్ సింగ్
50. రాజీవ్ కుమార్
51. ఊర్మిళ కుమారి
52. రంజిత్ కుమార్
53. మనోజ్ కుమార్ సింగ్
54. షిప్రా కుమారి కుందు
55. అమిత్ కుమార్
56. ప్రియాంక కుమారి
57. అరుణ్ కుమార్ షా
58. అమిత్ ప్రకాష్
59. సుధీర్ కుమార్
60. కీర్తి
61. అంబికా ప్రసాద్
62. ఆనంద్ భైరబ్
63. మంతు కుమార్
64. సంగీత సిన్హా
65. శ్వేతా కుమారి
66. కంచన్ కుమారి
67. పూనమ్ కుమారి
68. సావిత్రి కుమారి
69. సినితా దేవి
70. శశికళా కుమారి
71. షబ్నమ్ హయత్
72. చున్నీ కుమారి
73. సంజిత్ కుమార్
74. బి. నాగ త్రినాధ్
75. పూబ భారతి
76. విక్టర్ కుమార్ సింగ్

77. అరుణ్‌కుమార్ సింగ్
78. రశ్మి జైశ్వాల్
79. మనీష్ కుమార్
80. కుంకుం కుమారి
81. బుల్‌బుల్ కుమారి
82. రామ్‌శీష్ చౌదరి
83. టింకూ కుమార్ మాలిక్
84. రేణు కుమారి
85. అభిషేక్ కుమార్
86. శైలేంద్ర రామ్
87. స్వయం ప్రకాష్
88. రాహుల్ రంజన్
89. అశుతోష్ కుమార్ సింగ్
90. జొన్నల శ్రీరామ పాపిరెడ్డి

## ఏపిమాస్ ఎఫ్ పి ఓ ల సి ఇ ఓలు, కన్సల్టెంట్లు

1. యం.జి. రామారావు
2. బి. జనార్ధన్ సాంబమూర్తి
3. ఎ. ప్రగతి
4. జి. ఆర్తి బాయ్
5. ప్రదీప్ పచినీల్ల
6. నైరితా రాయ్ చౌధురి
7. యం. వంశీ క్రిష్ణ
8. భరత్ కుమార్ గంజి
9. సయ్యద్ అబ్దుల్ బషీర్
10. నాగేంద్ర వరదా
11. మనీష్ కుమార్ మిశ్రా
12. సత్తి శ్రీనివాసరావు
13. వసుమతి కొత్తూరు
14. డా॥ గోపాల్ రెడ్డి
15. రెడ్డి ప్రకాష్ ఆచారి
16. యం. అయ్యప్ప నాయక్
17. బసంత్ కుమార్
18. యం. విజయ ఉషారాణి
19. లక్ష్మీనారాయణ పాలాది
20. మహేశ్వరి
21. జె. ప్రత్యూష
22. గోల్గాని విజయ్
23. ఆర్. హనుమంతరాయప్ప
24. ఎ. పద్మజ
25. డా॥ షేక్ హసన్ సాహెబ్
26. బి. హేమంత్ రెడ్డి
27. డా॥ శంకర్ దత్త
28. శ్రీ మోహన్ రెడ్డి
29. జి. కార్తీక్ కుమార్
30. బి. చౌడమ్మ
31. ఎ. వేణుగోపాల్ రెడ్డి
32. సూర్యపోగు మురళి
33. డా॥ శివకామి
34. సుమాల సురేష్
35. చుండి శేషు కుమారి
36. డి. వెంకట లక్ష్మి
37. డా॥ శేఖర్ శ్రీనివాస్ గద్దం
38. ఇ. హరి క్రిష్ణ
39. డా॥ కె. అనూరాధ
40. శివకామి ముత్తుసామి
41. కొండపాక మంజుల
42. వి. రెడ్డి కళ్యాణ్
43. కె. అనీత
44. మల్లెల నిరోష
45. చిట్టి రమాదేవి
46. ఎం.నారాయణస్వామి నాయక్
47. జె. శాంతి స్వరూప్
48. తంబాలపల్లి ప్రభావతి
49. టి. చంద్రశేఖర్ (ఎ.సి.ఎ)
50. యం. భూదేవి
51. సతీష్ కుమార్ సిఎవి
52. తరు గొల్ల
53. నీలయ్య జ్యోతి
54. ఆల్లగడ్డ హరిత
55. నాగేంద్ర ఆచార్య
56. డా॥ ఎం. భార్గవి
57. కె. రాజేంద్ర ప్రసాద్
58. బి. ప్రకాష్
59. మేడమ్ కిషోర్ రెడ్డి
60. జైపాల్ సింగ్ కౌశిక్
61. యం. నారాయణ స్వామి
62. గూడ మనీష
63. బానోతు స్రవంతి
64. జాదవ్ సునల్
65. ఎల్. మహేందర్
67. కె. రాజకుమార్
68. కె. సుశీల
69. పి. రాజీవ్ రెడ్డి
70. బి. హరిలాల్
71. వి. పల్లవి
72. వి. మల్లికార్జున
73. పి. శ్రీనివాస్
74. పి. విజయ
75. వి. దేవి
76. జి. లక్ష్మి
77. జి. తులసీ నాయుడు
78. ఎల్. సుభాషిణి
79. పి. ప్రియాంక
80. కె. సత్యవతి
81. బి. మౌనిక
82. డి. లక్ష్మి
83. అలీ బెన్నాయమ్మ
84. చోడె నాగ గనికన్న
85. పి. మమత
86. జి. ఆదిలక్ష్మి
87. యం. స్వాతి



అడ్డంకులు ఆశా జీవిని మరింత శక్తి మంతుణ్ణి చేస్తాయి, నిరాశాజీవిని అవే నీరుగారుస్తాయి

# జాతీయ, రాష్ట్ర స్థాయి సదస్సులు, వర్క్‌షాప్‌లు ...

























# విదేశాలలో ఏపిమాస్






కామన్వెల్త్ దేశాల స్ఫూర్తిమంత నాయక సదస్సులో సి ఎస్ ... జర్మనీలో ఏపిమాస్ ప్రతినిధివర్గం







జర్మనీకి మరో ప్రతినిధివర్గం ... నేపాల్‌లో ... థాయ్‌లాండ్ లో ......

## ఇతర రాష్ట్రాలలో ఏపిమాస్ ...







బీహార్, పంజాబ్ , పశ్చిమ బెంగాల్‌లలో శిక్షణలు








యుపి, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కార్యక్రమాలు

## వాళ్ళ ఇంటి లోపల ఎవరైనా టాయిలెట్ నిర్మించవచ్చు ప్రభుత్వ సబ్సిడీ మరియు రుణ సహాయంతో

- మరుగుదొడ్డిని నిర్మించుకునేందుకు ప్రభుత్వ సబ్సిడీ పొందండి
- ఎస్‌హెచ్‌జీలు/బ్యాంకులు/నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సంస్థల నుంచి సులభంగా రుణాలు పొందండి.
- మరింత సమాచారం కోసం, పంచాయతీ అధికారి/ప్రభుత్వ అధికారి/ఎన్‌జీఓను సంప్రదించండి



## పరిశుభ్రమైన గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం, సంతోషకరమైన గ్రామం

- మరుగుదొడ్డి ఉపయోగించడం సౌలభ్యంగా ఉంటుంది
- పిల్లలు మరియు మహిళలకు భయం మరియు సిగ్గుపడవలసిన అవసరం లేదు
- వ్యాధుల వ్యాప్తిని నివారించండి
- పిల్లల చదువు లేదా కుటుంబ ఆదాయం ప్రతికూలంగా ప్రభావితం కావు

---

- రెండు గుంతల నిర్మించండి
- నీటి కనెక్షన్ ఇన్‌స్టల్ చేయండి
- సులభ లోన్ పొందండి
- మీ కుటుంబాన్ని సంతోషపెట్టండి



नाबार्ड



नाबार्ड

# స్వచ్ఛత ఉద్యమం

రోజూ మరుగుదొడ్డి ఉపయోగించండి
మీ కుటుంబంలో ఆరోగ్యం మరియు
సంతోషం నింపండి





అభివృద్ధి
— కోసం —
పారిశుధ్యం
— నాబార్డు సౌజన్యంతో —
చిరు ప్రయత్నం, గొప్ప ప్రగతి

## బహిర్భూమికి వెళ్ళడం అంటే మీ ఇబ్బందులను పెంచుకోవడమే:



జబ్బులు- అతిసారం, నీళ్ళ విరేచనాలు, కరోనా వైరస్ ఇన్ఫెక్షన్.



కాలుష్యం- భూమి కాలుష్యం, నీటి కాలుష్యం



మహిళలకు భయం మరియు సిగ్గు

## ఇంట్లో మరుగుదొడ్డి ఉండగా బహిర్భూమికి ఎందుకు వెళ్ళాలి?



నీటి కనెక్షన్ లేదా?



మరుగుదొడ్డి గుంత నిండిపోయిందా?



మరుగుదొడ్డికి మరమ్మతులు అవసరమా?

## పరిష్కారాలు సులభమైనవి:



మీ మరుగుదొడ్డి నీటి కనెక్షన్ పొందండి



మా మరుగుదొడ్డి జత గుంతలు నిర్మించుకోండి



అవసరమైతే మీ మరుగుదొడ్డి రెండు గుంతల మరుగుదొడ్డి నిర్మించండి



నీటి సదుపాయం కల్పించండి

MAHILA SADHIKARATHA
Publication Date: 01-07-2021; Posting Date: 05 & 06-07-2021

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2021-23

# ప్రభుత్వాధినేతలతో, ప్రముఖులతో ఏపిమాస్!





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన రెడ్డి గారితో .... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కీర్తిశేషులు శ్రీ వై ఎస్ రాజశేఖర రెడ్డి గారితో ...






తెలంగాణా రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి శ్రీ కె టి ఆర్ గారితో, నాటి గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ డి శ్రీనివాస్ గారితో ...






ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు శ్రీ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి గారితో , శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు గారితో ...

బట్వాడా కాకపోతే దయచేసి
ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్,
డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089